జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 02 జూలై 2026 | సంపుటి: 19 | సంచిక: 117 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , ఆషాఢ మాసము , తిథి: ప్రథమ - 07:40:49 వరకు నక్షత్రంపూర్వాషాఢ - 06:52:06 వరకు కరణంకౌలవ - 07:40:49 వరకు, తైతిల - 20:42:27 వరకు పక్షంకృష్ణ యోగంఐన్ద్ర - 16:03:39 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## అయోధ్య చోరీ కేసులో దర్యాప్తు ముమ్మరం

**నిందితుల నుంచి రూ.70,25,000 నగదు సీజ్**

లక్నో,జూలై 1(ప్రజాజ్యోతి): అయోధ్య రామమందిర విరాళాల చోరీ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ క్రమంలో పోలీసులు నిందితుల ఇళ్ల నుంచి రూ.70,25,000 నగదును సీజ్ చేశారు. అత్యధిక శాతం నగదు నిందితుడు అవినాశ్ శుక్లా ఇంట్లో లభించింది. అతడి ఇంట్లో రూ.20 లక్షలను

మిగతా 2లో..

## వాట్సాప్ యూజర్‌నేమ్ ఫీచర్‌కు బ్రేక్

మెటాకు కేంద్రం నోటీసులు..

న్యూఢిల్లీ,జూలై 1(ప్రజాజ్యోతి): వాట్సప్‌లోని యూజర్‌నేమ్ ఫీచర్ విషయంలో మెటాకు కేంద్ర ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. మూడు రోజుల్లో సమాధానం ఇవ్వాలని సూచించింది. అప్పటి వరకు భారత పౌరులకు యూజర్‌నేమ్ ఫీచర్

మిగతా 2లో..



# అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యం

**ట్రాఫిక్ తదితర సమస్యలపై చెక్ పెట్టే సాంకేతికత**

**సిఎం రేవంత్‌తో భేటీ అయినా మేఘా కృష్ణారెడ్డి**

**సిఎంను కలిసిన అన్‌లాగ్ సిఇవో అలెక్స్ కిప్‌మాన్**

హైదరాబాద్,జూలై 1(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో అనలాగ్ వ్యవస్థాపకుడు, సీఈఓ అలెక్స్ కిప్‌మాన్, మెగా ఇంజనీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఎండీ పి. కృష్ణారెడ్డి ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో సమావేశమయ్యారు. సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారు కె. రామకృష్ణారావు, ఇన్వెస్ట్ సీఈఓ, హైదరాబాద్ మెట్రోరైల్ అదనపు ఎండీ బి. అజిత్ రెడ్డి పాల్గొన్నారు. అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యంలో చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతిపై ఈ సందర్భంగా చర్చించారు. అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యంలో భవిష్యత్తరాలకు అవసరమైన మేధోపరమైన మౌలిక సదుపాయాలు, ఫిజికల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాలపై తమ ఆలోచనలను సమావేశంలో వివరించారు. హైదరాబాద్

మిగతా 2లో..

## ఆదాయ సమీకరణపై దృష్టి సారించండి

**అధికారులకు సీఎం రేవంత్ దిశానిర్దేశం**

హైదరాబాద్,జూలై 1(ప్రజాజ్యోతి): ఆదాయ సమీకరణపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌కు అనుగుణంగా లక్ష్యాలు సాధించాలంటే ఆదాయ సమీకరణపై సీరియస్‌గా దృష్టి సారించాలన్నారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణలో నిర్లక్ష్యం

మిగతా 2లో..

# జులైలోనూ తక్కువ వర్షపాతమే!

**దేశవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువే**

**ఎల్‌నినోతో దేశంలో ప్రతికూల ప్రభావం**

**వెల్లడించిన భారత వాతావరణ శాఖ**



న్యూఢిల్లీ,జూలై 1(ప్రజాజ్యోతి): స్థిరమైన వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు, ప్రజలకు మరికొన్ని రోజులు నిరాశ తప్పేలా లేదు. జూలై నెలలో కూడా దేశవ్యాప్తంగా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. 1971 నుంచి 2020 వరకు ఉన్న గణాంకాల ఆధారంగా లెక్కించిన 'దీర్ఘకాలిక సగటు'లో వర్షపాతం సుమారు 94 శాతంగా ఉంటుందని అంచనా వేసింది. సాధారణంగా జులై నెలలో దీర్ఘకాలిక సగటు వర్షపాతం 280.4 మిల్లీమీటర్లు ఉంటుంది. భారత వాతావరణ శాఖ మంగళవారం జూలై నెల వర్షపాత అంచనాలను విడుదల చేసింది. వాయువ్య, ఈశాన్య, తూర్పు-మధ్య, తూర్పు ద్వీపకల్ప ప్రాంతాలలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం కురిసే అవకాశం ఉంది. జూన్ నెలలో దేశవ్యాప్తంగా 40 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. మధ్య భారతదేశంలో అత్యధికంగా 50.4 శాతం

మిగతా 2లో..

## నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

2లో

## మీ పెంపుడు శక్తుల్ని అదుపులో పెట్టుకోండి

**లేదంటే ఇజ్రాయెల్ కు తగిన బుద్ధి చెబుతాం**

**అమెరికాకు ఇరాన్ తీవ్ర హెచ్చరికలు**



న్యూఢిల్లీ,జూలై 1(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలోనే ఇరాన్ మరోసారి అమెరికా, ఇజ్రాయెల్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ చేసిన వ్యాఖ్యలపై ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చీ మరింత ఘాటుగా స్పందించారు. అమెరికా తాను పెంచి పోషిస్తున్న, తన పెంపుడు శక్తి అయిన

మిగతా 2లో..

# కష్టపడితే అధికారం మనదే



- కార్పొరేషన్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరాలి
- ప్రజా సమస్యలపై ఉధృతమైన పోరాటాలు
- కమల దళపతి నితిన్ నబీన్ కీలక వ్యాఖ్యలు
- విజయవంతంగా ముగిసిన తెలంగాణ పర్యటన
- కమలంలో నూతనుత్తేజాన్ని నింపిన పర్యటన
- 3 తీర్మానాలకు కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదం

హైదరాబాద్,జూలై 1(ప్రజాజ్యోతి): కమల దళపతి నితిన్ నబీన్ తెలంగాణ రాష్ట్ర పర్యటన విజయవంతంగా ముగిసింది. కాషాయ శ్రేణుల్లో నూతనుత్తేజాన్నీ నింపింది. కాంగ్రెస్ రహిత తెలంగాణ సాకారమే లక్ష్యంగా పనిచేయాలని శ్రేణులకు నితిన్ నబీన్ పిలుపునిచ్చారు. 3 ముఖ్యమైన తీర్మానాలకు రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పెట్టుకున్న భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై దూకుడు పెంచేందుకు సిద్ధమైంది. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ నేతలను అడుగడుగునా నిలదీయాలని పార్టీ నిర్ణయించుకుంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్‌లో జరిగిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో రాజకీయ తీర్మానంలో భాగంగా తెలంగాణలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన విధానాలు, ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలు,

మిగతా 2లో..

## మహారాష్ట్రలో బాబ్లీ గేట్లు ఎత్తివేత

నిజామాబాద్,జూలై 1(ప్రజాజ్యోతి): మహారాష్ట్రలోని ఎగువ గోదావరి నదిపై నిర్మించిన బాబ్లీ గేట్లను సెంట్రల్ వాటర్ కమిషన్ (సిడబ్ల్యుసి), మహారాష్ట్ర, తెలంగాణ ఇరిగేషన్ అధికారుల సమక్షంలో 14 గేట్లను ఎత్తివేశారు. బాబ్లీ ప్రాజెక్టులో నీటి నిల్వ స్వల్పంగా ఉండడంతో తెలంగాణ ప్రాంతానికి కేవలం 0.20 టిఎంసిల వరద మాత్రమే వచ్చింది. ఈ దశాబ్ద కాలంలో ఎగువ గోదావరి నుంచి ఇంత తక్కువ మొత్తంలో వరద రావడం ఇదే తొలిసారి అని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. ఎత్తిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లు అక్టోబర్ 28వ తారీఖు వరకు తెరిచి ఉంటాయి. అంతర్ రాష్ట్ర జలవివాదాలు నేపథ్యంలో సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఏటా వర్షాకాలంలో, ఎండాకాలంలో బాబ్లి గేట్లను ఎత్తి దిగువకు వరద వదిలిపెడుతున్నారు.



**వైఫల్యాలపై దృష్టి మరల్చే**

# ఎత్తులు

**రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీసారు**

**అన్నదాతల అసలు సమస్యలపై పట్టింపేది**

**వైఫల్యాలపై చర్చకు సిద్దంగా ఉన్నాం**

**సిఎం రేవంత్‌కు హరీష్ రావు సవాల్**



హైదరాబాద్,జూలై 1(ప్రజాజ్యోతి): శిల్పకళావేదిక సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అగ్రనేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైందని, ఆ వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మరల్చేందుకే రేవంత్ రెడ్డి రైతుల పేరుతో కొత్త డ్రామాలకు తెరతీశారని మండిపడ్డారు. రైతు భరోసా పేరుతో కేవలం పబ్లిసిటీ స్టంట్లు చేస్తూ, అన్నదాతల అసలు సమస్యలను పక్కన పెట్టేసి గొప్పలు చెప్పుకోవడం తప్ప ఈ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి మాట్లాడేవన్నీ చేతగాని మాటలు, చెత్త వాగుడు తప్ప వాటి వల్ల రైతులకు కొత్తగా ఒరిగిందేమీ లేదన్నారు. ప్రభుత్వం చెబుతున్న లెక్కల్లోని డొల్లతనాన్ని హరీష్ రావు ఆధారాలతో సహా ఎండగట్టారు. ఒకే సభలో ఉంటూ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క రైతుల కోసం రూ.1.56 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెబితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం రూ.1.75 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెబుతున్నారని, అసలు వీరిద్దరిలో ఎవరి లెక్కలు నిజమని ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో చేసింది ఏమీ లేదు కాబట్టే ఇద్దరూ ఇష్టం వచ్చినట్లు అబద్దాలు ప్రచారం

మిగతా 12లో..

# ప్రగతి ప్రణాళిక అమలుపై ఆరా

**అధికారులతో సమీక్షించిన సిఎస్ సంజయ్ జాజు**

హైదరాబాద్,జూలై 1(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ బుధవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్షాసమావేశాన్ని నిర్వహించారు. వివిధ



జిల్లాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు తీరును పర్యవేక్షించిన నోడల్ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలో గుర్తించిన సమస్యలు, సవాళ్లను సిఎస్ కు వివరించారు. అలాగే జిల్లాలలో అమలు చేసిన వినూత్న విధానాలతో సానుకూల ఫలితాలు వచ్చాయని, వాటిని ఇతర జిల్లాల్లో కూడా అమలు చేయవచ్చని సూచించారు. జిల్లా కలెక్టర్లతో చర్చించి సమస్యల పరిష్కారానికి అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నోడల్ అధికారులను ఆదేశించారు. ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ 99 రోజుల కార్యక్రమంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర వివరాలను అందించారు. కార్యక్రమంలోని వివిధ అంశాల కింద ఇప్పటివరకు సాధించిన పురోగతిని ఆయన వివరించారు. సమీక్షాసమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, నోడల్ అధికారులు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తమిళనాడులో టివికె ప్రభుత్వ కూల్చివేతకు కుట్ర

**ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**

చెన్నై,జూలై 1(ప్రజాజ్యోతి): తమిళనాడులో అధికారంలో ఉన్న టీవీకే ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. 15 మంది టీవీకే ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి, ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రయత్నిస్తున్నారన్న ఆరోపణలతో ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. టీవీకే ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ పాత్రపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

మిగతా 2లో..

## ఇజ్జత్ పోయేదానికి ఢిల్లీకి ఎందుకు వెళ్లాలి



- తెలంగాణను పదేపదే కించ పరుస్తున్న రేవంత్
- కాళేశ్వరంపై ప్రపంచమంతా అభినందిస్తే విమర్శలా!?
- కోటి ఎకరాల మాగాణంగా కేసీఆర్ తీర్చిదిద్దారు
- బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై మేం చర్చకు సిద్ధమే
- తేదీ సమయం చెబితే రావడానికి రెడీగా ఉన్నాం
- మీడియా సమావేశంలో రేవంత్‌కు కేటీఆర్ సవాల్

హైదరాబాద్,జూలై 1(ప్రజాజ్యోతి): కాంగ్రెస్‌కు ఇచ్చిన అవకాశంలో 50 శాతం పూర్తయిందని.. ఇప్పటివరకు ఏం చేశారో ఆ పార్టీ చెప్పుకోలేకపోతోందని బీఆర్ఎస్ వర్కింగ్

మిగతా 12లో..

# సంపాదకీయం

## ఉపాధి లక్ష్యం మారితేనే గ్రామాలకు మహర్దశ !

ఉపాధి హామీ పథకం పేరు మారింది. నింబంధనలు మార్చిన కేంద్రం ప్రభుత్వం వీబీజీరామ్‌జీ అంటే వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవిక మిషన్ పేరుతో కొత్త పథకాన్ని అమల్లోకి తీసుకుని వచ్చింది. పథకం పేరు మారినా పెద్దగా మారిందేమీ ఉండకపోవచ్చు. ఇందులో గతంలో కేంద్రం 90శాతం నిధులు, రాష్ట్రాలు పదిశాతం నిధులు భరించేవి. కానీ ఇప్పుడు కేంద్రం 60శాతం, రాష్ట్రాలు 40శాతం నిధులు భరించేలా మార్పులు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించి ఉపాధి కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2006లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకానికి శ్రీకారం చుట్టుంది. కూలీలకు ఉపాధి కల్పించే పథకంగా పేరు సంతరించుకున్న ఉపాధి హామీ పథకం ఇక వీబీజీరామ్‌జీ పేరుతో జులై1 నుంచి అమలు చేయనున్నారు. ఉపాధి హామీ పథకానికి కేంద్రం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులను సమకూర్చేవి. వీబీజీరామ్‌జీకి కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం భరించనున్నాయి. ఈలెక్కన రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం అదనంగా నిధులు భరించాల్సి ఉంటుంది. ఉపాధి హామీ పథకం అమలుతో వలసలు తగ్గడంతో పాటు,గ్రామీణప్రాంత ప్రజలకు ఎంతోకొంత ప్రయోజనకరంగా మారింది. వీబీజీరామ్‌జీతో ఉపాధి కూలీలకు మేలు చేకూరనుంది. పనిదినాలను 100 నుంచి 125 రోజులకు పెంచారు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే, వేలకోట్లు ఖర్చు చేసినా గ్రామాల్లో పెద్దగా మార్పులు కానరాలేదు. ఈ పథకం పేరు మార్చిన పెద్దలు విధానలను పట్టించుకున్నట్లుగా లేదు. గ్రామాల్లో ఇప్పుడు వ్యవసాయ కూలీల కొరవ ఉంది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు వెనక్కి పోయాయి. భూగర్భ జలాలు అడుగంటాయి. చెరువులు కుంటలు మాయం అవుతున్నాయి. పచ్చదనం పగటికలగా మారింది. పర్యావరణ విధ్వంసం యధావిధిగా సాగుతోంది. చెరువుల పునరుద్దరణ సాగాలి. నాలాల పూడికతీతలు చేయాలి. వాననీటి సంరక్షణ పథకాలు చేపట్టాలి. ఈ క్రమంలో వీటన్నింటిని ఇందులో చేర్చి పక్కాగా కొత్త పథకం ద్వారా దేశ నిర్మాణం చేయగల గాలి. అప్పుడే వెచ్చించిన డబ్బులకు ప్రతిఫలం దక్కుతుంది. కేవలం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ఏదో ఒక పనిచేయించామన్న రీతిలో పథకం సాగరాదు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు వేతనాలు ఆలస్యమయ్యేవి. ఒక్కోసారి నెలలు గడిచినా డబ్బులు జమయ్యేవి కావు. నూతన పథకంలో వేతనాలు ఆలస్యమైతే కూలీలకు పరిహారం చెల్లించనున్నారు. పనిచేసిన తరువాత 15 రోజుల్లో కూలీల బ్యాంకు ఖాతాల్లో వేతనం జమ చేయనున్నారు. అలస్యమైతే పరిహారం ఇవ్వనున్నారు. గతంలో కాకుండా ప్రతి కుటుంబానికి 125 రోజులు పని దినాలు కల్పించనున్నారు. వీబీజీరామ్‌జీ పథకాన్ని మూడుగా విభజించారు. పనుల్లో పారదర్శకత పెంచడడంతోపాటు అరు నెలలకోసారి సామాజిక తనిఖీలు చేయనున్నారు. వేతనాల చెల్లింపు వివరాలను బహిరంగంగా వెల్లడించ నున్నారు. ఫిర్యాదుల స్వీకరణకు సరికొత్త వ్యవస్థలను వినియోగంలోకి తీసుకురానున్నారు. కొత్త పథకంపై తెలంగాణ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఇటీవల కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నేతృత్వంలో జరిగిన భేటీలో మంత్రి సీతక్క తమ అభ్యంతరాలను తెలియచేసింది. కేంద్రం కూడా రాష్ట్రాల అభ్యంతరాలతో పాటు, పనుల నిర్వహణపై సూచనలు సలహాలు తీసుకుని ఉంటే బాగుంటుంది. ఎందుకంటే చేపట్టే పనులు గ్రామాల ఆర్థిక పరిస్థితిని మార్చగలిగేలా ఉండాలి. గ్రామాల్లో చెరువుల పూడికతీత, భవనాల నిర్మాణం, కాలువల నిర్మాణం, మొక్కల పెంపకం, కొతుల నిర్మూలన వంటి పనులన్నీ ఇందులోకి తీసుకుని రాగలిగితే మంచిది. ఇకపోతే వ్యవసాయంలో కూలీల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఈ కొత్త ఉపాధి పథకంలో అయినా ఈ సమస్యకు పరిష్కారం చూపగలగాలి. ఎల్‌నినో ప్రభావంతో ఈ యేడు వర్షాలు అంతంతమాత్రంగానే ఉండనున్నాయి. ఈసారి అనేక ప్రాంతాల్లో నైరుతి వర్షించకపోవడంతో వ్యవసాయ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వాతావరణ నిపుణులు, అంతర్జాతీయ పరిశోధనా సంస్థలు, భారత వాతావరణ శాఖ విడుదల చేస్తున్న విశ్లేషణల ప్రకారం, పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్‌నినో ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపుతున్నది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాగే ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలోనే ఈ పరిస్థితులు కనిపించడం వల్ల వ్యవసాయ రంగం, నీటి వనరుల నిర్వహణ, గ్రామీణ జీవనోపాధులపై తీవ్ర ప్రభావం ఉండబోతోంది. దీంతో దేశవ్యాప్తంగా సుమారు 64 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు విశ్లేషణలు సూచిస్తున్నాయి. వర్షాల పురోగతిపై రైతులు, వ్యవసాయ నిపుణులు, నీటివనరుల ప్రణాళికాధికారులు దృష్టి సారిస్తున్నారు. జిల్లాల వారీగా, మండలాల వారీగా పరిస్థితులు భిన్నంగా ఉండే అవకాశం ఉన్నందున స్థానిక గణాంకాలను నిరంతరం సమీక్షించాల్సిన అవసరం ఉంది. వర్షపాతం ఆలస్యమవడం వల్ల సాగు పనుల షెడ్యూల్, విత్తనాల వినియోగం, నీటి అవసరాలు, వ్యవసాయ పెట్టుబడులపై ప్రభావం పడే అవకాశం ఉంది. ఇలాంటి సందర్భాల్లో ఉపాధి పనులతో సమస్యలను ఎదుర్కొనేందుకు ఎదురీదాలి. గ్రామాల్లో నీటి వనరులను పెంచే పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి. మొక్కలను పెంచాలి. వ్యవసాయం కేవలం రైతు కుటుంబానికే పరిమితం కాకుండా వ్యవసాయ కూలీలు, యంత్రాల యజమానులు, రవాణా రంగం, గ్రామీణ ఉపాధితో ముడిపడి ఉండటంతో విస్తృత ప్రభావం చూపే అవకాశం ఉంది. దీనికి విరుగుడుగా ప్రధానంగా భూగర్భ జాలాలను పెంచుకోవాలి. వాననీటిని ఒడిసిపట్టాలి. ఈ పనులకు అవసరమయ్యే కూలీలను ఉపాధి పథకం ద్వారా భర్తీ చేయగలగాలి. అప్పుడే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి మార్గం చూపినవారం అవుతాం.

# అనలాగ్, మెగా సంస్థల సంయుక్త భాగస్వామ్యం



మొదటిపేజీ తరువాయి..

ట్రాఫిక్ పైలట్ ప్రాజెక్టు వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు. నగరంలో ఎదురయ్యే సమస్యలకు సత్వర పరిష్కారానికి దోహదపడే సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై వారు సమావేశంలో వివరించారు. గరంలో అత్యాధునిక ఫిజికల్ ఇంటెలిజెన్స్ ప్లాట్ ఫామ్స్ వినియోగం వల్ల ప్రయోజనాలను తెలిపారు. సెన్సర్లు, రోబోటిక్స్ వంటి ఫిజికల్ ఇంటెలిజెన్స్ వినియోగం ద్వారా సురక్షితమైన, సమర్థవంతమైన, వేగంగా స్పందించే పట్టణ రవాణా వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి ఎలా తోడ్పుతుందన్న అంశాలను వివరించారు. ట్రాఫిక్ రద్దీని గుర్తించి తదనుగుణంగా సిగ్నళ్ల వ్యవస్థ, నీటి లీకేజీలను ముందుగానే గుర్తించి మరమ్మతులు చేపట్టడం, అవసరానికి అనుగుణంగా విద్యుత్ వినియోగాన్ని నిర్వహించడం, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలకు మార్గం సుగమం చేయడం వంటి కాగ్నిటివ్ సిటీస్ రూపకల్పనకు ఉన్న విస్తృత అవకాశాలను సమావేశంలో సమావేశంలో వివరించారు. వేగంగా పెరుగుతున్న పట్టణాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, ప్రభుత్వాల కార్యనిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించడం, పౌరులకు అందించే సేవలను మరింత మెరుగుపరచడం, అలాగే డేటా ఆధారిత మౌలిక సదుపాయాల ప్రణాళికకు ఎలా దోహదపడతాయో ఇరు సంస్థలు వివరించాయి. సందర్భంగా ముఖ్యమంత్రి ఇటు సంస్థలకు పలు సూచనలు చేశారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఇంటిగ్రేట్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా సిగ్నల్స్ పనిచేసే విధానాన్ని తీసుకురావాలన్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించేలా ఎఐ కి అనుసంధానించాలని సీఎం సూచించారు. మావేశం అనంతరం ముఖ్యమంత్రి గారి సమక్షంలో అనలాగ్, ఎంఈఐఎల్ సంయుక్త భాగస్వామ్యంతో అవగాహన ఒప్పందం కుదిరింది. పరస్పరం సాంకేతిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడం, ఆవిష్కరణల ఆధారిత మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ ఒప్పందం కీలకంగా మారుతుంది.

## ఆదాయ సమీకరణపై దృష్టి సారించండి

మొదటిపేజీ తరువాయి..

హెచ్ఎండిఎ,టిజిఐఐసి, కమర్షియల్ ట్యాక్సెస్, ఎక్సైజ్‌తో పాటు వివిధ శాఖలకు సంబంధించి లీకేజీలు లేకుండా జాగ్రత వహించాలని సూచించారు. బుధవారం ఎమ్‌సీఆర్‌హెచ్ఆర్‌డీలో రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ



సమీకరణపై సమీక్ష నిర్వహించిన సీఎం.. అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు.

ఆదాయ సమీకరణకు సంబంధించి ఛేజింగ్ సెల్ నేర్పాటు చేసుకుని నిరంతరం ఫాలోఅప్ చేయాలన్నారు. అనుకున్న స్థాయిలో పనిచేయాలంటే శాఖలవారీగా డిపార్ట్‌మెంట్స్ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవాలని సీఎం సూచించారు. ంఎ టెక్నాలజీని ఉపయోగించుకుని లబ్దిదారుల జాబితాను డీబీటీకి అనుసంధానం చేసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ ప్రాజెక్టులను, ఇతర పనులను పూర్తి చేసేందుకు అనుగుణంగా బ్జడెట్‌ను తయారు చేసుకోవాలన్నారు. భూసేకరణను మొదటి ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచనలు చేశారు. ఊహాజనిత బ్జడెట్ కాదని.. వాస్తవికత ఆధారంగానే బ్జడెట్‌ను రూపొందించుకోవాలని అధికారులకు తెలిపారు. వివిధ శాఖలకు అవసరమైన అన్ని రకాల సహకారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఆదాయం పెంపు, నిధుల సమీకరణ విషయంలో నిర్లక్ష్యం వీడాల్సిందే అని మఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారులు రామకృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జులైలోనూ తక్కువ వర్షపాతమే!

మొదటిపేజీ తరువాయి..

వర్షపాత లోటు కనిపించింది. ఈ నెలలో సగటు వర్షపాతం 99.5 మిల్లీమీటర్లు ఉంటుంది. అయితే 1901 నుంచి చూస్తే ఈ జూన్‌లో ఐదో అతి తక్కువ వర్షపాతం నమోదైందని అధికారులు తెలిపారు. ఈ నెల తక్కువ శాతం వర్షాలు నమోదు కావటానికి గల కారణాలను ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర తెలిపారు. ప్రస్తుతం అల్ప పీడనాలు ఏర్పడకపోవడం, ఈ నెలలో ఏర్పడిన తుపానులు వాయవ్య దిశగా కదిలివెళ్లటం, అలాగే మాడెన్-జూలియన్ ఆసిలేషన్ అనుకూలంగా లేకపోవడం వీటితోపాటు ఎల్‌నినో ప్రభావం కూడా ఉందని ఆయన పేర్కొన్నారు. ఎల్‌నినో ఏర్పడిన సందర్భంలో మన దేశంలో రుతు పవనాలపై ప్రతికూల ప్రభావం ఉంటుందని ఇన్‌కాయిస్ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అత్యధిక వర్షపాతం నమోదు అయ్యే నైరుతి రుతుపవనాల్లో ఈసారి వర్షపాతం తగ్గుతుందని వెల్లడించారు. వచ్చే రోజుల్లో మరింత తీవ్రతరం అవుతాయని పేర్కొన్నారు. దాదాపు 1500 కిలోమీటర్ల మేర వర్ష మేఘం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అది బంగాళాఖాతంలోని ఉత్తర భాగం నుంచి జమ్మూ కశ్మీర్ వరకూ విస్తరించి ఉందని సాటిలైట్ చిత్రాల్లో కనిపిస్తుంది. అయితే ఈ ప్రాంతంలో రుతుపవన ద్రోణి ఏర్పడిందని అది హిమాలయాలకు సమీపంలో ఉందని ఐఎండీ వెల్లడించింది. అది ప్రస్తుతం మెల్లగా దక్షిణం వైపు కదులుతోందని తెలిపారు. దీంతో ఉత్తర భారతదేశంలో జులై 1 నుంచి 4 మధ్య రుతుపవనాలు ఏర్పడవచ్చని అంచనా వేసింది. మరో వైపు ఉత్తరఖండ్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ కారణంగా రుద్రప్రయాగ్ వద్ద అలకనంద నది ఉప్పొంగుతోంది. నీటి మట్టం కూడా భారీగా పెరిగింది. దీంతో నదీ తీరంలోని ఘాట్లన్నీ నీట మునిగిపోయాయి.

## అయోధ్య చోరీ కేసులో దర్యాప్తు ముమ్మరం

మొదటిపేజీ తరువాయి..

సీజ్ చేశారు. కరుణెళిశ్ పాండే ఇంటి నుంచి మరో రూ.18 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. అనుకల్ప్ మిశ్రా ఇంట్లో రూ.16 లక్షలు లభించాయి. అవినాశ్ శుక్లా ఇంట్లో 1,121 యూఎస్ డాలర్స్ కూడా లభించాయి. ఆయోధ్య రామ మందిర విరాళాల అవకతవకల కేసుపై దర్యాప్తు చేసేందుకు యూపీ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. సిట్ నివేదిక మేరకు జూన్ 25న పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి లోతైన దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. అవినాశ్ శుక్లా, అనుకల్ప్ శుక్లా, లవ్‌కుష్ మిశ్రా, మనీష్ కుమార్ యాదవ్, కరుణెళిశ్ పాండే, రామశంకర్ మిశ్రా, శుభాష్ శ్రీవాత్సవ, రామశంకర్ యాదవ్‌లను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. జులై 13 వరకూ వారికి కోర్టు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దర్యాప్తులో భాగంగా పలు చోట్ల రెయిడ్స్ నిర్వహిస్తున్న పోలీసులు నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల బంధువులను కూడా ప్రశ్నిస్తున్నారు.

## వాట్సాప్ యూజర్‌నేమ్ ఫీచర్‌కు బ్రేక్

మొదటిపేజీ తరువాయి..

రోల్‌అవుట్‌ను ఆపాలని పేర్కొంది. ఈ వ్యవహారంలో సంప్రదింపులు పూర్తయ్యాకనే ఈ అంశంపై ముందుకెళ్లాలని నోటీసుల్లో పేర్కొంది. యూజర్‌నేమ్ విషయంలో సైబర్ నిపుణుల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్న వేళ కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రముఖుల పేర్లతో మోసాలకు పాల్పడే అవకాశం ఉందని, దుర్వినియోగానికి ఈ ఫీచర్ వీలు కల్పిస్తోందన్న ఆందోళనల నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టింది. ఫోన్ నంబర్ ప్రైవసీని కాపాడుతూ యూజర్ నేమ్ ఆప్షన్‌ను వాట్సప్ తీసుకొస్తోంది. దీనివల్ల యూజర్లు ఫోన్ నంబరును షేర్ చేయాల్సిన అవసరం ఉండదు. కేవలం యూజర్ నేమ్‌ద్వారా సంభాషణలను జరపవచ్చు. ప్రస్తుతం యూజర్ నేమ్‌ను రిజర్వు చేసుకునేందుకు వాట్సప్ అనుమతిస్తోంది. యూజర్ నేమ్‌లో 3 నుంచి 35 క్యారక్టర్లను అనుమతిస్తారు. అందులో సెలబ్రిటీలు, అత్యున్నత స్థాయి వ్యక్తుల పేర్లను అనుమతించబోరు. యూజర్ నేమ్‌వల్ల ఫోన్ నంబరు కనిపించదని, పెద్ద గ్రూపుల్లో మీరు యాడ్ అయినప్పుడు మీ ప్రైవసీకి రక్షణ లభిస్తుందనేది వాట్సప్ వాదన. ఫోన్ నంబర్‌ను షేర్ చేయకుండా చాట్ చేయడానికి వాట్సప్ తీసుకొచ్చిన యూజర్ నేమ్ సదుపాయంపై సైబర్ నిపుణులు ఆందోళనలు వ్యక్తంచేస్తున్నారు. సుపరిచిత వ్యక్తుల పేర్లతో నకిలీ యూజర్‌నేమ్స్ సృష్టించి, ప్రజలను మోసం చేసేందుకు ఈ ఫీచర్ అవకాశం కల్పిస్తోందని హెచ్చరిస్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఏదో ఒక యూజర్‌నేమ్‌ను అంచనా వేసి నేరుగా మెసేజ్ చేసే అవకాశం ఉండటంతో స్పామ్ కాల్స్, సందేశాలు పెరిగే అవకాశం ఉందని సైబర్ నిపుణుల వాదన. ఫోన్ నంబర్లు గోప్యంగా ఉంచడం వరకు బాగున్నా.. మోసాలను అరికట్టడానికి తగిన భద్రతా చర్యలు లేకపోతే టెలిగ్రాం తరహా మోసాలకు వాట్సప్ వేదికగా మారుతుందన్న ఆందోళనలూ నెలకొన్నాయి. ఈ ఫీచర్‌పై పూర్తి వివరాలు ఇచ్చేందుకు మెటాకు కేంద్రం మూడు రోజుల గడువు ఇచ్చినట్టు కూడా తెలుస్తోంది. భారత్ లాంటి దేశంలో ఈ ఫీచర్ కొత్త చిక్కులు తేవొచ్చన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇది అనేక మోసాలకు దారి తీసే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మీ పెంపుడు శక్తుల్ని అదుపులో పెట్టుకోండి

మొదటిపేజీ తర్వువాయి..

ఇజ్రాయెల్‌ను అదుపులో పెట్టుకోవాలని స్పష్టం చేశారు. లేకపోతే ఇరాన్ నుంచి గట్టిగా ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరించారు. ఎక్స్ వేదికగా దీనిపై స్పందించిన అరాగ్చీ- పశ్చిమాసియాలో ఇటీవల జరిగిన ఘర్షణలకు ముగింపు పలికేందుకు కుదిరిన 14 అంశాల అవగాహనా ఒప్పందం ప్రకారం ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగకుండా చూడాల్సిన బాధ్యత అమెరికాపైనే ఉందన్నారు. ఇజ్రాయెల్ చర్యల్ని నియంత్రించడం కూడా ఇందులో భాగమేనని పేర్కొన్నారు. 'ఇస్లామాబాద్ అవగాహనా ఒప్పందంలోని నిబంధనలు స్పష్టంగా ఉన్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెల్ అవీవ్‌లోని తమ మిత్రదేశాన్ని అదుపులో ఉంచేందుకు (పెంపుడు జంతువుకు గొలుసు వేసి నోరు నొక్కేయాలి) అంగీకరించారు. ఒకవేళ వారు అమెరికా మాట వినకపోతే ఇరానే వారికి తగిన బుద్ధి చెబుతుంది. మా ప్రజలు లేదా నాయకత్వంపై ఎలాంటి బెదిరింపులు వచ్చినా వెంటనే అత్యంత శక్తిమంతమైన ప్రతిస్పందన ఇస్తాం' అని అరాగ్చీ తన పోస్టులో వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్ విదేశాంగ మంత్రి ఇలా తీవ్రంగా స్పందించేందుకు కారణం ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ చేసిన వ్యాఖ్యలే. ఆయన ఇటీవల ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీపై మాట్లాడుతూ- 'ఖమేనీ మరణ శిక్షకు అర్హుడు' అని వ్యాఖ్యానించినట్లు అంతర్జాతీయ మీడియా నివేదించింది. ఇంకా ఇరాన్ అణ్వాయుధాల్ని అభివృద్ధి చేసేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని కాట్జ్ పునరుద్ఘాటించారు. చర్చల ద్వారా సమస్య పరిష్కారమైతే మంచిదేనని, లేకపోతే అవసరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని వ్యాఖ్యానించినట్లు రిపోర్ట్స్ పేర్కొన్నాయి. మరోవైపు అమెరికా, ఇరాన్ మధ్య పరోక్ష దౌత్య చర్చలు కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం ఖతార్ రాజధాని దోహాలో ఇరు దేశాల అధికారులు చర్చలు నిర్వహిస్తున్నారు. ఖతార్, పాకిస్థాన్ ఈ చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తున్నాయి. అమెరికా ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అల్లుడు, సీనియర్ సలహాదారు జారెడ్ కుష్నర్ నేరుగా చర్చల్లో పాల్గొనడం లేదు. అయితే చర్చలకు ముందు ఖతార్ ప్రధానితో సమావేశమై, తదుపరి సమావేశాలకు అవసరమైన ప్రాథమిక ఏర్పాట్లపై చర్చించినట్లు సమాచారం. అయితే ఇక్కడ ఒకవైపు ఇరాన్- అమెరికా మధ్య పరోక్షంగా చర్చలు సాగుతుండగా, ఇటు ఇజ్రాయెల్, ఇరాన్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు పశ్చిమాసియా ఉద్రిక్తతల్ని మళ్లీ పెంచే అవకాశాలు ఉన్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఇక లెబనాన్‌లో కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నప్పటికీ హెజ్‌బొల్లాపై తమ సైనిక చర్యలు కొనసాగుతాయని ఇజ్రాయెల్ స్పష్టం చేసింది. హెజ్‌బొల్లా ఇప్పటికీ ఇజ్రాయెల్ భద్రతకు ముప్పుగానే ఉందని, ఆ సంస్థ పూర్తిగా ఆయుధాలు వదిలేసేవరకు తమ చర్యలు ఆగవని ఇజ్రాయెల్ డిప్యూటీ విదేశాంగ మంత్రి షారెన్ హాస్కెల్ వెల్లడించారు. ఒక వర్చువల్ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె హెజ్‌బొల్లాను ఇరాన్ మద్దతుతో పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థ అని ఆరోపించారు. లెబనాన్‌లో శాశ్వత శాంతి నెలకొనాలంటే ముందుగా ఆ సంస్థ ఆయుధాల్ని వదిలేయాలని, ఇరాన్‌ను లెబనాన్ నుంచి తరిమికొట్టడమే అసలు పరిష్కారం అని పేర్కొన్నారు.

# కష్టపడితే అధికారం మనదే

మొదటిపేజీ తరువాయి..

శాంతిభద్రతల క్షీణత వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రాబోయే రోజుల్లో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేలా అనుసరించాల్సిన వ్యూహాలను ఖరారు చేస్తూ మొదటి తీర్మానం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనకు ధన్యవాదాలు తెలుపుతూ రెండో తీర్మానం ప్రవేశపెట్టారు. 12 ఏళ్ల సుపరిపాలనను కొనియాడుతూ కార్యవర్గం ఘనంగా విజయోత్సవ తీర్మానం ఆమోదించింది. తెలంగాణలోని రైతులకు అండగా ఉండాలని కాషాయ పార్టీ నిర్ణయించింది. రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం, రైతు భరోసా పెట్టుబడి సాయం సకాలంలో అందకపోవడం, పంట నష్టపరిహారం చెల్లింపుల్లో నిర్లక్ష్యం సాగునీటి కష్టాలపై ఈ తీర్మానంలో స్పష్టమైన కార్యాచరణను సిద్ధం చేశారు. ఈ మూడు తీర్మానాలను ప్రధాన అస్త్రాలుగా చేసుకుని రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వంపై క్షేత్రస్థాయిలో ఉధృతమైన పోరాటాలు చేయాలని పార్టీ నిర్ణయించింది. కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా ప్రతి గ్రామంలోనూ ప్రజాసమస్యలపై ఉద్యమించాలని బీజేపీ శ్రేణులకు నితిన్ నబీన్ పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి మూడు కార్పొరేషన్లతో పాటు వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లపై కాషాయ జెండా ఎగురవేయాలని బీజేపీ నిర్ణయించింది. కరీంనగర్ కార్పొరేషన్‌ను భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకోవడాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని స్పష్టం చేసింది. తెలంగాణలో కష్టపడి పోరాడితే అధికారంలోకి రావడం తథ్యమని బీజేపీ అధిష్ఠానం భావిస్తోంది. నితిన్ నబీన్ సైతం ఆర్ఎస్ఎస్ పరివార్ క్షేత్రాల ప్రతినిధులతో నగరంలోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం కేశవ నిలయంలో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమన్వయ సమావేశంలో తెలంగాణ వ్యాప్తంగా ఆర్ఎస్ఎస్, బీజేపీ శ్రేణులను క్షేత్రస్థాయికి ఎలా తీసుకెళ్లాలనే దానిపై రోడ్‌మ్యాప్ రూపొందించారు. పర్యటనలో భాగంగా హైదరాబాద్‌లో నివసిస్తున్న బీహార్ ఉద్యోగులు, స్థిరపడిన నివాసితులతో నితిన్ నబీన్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూనే రెండు రాష్ట్రాల రాజకీయ పరిణామాలు, జాతీయస్థాయిలో బీజేపీ బలోపేతానికి బీహార్ ప్రజలు అందించాల్సిన మద్దతుపై ఆయన మాట్లాడారు. మొత్తంగా, ఈ వ్యూహాత్మక సమావేశాలు తెలంగాణలో బీజేపీ-ఆర్ఎస్ఎస్ బంధాన్ని మరింత బలోపేతం చేయడమే కాకుండా రాబోయే ఎన్నికలకు పార్టీని సమాయత్తం చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. మూడు రోజుల పర్యటనలో నితిన్ నబీన్ ఇచ్చిన ఆదేశాలను రాష్ట్ర నాయకత్వం ఏమేరకు అమలు చేస్తుందో చూడాల్సి ఉంది.

## నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

హైదరాబాద్,జూలై 1(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర మంత్రిమండలి సమావేశం జూలై 2వ తేదీన గురువారం మధ్యాహ్నం 3:00 గంటలకు జరగనుంది. హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని 6వ అంతస్తులో ఉన్న కేబినెట్ సమావేశ మందిరంలో ఈ 34వ మంత్రిమండలి సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ కేబినెట్ సమావేశం జరిగే సమయంలో అధికారులందరూ తప్పనిసరిగా హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని సిఎస్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇకపోతే వివిధ అంశాలపై ఈ కేబినేట్‌లో చర్చించనున్నారు. ఇటీవలే కేంద్రం మూసీ ప్రక్షాళనకు ఆమోదం తెలిపింది. అలాగే మెట్రోకు కూడా పచ్చ జెండా ఊపింది. ఈ క్రమంలో ఎ లా ముందుకు వెళ్లాలన్నదానిపై చర్చించే అవకాశం ఉంది.

# ఔటర్ రింగ్ రోడ్డుపై కాల్పుల కలకలం

### పోలీసులపై మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ భూష్మి శ్రీకాంత్ దాడి

### ఆత్మరక్షణ కోసం పోలీసుల కాల్పులు

హైదరాబాద్,జూలై 1(ప్రజాజ్యోతి):

హైదరాబాద్‌లోని ఔటర్ రింగ్ రోడ్డుపై బుధవారం తెల్లవారుజామున కాల్పులు కలకలం సృష్టించాయి. మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ భూష్మి శ్రీకాంత్ హైదరాబాద్‌లో ఉన్నారనే సమాచారంతో అతన్ని పట్టుకునేందుకు నల్లగొండ సీసీఎస్ పోలీసుల బృందం అక్కడకు వెళ్లింది. ఆదిభట్ల పోలీస్ స్టేషన్ సమీపంలోని బొంగులూరు ఓఆర్ఆర్ ఎగ్జిట్ 12 వద్ద శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించగా.. పోలీసులపై తిరగబడి కత్తితో దాడి చేశారు. ఈ క్రమంలో పోలీసులు ఆత్మరక్షణ కోసం అతనిపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో నల్లగొండ సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధనగిరి తలకు గాయమైనట్లు సమాచారం. వివరాల్లోకి వెళ్తే.. పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపూర్‌కు చెందిన భూష్మి శ్రీకాంత్ చిన్న చిన్న దొంగతనాలు చేస్తుండేవాడు. 2007లో అతడిని అరెస్టు చేసే క్రమంలో కానిస్టేబుల్ వేణుబాబును చంపి పారిపోయాడు. అప్పటి నుంచి 120కిపైగా పైగా నేరాలు చేశాడు. ఒక్క నల్లగొండ జిల్లాలోనే అతనిపై సుమారు 300 వరకు కేసులు ఉన్నాయి. దీంతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ శ్రీకాంత్ ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో భూష్మి శ్రీకాంత్ హైదరాబాద్‌లో ఉన్నాడనే సమాచారం తెలియడంతో సీసీఎస్ పోలీసుల బృందం వెళ్లింది. బొంగులూరు ఎగ్జిట్ వద్ద శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించింది. ఈ క్రమంలో తప్పించుకునేందుకు శ్రీకాంత్ కత్తితో పోలీసులపై దాడికి దిగాడు. దీంతో ఆత్మరక్షణ కోసం పోలీసులు గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. తర్వాత నిందితుడి కాళ్లపై కాల్చారు. అనంతరం అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ తలకు గాయమైంది. దీంతో హెడ్ కానిస్టేబుల్‌ను ఆస్పత్రికి తరలించారు.

## తమిళనాడులో టివికె ప్రభుత్వ కూల్చివేతకు కుట్ర

మొదటిపేజీ తరువాయి..

తమిళనాడు ఇంటెలిజెన్స్ అధికారులు ఈ కుట్రపై దర్యాప్తు చేపట్టారు. టీవీకే పార్టీ ఎమ్మెల్యే ఎన్ ఇళయరాజా కొద్దిరోజుల క్రితం చెన్నై పోలీసులను ఆశ్రయించారు. చెన్నైకి చెందిన ఐపీడీఎస్ కన్సల్టెన్సీ ఫామ్ ఉద్యోగిపై ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదులో.. 'తమిళనాడు అసెంబ్లీ స్పీకర్ జేసీడీ ప్రభాకర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టమని ఐపీడీఎస్ కన్సల్టెన్సీ ఫామ్‌కు చెందిన వ్యక్తి నాతో చెప్పాడు. అలా చేస్తే 35 కోట్ల రూపాయలు ఇస్తానన్నాడు. ఈ ఆఫర్ గురించి ఎవరితోనూ మాట్లాడవద్దని చెప్పాడు' అని పేర్కొన్నాడు. ఎమ్మెల్యే ఫిర్యాదుతో పోలీసులు ఐపీడీఎస్ కన్సల్టెన్సీ ఫామ్ ఉద్యోగిని అరెస్ట్ చేశారు. అతడు మాజీ మంత్రి సెంథిల్ బాలాజీకి అత్యంత సన్నిహితుడని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే మాజీ మంత్రి పాత్రపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక, ఈ వ్యవహారంపై తమిళనాడు మంత్రి సీటీ నిర్మల్ కుమార్ స్పందించారు. సెంథిల్ బాలాజీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. నిర్మల్ కుమార్ మాట్లాడుతూ.. 'సెంథిల్ బాలాజీతో సన్నిహిత సంబంధాలు ఉన్న వ్యక్తులు ఈ వ్యవహారంలో నేరుగా పాలుపంచుకున్నారు.

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పరిశీలన



**నేరడిగొండ, జూలై 01 (ప్రజాజ్యోతి) :** ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు నేరడిగొండ మండలంలోని తేజాపూర్ గ్రామ పంచాయతీలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని బుధవారం విస్తృతంగా నిర్వహించారు. తేజాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పోలింగ్ బూత్ నంబర్ 268 వద్ద జరుగుతున్న ఈ సవరణ ప్రక్రియను బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోత రెడ్డి హాజరై పరిశీలించారు.

ఈ సందర్భంగా బద్దం పోత రెడ్డి మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయి అధికారులు ( బి ఎల్ ఓ) గ్రామాల్లో పారదర్శకంగా ఓటర్ల జాబితాను సవరించాలని కోరారు. అనంతరం ప్రతి ఓటర్ ఎన్యూమరేషన్ ఫామ్‌ను ఆయన నిశితంగా పరిశీలించారు. ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఏ విధంగా సాగుతుందో బూత్ లెవెల్ ఏజెంట్-2 (బిఎల్ ఎ-2) గజ్జెల అశోక్‌ను అడిగి తెలుసుకున్నారు. తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పనలో ఏజెంట్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో 268 బూత్ బీఎల్ఓ కమలాకర్ రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సాయిరాం, జీపీఓ వినోద్, గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సహకార సొసైటీ సంఘం వారోత్సవాల్లో భాగంగా మొక్కలు నాటిన చైర్మన్ జాబరే పెంటు



**కొమరం భీం జిల్లా ప్రతినిధి(వాంకిడి) జూలై 01 ప్రజా జ్యోతి :** కొమరం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండల సహకార సొసైటీ ఆధ్వర్యంలో సొసైటీ సమావేశ ఆవరణలో సొసైటీ వారోత్సవాల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ లతో కలసి మొక్కలు నాటిన చైర్మన్ జాబరే పెంటు సందర్భంగా మాట్లాడుతూ సొసైటీ ద్వారా రైతులకు సాగు సకాలంలో సేవలు అందించడం ఆనందనీయం వారోత్సవాల భాగంగా సొసైటీ ఆవరణలో సర్పంచుల ఆధ్వర్యంలో మొక్కలు నాటడం వీటిని సంరక్షించడం తమ బాధ్యత అదేవిధంగా వివిధ గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్లు గ్రామ ప్రజాసేవలో అంకితభావంతో సేవలు అందించాలనికోరారు ఈ కార్యక్రమంలో సంఘం సీఈవో ఓ మాజీ సర్పంచులు సహకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఏబీవీపీ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు



**మంచిర్యాలరూరల్ జులై 01 (ప్రజాజ్యోతి) :** జాతీయ వైద్యుల దినోత్సవం (డాక్టర్స్ డే) సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) మంచిర్యాల నగర శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ల సేవలను గుర్తిస్తూ ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగంలో అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తూ జిల్లా ప్రజల అభిమానాన్ని పొందిన కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా. నవీన్ ఆడెపుకు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ,వైద్యులు తమ సేవాభావంతో సమాజానికి చేస్తున్న సేవలు అమూల్యమైనవని,ప్రజల ప్రాణాలను కాపాడే వైద్య వృత్తి అత్యంత గౌరవప్రదమైనదని పేర్కొన్నారు.డాక్టర్స్ డే సందర్భంగా వైద్యుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఈకార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ అనిల్ కుమార్,మంచిర్యాల నగర సంఘటన కార్యదర్శి మహేష్ కుమార్,ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని డాక్టర్ నవీన్ ఆడెపుకు శుభాకాంక్షలు తెలిపారు.

# దేవునిగూడలో పామాయిల్ సాగుపై అవగాహన సదస్సు



**జన్నారం, జూలై 1 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని దేవునిగూడ గ్రామంలో బుధవారం పామాయిల్ తోటల సాగుపై రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాట్రిక్స్ కంపెనీ సీఈఓ ఉదయ్ కుమార్ హాజరై, రైతులకు పామాయిల్ సాగు విధానాలు, యాజమాన్య పద్ధతులు మరియు దాని ద్వారా లభించే లాభాలపై అవగాహన కల్పించారు. తక్కువ పెట్టుబడితో, దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్నిచ్చే పామాయిల్ పంట వైపు రైతులు మొగ్గు చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాట్రిక్స్ కంపెనీ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ ఎంబడి కవిత, గ్రామ రైతులు గుర్రం గోపాల్ రెడ్డి, కల్లెం బాబు రెడ్డి, కల్లెం తిరుపతి రెడ్డి, కల్లెం లచ్చిరెడ్డి, సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, గుర్రం గంగారెడ్డి, కల్లెం ప్రవీణ్ రెడ్డి, తోట మధాకర్, ఆచే వెంకటేష్, మునిగెల భూచన్న, గూడ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ఘనంగా ఏబీవీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం





**మామడ జూలై 2 (ప్రజా జ్యోతి) :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ABVP) నగర శాఖ ఆధ్వర్యంలో స్థానిక పాఠశాలలలో ఏబీవీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏబీవీపీ ఇందూర్ విభాగ్ కన్వీనర్ కైరి శశింధర్ హాజరై, విద్యార్థులకు ఏబీవీపీ సభ్యత్వ రశీదులను అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ ఇందూర్ విభాగ్ కన్వీనర్ కైరి శశింధర్ మాట్లాడుతూ..1949 జూలై 9న కేవలం కొద్దిమంది సభ్యులతో ప్రారంభమైన ఏబీవీపీ, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందని కొనియాడారు. నాటి నుండి నేటి వరకు విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, వారిలో దేశభక్తిని, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే ధ్యేయంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. కేవలం ఉద్యమాలకే పరిమితం కాకుండా.. సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ఏబీవీపీ ఎల్లప్పుడూ ముందుంటుందని గుర్తుచేశారు.విద్యార్థుల సంక్షేమం కోసం ఏబీవీపీ నిరంతరం పోరాటాలు చేస్తోందని ఆయన వివరించారు. ముఖ్యంగా విద్యార్థులకు సకాలంలో స్కాలర్‌షిప్‌లు అందేలా చూడటం, నిరుపేద విద్యార్థుల బస్ పాస్ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేస్తోందన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ లాంటి ఘటనలు జరిగినప్పుడు తక్షణమే స్పందించి, బాధ్యులపై చర్యలు తీసుకునేలా మరియు విద్యార్థులకు న్యాయం జరిగేలా ముందుండి ఫైట్ చేస్తుందని స్పష్టం చేశారు.కేవలం సమస్యలపై పోరాడటమే కాకుండా, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎంసెట్ (జూూవీజజు), పాలిటెక్నిక్ (గూాోజజు) లాంటి ప్రవేశ పరీక్షలకు ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ అందిస్తూ అండగా నిలుస్తున్నామని తెలిపారు. విద్యార్థి దశ నుంచే సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులకు ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించి, వాటిని పరిష్కరించే ఏకైక నమ్మకమైన ఆర్గనైజేషన్ ఏబీవీపీ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర సంఘటన మంత్రి బద్దిగే శివ ప్రసాద్, సౌరబ్, చెర్రీ,దీపంత్, పుల్వంత్, శశాంక్, దుర్గాదాస్, బాలు శ్రీసాంత్, తిరుపతి, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

# వాంకిడి సంతలో ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పించాలి

- ప్రతి ఏడాది రూ.8--9 లక్షల ఆదాయం
వస్తున్నా సౌకర్యాలు కరువు: బొట్టుపెల్లి జైరాం



**ఆసిఫాబాద్, జూలై 1 (ప్రజా జ్యోతి) :** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలో ప్రతి వారం నిర్వహించే సంతకు వచ్చే ప్రజలు, రైతులు, చిన్న వ్యాపారులకు తగిన మౌలిక సౌకర్యాలు కల్పించాలని బొట్టుపెల్లి జైరాం ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరారు. ప్రతి ఏడాది సంత వేలం ద్వారా రూ.8 నుంచి రూ.9 లక్షల వరకు ఆదాయం సమకూరుతున్నప్పటికీ, ఆ నిధులు సంత అభివృద్ధికి వినియోగించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ సంత అభివృద్ధికి తగిన చర్యలు చేపట్టలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో అయినా ప్రజల సమస్యలను గుర్తించి సంతలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వాంకిడి సంతకు మండలంలోని గ్రామాలతో పాటు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి కూడా వేలాది మంది రైతులు, వ్యాపారులు, కొనుగోలుదారులు వస్తుంటారని తెలిపారు. కూరగాయలు, ధాన్యం, పశువులు, నిత్యావసర వస్తువుల కొనుగోలు, విక్రయాలకు ఈ సంత ప్రధాన కేంద్రంగా ఉన్నప్పటికీ, కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో సంత ప్రాంగణం బురదమయంగా మారడంతో వ్యాపారులు, కొనుగోలుదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వర్షం నుంచి రక్షణ కోసం షెడ్లు లేకపోవడంతో వ్యాపారం దెబ్బతింటోందని, రైతులు తీసుకొచ్చిన వ్యవసాయ ఉత్పత్తులు కూడా తడిసి నష్టపోతున్నాయని వివరించారు. సంతలో తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ వంటి ప్రాథమిక వసతులు కూడా లేకపోవడంతో మహిళలు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పరిశుభ్రమైన వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే సంతకు వచ్చే వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలం, విద్యుత్ వెలుగులు, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్లు వంటి మౌలిక సదుపాయాలను కూడా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. సంత ద్వారా వచ్చే ఆదాయాన్ని అదే సంత అభివృద్ధికి వినియోగిస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని అభిప్రాయపడ్డారు. వాంకిడి సంతను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తే రైతులు, వ్యాపారులు, వినియోగదారులకు ప్రయోజనం చేకూరడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థ కూడా మరింత బలోపేతం అవుతుందని బొట్టుపెల్లి జైరాం పేర్కొన్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి షెడ్లు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, పారిశుధ్య నిర్వహణతో పాటు ఇతర మౌలిక వసతులను కల్పించి సంతను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఐటీఐ--ఏటీసీ విద్యార్థులకు ఉపాధి అవకాశాలే లక్ష్యం







- వరంగల్ ప్రాంతీయ ఉప సంచాలకులు (ఆర్‌డీడీ) ఎస్. రాజా
- 850 మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ పూర్తి
- మంచిర్యాలలో ఘనంగా సర్టిఫికెట్ల ప్రదానోత్సవం

**మంచిర్యాల, 1, జులై (ప్రజాజ్యోతి) :** ఐటీఐ--ఏటీసీ విద్యార్థులకు ఉపాధి అవకాశాలే లక్ష్యం అని వరంగల్ ప్రాంతీయ ఉప సంచాలకులు (ఆర్‌డీడీ) ఎస్.రాజా తెలిపారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వ ఐటీఐ-అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ), మంచిర్యాలలో స్వల్పకాలిక నైపుణ్య శిక్షణా కోర్సుల సర్టిఫికెట్ల ప్రదానోత్సవం, కొనసాగుతున్న విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సంస్థ ఆధ్వర్యంలో రెండు వారాల వ్యవధిలో ఆరు బేసిక్ అడ్వాన్స్‌డ్ స్కిల్ కోర్సులను ఎనిమిది బ్యాచ్‌లలో నిర్వహించి సుమారు 850 మంది విద్యార్థులకు శిక్షణ అందించారు. శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి వరంగల్ ప్రాంతీయ ఉప సంచాలకులు (ఆర్‌డీడీ) ఎస్. రాజా ముఖ్య అతిథిగా హాజరుకాగా, ప్రభుత్వ ఐటీఐ--ఏటీసీ మంచిర్యాల ప్రిన్సిపాల్, కన్వీనర్ పి. వెంకటేశ్వర్లు రావు అధ్యక్షత వహించారు. జిల్లా పరిధిలోని ప్రభుత్వ ఐటీఐల ప్రిన్సిపాళ్లు దేవానంద్ (మందమర్రి), టి. సుజాత (శ్రీరాంపూర్), పి. శ్రీనివాస్ (ఆదిలాబాద్), రొడ్డ శ్రీనివాస్ (ఉట్నూర్), పి. శేఖర్ (రామగుండం), వై. రమేష్ (జన్నారం) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంపాక్ట్ ఫౌండేషన్ ప్రతినిధి రాజన్న యాదవ్ విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలపై ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో ప్రసంగించిన అతిథులు విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలతో పాటు జీవిత నైపుణ్యాలు, నిరంతర అభ్యాసం, పుస్తక పఠనం, క్రమశిక్షణ, అమలు సామర్థ్యం వంటి అంశాలపై విలువైన సూచనలు చేశారు. ఉట్నూర్ ప్రభుత్వ ఐటీఐ--ఏటీసీ ప్రిన్సిపాల్ రొడ్డ శ్రీనివాస్ 80:20 సూత్రాన్ని వివరిస్తూ, నేర్చుకున్న నైపుణ్యాలను ఆచరణలో పెట్టినప్పుడే విజయం సాధ్యమవుతుందని అన్నారు. ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు రావు మాట్లాడుతూ, బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రాంతీయ ఉప సంచాలకులు ఎస్. రాజా సహకారంతో సంస్థలో సీసీ కెమెరాల ఏర్పాటు, విద్యుత్ వైరింగ్ మరమ్మతులు, ప్రాంగణ పరిశుభ్రత, సిబ్బందికి విధుల కేటాయింపు, మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పెండింగ్ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. జూలై--2026లో జరగనున్న ఎఐటిటి పరీక్షలకు విద్యార్థులు సమగ్రంగా సిద్ధమై, అనంతరం నిర్వహించే క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లలో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్య అతిథి ఎస్. రాజా మాట్లాడుతూ, ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రవేశపెట్టిన మల్టీ స్కిల్ లెర్నింగ్ విధానంలోని స్వల్పకాలిక శిక్షణా కోర్సులు నేటి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ప్రపంచ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఐటీఐలు, ఏటీసీల ప్రిన్సిపాళ్లు నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల అనుసంధానం, ప్లేస్‌మెంట్లపై అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు.ఇంజినీరింగ్ పట్టభద్రుల కంటే ఐటీఐ-ఏటీసీ విద్యార్థులకు బహుళజాతి సంస్థల్లో వేగంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవల ఉట్నూర్ ప్రభుత్వ ఐటీఐ--ఏటీసీకి చెందిన 99 మంది విద్యార్థులు ప్రముఖ ఎంఎన్‌సీ సంస్థల్లో ఉద్యోగాలు పొందడం ఇందుకు నిదర్శనమని, అలాగే ఇండస్ట్రీ 4.0, ఆటోమేషన్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్ రంగాల్లో నైపుణ్యం కలిగిన విద్యార్థులకు భవిష్యత్తులో విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కారణంగా కొన్ని వైట్ కాలర్ ఉద్యోగాల స్వరూపం మారుతున్నప్పటికీ, పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యం కలిగిన బ్లూ కాలర్ ఉద్యోగాలకు డిమాండ్ మరింత పెరుగుతుందని, ఆ రంగాల్లో ఐటీఐ--ఏటీసీ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. అనంతరం ఎస్. రాజా విద్యార్థులకు శిక్షణా సర్టిఫికెట్లు, కార్యక్రమం విజయవంతం చేసిన అధ్యాపకులు, సిబ్బంది, విశిష్ట ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్-XII విజయవంతానికి అన్ని శాఖల సమన్వయం కీలకం : మంచిర్యాల, పెద్దపల్లి డీసీపీలు



**ఆపరేషన్ ముస్కాన్-XIIపై సమన్వయ సమావేశం**

**మంచిర్యాల, 1, జులై (ప్రజాజ్యోతి) :** తెలంగాణ పోలీసుల మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 2026 జూలై 1 నుంచి జూలై 31 వరకు నిర్వహించనున్న ఆపరేషన్ ముస్కాన్-XII కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ తమ కార్యాలయాల్లో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశంను నిర్వహించారు.పెద్దపల్లి, మంచిర్యాల జోన్ల పరిధిలో నెల రోజులపాటు చేపట్టనున్న కార్యక్రమాల ప్రణాళికతో పాటు అమలు చేయాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీలు మాట్లాడుతూ, తప్పిపోయిన చిన్నారులను గుర్తించడం, బాల కార్మికులుగా పనిచేస్తున్న చిన్నారులను రక్షించడం, వారికి అవసరమైన సంరక్షణ, పునరావాసం కల్పించి తిరిగి సమాజంలో కలిసేలా చేయడమే ఆపరేషన్ ముస్కాన్--శ×× ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గల్లంతైన చిన్నారుల ఆచూకీ కోసం సమన్వయంతో గాలింపు చర్యలు చేపట్టాలని, బాలల దోపిడీకి పాల్పడుతున్న వ్యక్తులను, బాల కార్మికులను పనిలో పెట్టుకునే యజమానులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్పెషల్ జువెనైల్ పోలీస్ యూనిట్లు (ఎస్‌జేపీయూ), యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లు (ఏహెచ్‌టీయూ), ఆపరేషన్ ముస్కాన్ బృందాలు, జిల్లా బాలల సంరక్షణ అధికారులు, విద్యాశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, బాలల సంక్షేమ కమిటీలు, బాలల సంరక్షణ సంస్థలు పరస్పర సమన్వయంతో పనిచేసి తమ సేవలను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి చిన్నారిని సురక్షితంగా గుర్తించి, రక్షించి, వారికి దీర్ఘకాలిక పునరావాసం కల్పించడంలో సంబంధిత అన్ని శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని డీసీపీలు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పోలీసు శాఖ, శిశు సంక్షేమ శాఖ, నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్ట్ (ఎన్‌సీఎల్‌పీ)తో పాటు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాబ్లీ ప్రాజెక్టు గేట్ల ఎత్తివేత

## దిగువకు నీటి విడుదల




**బాసర జూలై 1(ప్రజా జ్యోతి) :** మహారాష్ట్ర ధర్మాబాద్ తాలూకాలోని బాబ్లీ ప్రాజెక్టు 14 గేట్లను నేను ఎత్తివేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జులై 1 నుంచి అక్టోబర్ 28 వరకు నాలుగు నెలల పాటు నీటిని విడుదల చేయాలి. ఇందులో భాగంగానే మూడు రాష్ట్రాల అధికారులు, సెంట్రల్ వాటర్ కమిషన్ సమక్షంలో బాబ్లీ ప్రాజెక్టు గేట్లను ఎత్తి దిగువకు గోదావరి నీటిని వదిలారు. కార్యక్రమంలో కేంద్ర జల సంఘం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చరణ్, జూనియర్ ఇంజనిర్ సాయి ప్రణీత్, శ్యామ్ ప్రకాష్, జలవనరుల శాఖ (మహారాష్ట్ర) నాందేడ్ ఇరిగేషన్ సి.ఆర్.బన్సోద్‌ను ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్‌గా, సి.డి.పోట్దార్‌ను సబ్-డివిజనల్ ఆఫీ సర్‌గా డి.గవనే, పోచంపాడు ఇరిగేషన్ అధికారులు కొత్త రవి, ఎన్. శ్యామ్ కుమార్, ఎస్. విన్యాస్ రెడ్డి పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

**మామడ జూలై 2 (ప్రజా జ్యోతి) :** ' ప్రథమ్ ' స్వచ్ఛంద సంస్థ ద్వారా నిరుద్యోగు 'లకు ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, ఆపై చదవుకున్న నిరుద్యోగ యువ తీయువకులకు వృత్తి విద్యాకోర్సుల్లో శిక్షణ ఇస్తామన్నారు. ఫుడ్ బీవరేజ్ సర్వీస్, హౌస్ కీపింగ్, ఎలక్ట్రిషియన్, హెల్త్‌కేర్ వంటి రంగాల్లో శిక్షణ ఉంటుందని, శిక్షణకాలంలో భోజనం, వసతి, యూనిఫాం ఉచితంగా అం దిస్తామని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివ రాలకు 9573940008 సంప్రదించండి.

# కుమారి గ్రామంలో అంగన్‌వాడీ విద్యార్థులకు దుస్తుల పంపిణీ



**నేరడిగొండ, జూలై 01 (ప్రజాజ్యోతి):** మండలంలోని కుమారి గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పిల్లలకు యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేశారు. కుమారి గ్రామ ప్యాక్స్ చైర్మన్ మందుల రమేష్, గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడెపు రవి, మరియు అంగన్‌వాడీ టీచర్ చంద్ర సుమలత కలిసి పిల్లలకు ఈ యూనిఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ... చిన్నపిల్లలు చిన్నతనం నుంచే ఇలాంటి యూనిఫామ్ ధరించడం వల్ల వారిలో చదువు కోవాలనే ఆసక్తి, క్రమశిక్షణ పెరుగుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒకే రకమైన రంగు దుస్తులను ధరించడం వల్ల పిల్లల మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు ఉండవని, అందరూ సమానమనే భావన అలవడుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు స్థానిక గ్రామస్తులు భూతి అడేల్లు పాల్గొన్నారు.

# అవగాహనతోనే ఓటు హక్కు రక్షణ

## సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్



**నేరడిగొండ, జూలై 01 (ప్రజా జ్యోతి) :** నేరడిగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక ప్రజల కోసం ఉచితంగా ' ఎస్ ఐ ఆర్ గణన ఫారాలను నింపే కార్యక్రమాన్ని బుధవారం స్వచ్ఛందంగా చేపట్టారు. సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్, గ్రామపంచాయతీ అధికారి పెద్దులు, స్థానిక నాయకులు బాబా ఎస్ కే బాబా, రాథోడ్ రాజశేఖర్, వార్డు సభ్యులు సముద్రాల రతీష్, ఏలేటి మనోజ్, బోదాస్ రవిలతో పాటు స్థానిక యువకులు కలిసి ప్రజలకు అవసరమైన ఫారాలను దగ్గరుండి పూరించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్ మాట్లాడుతూ... నేరడిగొండ గ్రామ ప్రజలే కాకుండా, మండలంలోని ఏ గ్రామానికి చెందిన వారైనా సరే తమ ఫారాలను ఎటువంటి తప్పులు లేకుండా అనుభవం ఉన్నవారితో మాత్రమే పూరించుకోవాలని సూచించారు. ఫారాలు నింపడం తెలియని వారు తమ వద్ద ఉన్న 2002 ఓటర్ లిస్టును తీసుకొని నేరడిగొండ గ్రామపంచాయతీ కార్యాలయానికి రావాలని కోరారు. అక్కడ అందుబాటులో ఉన్న సిబ్బంది, యువకులు ఫారాలను ఉచితంగా పూర్తి చేసి ఇస్తారని తెలిపారు. అవగాహన లేక ఫారాల్లో తప్పులు దొర్లితే భవిష్యత్తులో ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఈ సందర్భంగా ప్రజలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి మరో కీలక అడుగు

- స్థానిక యువతకు ఐటీ ఉద్యోగాలే లక్ష్యం: ఎమ్మెల్యే మేఘారెడ్డి
- వనపర్తిలో రూ.22 కోట్లతో ఐటీ టవర్‌కు శంకుస్థాపన

వనపర్తి, జూలై 1 (ప్రజాజ్యోతి):
వనపర్తిని ఆధునిక నగరంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమనీ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. జిల్లా కేంద్ర అభివృద్ధిలో భాగంగా వనపర్తిలో రూ.22 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆధునిక ఐటీ టవర్‌కు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తిని ఆధునిక నగరంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఐటీ టవర్ నిర్మాణంతో జిల్లాలోనే యువతకు ఐటీ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు



సాఫ్ట్‌వేర్ సంస్థలు, స్టార్టప్ కంపెనీలను ఆకర్షించే వేదికగా ఇది నిలుస్తుందన్నారు. దీంతో ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని పేర్కొన్నారు. అత్యాధునిక సదుపాయాలతో నిర్మించే ఈ టవర్ ద్వారా డిజిటల్ సేవలు విస్తరించి జిల్లాకు కొత్త పెట్టుబడులు వచ్చే అవకాశముందని చెప్పారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వనపర్తిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఐటీ టవర్ నిర్మాణానికి రూ.22 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కదిరే రాములు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ.. చెంచుల సమస్యలపై ఎమ్మెల్యే స్పందన

వనపర్తి, జూలై 1 (ప్రజాజ్యోతి):
వనపర్తి పట్టణంలోని 10వ వార్డులో చెంచు మహిళలకు బుధవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చెంచు మహిళలు తమ ఆవాస ప్రాంతంలో తాగునీటి కొరత, విద్యుద్దీకరణ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే తాగునీటి



బోరు ఏర్పాటు, విద్యుత్ సౌకర్యాల కల్పనతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని స్థానిక కౌన్సిలర్ మధుసూదన్ గౌడ్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కదిరే రాములు, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ ఎంపీపీ, సింగిల్ విండో అధ్యక్షుడు, డైరెక్టర్లు, సంబంధిత అధికారులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రత్యేక విద్యా వాలంటీర్లను నియమించాలి

-ఆర్జెడి సోమిరెడ్డికి తపస్ వినతి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 01 (ప్రజా జ్యోతి):
జూలై 1 నారాయణపేట నారాయణపేట జిల్లాలో ఉపాధ్యాయ పోస్టులు అనేకంగా ఖాళీగా ఉన్నందున విద్యార్థుల బోధనకు నష్టం కలగకుండా ప్రత్యేక విద్యా వాలంటీర్లను నియమించి న్యాయం చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ పక్షాన కోటకొండ ఉన్నత పాఠశాలలో ఆర్జేడి సోమిరెడ్డికి వినతిపత్రం అందించారు. అలాగే పాఠశాలలు ప్రారంభమై 15 రోజులు గడుస్తున్నా విద్యార్థులకు



ఏకరూప దుస్తులు అందలేదని వెంటనే అందించాలని, మన ఊరు మనబడి పనులు ఇంకా కొన్ని పాఠశాలలో అసంపూర్తిగా ఉన్నాయని వాటిని త్వరగా పూరించాలని, కన్నడ మీడియం పాఠ్య పుస్తకాలు కొరతగా వస్తున్నాయని విన్నవించారు. కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శేర్ కృష్ణారెడ్డి జిల్లా అధ్యక్షులు నరసింహ నారాయణ పేట అధ్యక్షులు రవికుమార్ తపస్ నాయకులు శంకర్ నాయక్ శ్రీనివాస్ భాస్కర్ రమణ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వి బి జి రాంజీ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు..

కొల్లాపూర్ జులై 1 ప్రజా జ్యోతి
నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం చింతలపల్లి గ్రామంలో వీబీ జీరామ్జి పథకాని అమలు చేయకూడదని సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సిపిఎం పార్టీ చింతలపల్లి గ్రామ శాఖ కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ



ఉపాధి హామీ పథకాన్ని తీ తీసివేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని విమర్శించారు. పేదలకు మేలు చేస్తున్న ఉపాధి హామీ పథకాన్ని ప్రజలకు దూరం చేయాలని, రద్దు చేయాలని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని కోరారు. దేశంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వం మతం పేరుతో మనుషుల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ప్రభుత్వాన్ని కొనియాడారు.కార్యక్రమంలో. శ్రీనివాసులు బాలరాజు,రవి, శివ ,మద్దిలేటి ,బాలు ,సామెల్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రాణాలు రక్షించే బాధ్యత ప్రభుత్వానిదే.

ఆర్.ఎస్.పి ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ కారంగి బ్రహ్మయ్య

కొల్లాపూర్ జూలై 1 ప్రజా జ్యోతి
నగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం లో ఆర్.ఎస్.పి ఫౌండేషన్ ఆఫీస్ ఆవరణలో ప్రజా జ్యోతి పత్రిక తో ఇంటర్వ్యూలో ముఖాముఖి ఆర్ఎస్పి ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ కారంగి బ్రహ్మయ్య. తెలంగాణ ముఖ్యమంత్రి మరియు హోం మంత్రి ఏ రేవంత్ రెడ్డి ప్రభుత్వా ప్రజాపాలనదే బాధ్యత వహించాలి మాజీ ఐపిఎస్ అధికారి,దళితుడైన డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అడిషనల్ డిజిపి రిటైర్డ్ సెక్యూరిటీ తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరి కాదు. ఆ నిర్ణయాన్ని తక్షణమే విరమించుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ యువ నాయకులు కారంగి బ్రహ్మయ్య.ఇటీవల నాలుగు రోజుల క్రితం చట్ట విరుద్ధంగా ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా.నోటీసులు ఇవ్వకుండా,ఎలాంటి స్పష్టమైన కారణాలు చూపకుండా పోలీసు అధికారులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి ఫోన్ చేసి తన సెక్యూరిటీని తొలగిస్తున్నాం,బుల్లెట్ ప్రూఫ్ వాహనం తిరిగి ఇవ్వాల్సిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఇది చాలా దారుణం, ప్రస్తుతం డా. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హోదాలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతున్నందుకే తమ ప్రభుత్వం ఇలాంటి దిగజారుడు చర్యకు పాల్పడుతుందని ప్రజా పాలన ప్రభుత్వం పై ధ్వజమెత్తారు,డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 1995 లో ఐపిఎస్ అధికారిగా ఉద్యోగం సాధించి, 26 సంవత్సరాల పాటు సుదీర్ఘ కాలం మన దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగానికి సిద్ధమై తెగించి పని చేశారు. ఆయన పని చేసిన కాలంలో దేశానికి మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలకు ఎదురైనా ఎన్నో సవాళ్లను ఎదుర్కోవడానికి చాకచక్యంగా,వినూత్నమైన రీతిలో నియంత్రిస్తూ ,తనదైన పద్ధతిలో పని చేయడం జరిగింది.ఈ క్రమంలో చట్ట వ్యతిరేక శక్తులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిటార్గెట్ చేసుకొని, పలుమార్లు అతనిపై హత్యాయత్నాలు జరిపిన విషయం ప్రభుత్వానికి తెలుసు. అంతేకాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అనంతపురంలో ఎస్.పి గా పని చేసిన కాలంలో ఫ్యాక్షనిస్టులను ఉక్కుపాదంతో అణచి వేశారు.2003 లో ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ తండ్రి అనారోగ్యబారిన పడినపుడు, ఎలాగైనా తండ్రిని చూడడానికి అతను వస్తాడని భావించిన కొన్ని రాజ్యాంగ, చట్ట వ్యతిరేక శక్తులు ప్రవీణ్ కుమార్ గారిపై హత్యాయత్నానికి ప్రయత్నించారని స్వయంగా ఆనాటి పోలీసు అధికారులే అధికారికంగా ధృవీకరించారు అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు









మాట్లాడారు.అంతేకాకుండా, కరీంనగర్ ఎస్.పి గా పనిచేసిన కాలంలో కూడా ఆ ప్రాంతానికి చెందిన అసాంఘిక శక్తులు ఎస్.పి ఆఫీస్ పేల్చేసి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ గారిని అంతం చేయాలని కుట్ర పన్నినట్టుగా పోలీసు అధికారులే చెప్పారు. 2012 తర్వాత డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల సెక్రటరీగా పని చేసి వేలాది మందిని డాక్టర్లు,ఇంజనీర్లు,పైలెట్లు గా తయారుచేయడమే కాకుండా వందలాది మందిని విదేశాలకు పంపి ఉన్నతవిద్యను అందించేందుకు తీవ్రంగా కృషి చేశారు. 2019లో గురుకులాల సెక్రటరీగా ఉన్న సమయంలోనే కొన్ని అసాంఘిక శక్తులు దామోదర సంజీవయ్య భవన్ లో ఉన్న కార్యాలయం వద్ద రెక్కీ నిర్వహించి ప్రవీణ్ కుమార్ ను అంతమొందించే దుర్మార్గానికి ఒడిగడితే పోలీసు అధికారులే దాన్ని ఛేదించి ప్రవీణ్ కుమార్ ను జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇలాంటి ఎన్నో ప్రమాదకరమైన పరిస్థితులు ఉన్నాయి కాబట్టే ప్రభుత్వం బుల్లెట్ ప్రూఫ్ వాహనంతో పాటు కేటగిరీ సెక్యూరిటీని కల్పించింది.

కేవలం ప్రవీణ్ కుమార్ కి మాత్రమే కాదు, ఆయన కుటుంబ సభ్యులకు కూడా ప్రాణ హాని ఉందని నాటి ఇంటెలిజెన్స్ అధికారి ప్రస్తుత హైదరాబాద్ సిపి సజ్జనార్ గారే నివేదికలు ఇవ్వడం జరిగింది. ప్రవీణ్ కుమార్ తన 26 ఏళ్ల పోలీసు ఉద్యోగంలో భాగంగా ఆయన చేసిన సేవలను గుర్తించి,రాష్ట్రపతి పోలీస్ మెడల్ ఫర్ గ్యాలెంటరీ అవార్డు,పోలీసు విభాగంలో అత్యున్నత శౌర్య పథకం ఇచ్చింది. ప్రస్తుతం 30 సంవత్సరాల తన పోలీసు జీవితం పూర్తి చేసుకున్న అనంతరం తన ప్రాణాలకు ముప్పు లేదంటూ,అకారణంగా, ఉద్దేశ్యపూర్వకంగా సెక్యూరిటీని ప్రభుత్వం తొలగించడం అంటే ఆయన ప్రాణాలను ప్రభుత్వమే ప్రమాదంలో పడేస్తుందని అర్థమవుతుంది. ఒకవేళ తమ ప్రభుత్వమే ఇలాంటి నిర్ణయం తీసుకుంటారని ముందే తెలిస్తే, ప్రవీణ్ కుమార్ లాంటి అధికారులు ప్రాణాలకు తెగించి పోరాడేవారు కాదు కదా ఒకవేళ ఇపుడు తెలంగాణ ప్రభుత్వం సెక్యూరిటీని తొలగిస్తే భవిష్యత్ లో ఏ అధికారి కూడా చట్టం కోసం,దేశ రక్షణ కోసం ప్రాణాలకు తెగించి పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండరు అనేది గుర్తించాలి.ఎలాంటి హోదా లేకపోయినా వారికి ఎలాంటి ప్రమాదం లేకపోయినప్పటికి అనర్హులకు కాంగ్రెస్ ప్రభుత్వం సెక్యూరిటీ ఇస్తున్న విషయం సమాజానికి తెలుసు. దేశం కోసం ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడిన అధికారుల సెక్యూరిటీ తొలగించి చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడే వారికి సెక్యూరిటీ ఇవ్వడం సరైనదేనా అని ఎమ్మార్పీఎస్ ప్రశ్నిస్తుంది. భారత రాజ్యాంగం ఇచ్చిన ఆర్టికల్ 19 ప్రకారం ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కు అందరికీ ఉంది ఆ హక్కు ప్రకారమే ప్రవీణ్ కుమార్ ప్రతిపక్ష పార్టీ, భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హోదాలో ఉండి ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రశ్నిస్తున్నారు. ఆ కారణంగానే సెక్యూరిటీని తొలగించాలని చూడడం ప్రజాస్వామిక స్ఫూర్తికి పూర్తి విరుద్ధమైన చర్య. రాజకీయ నాయకులకు ఇచ్చే సెక్యూరిటీ మరియు ప్రాణాలను లెక్కచేయకుండా దేశ రక్షణ కోసం,రాజ్యాంగ రక్షణ కోసం కుటుంబాలను వదిలేసి పోరాడి,అవార్డులు పొందిన అధికారులకు ఇచ్చే రక్షణ లేదా సెక్యూరిటీ ఒక్కటి ఎలా అవుతుందని ఎమ్మార్పీఎస్ ప్రభుత్వాన్ని నిలదీస్తుంది.ప్రవీణ్ కుమార్ ఎస్సీ,మాదిగ కులంలో పుట్టి ఉన్నత చదువులు చదివి ఐపిఎస్ ఉద్యోగం సాధించి,26 ఏండ్లు దేశ సేవ చేయడం తప్పా రాజకీయాల్లో చేరి ప్రభుత్వాలను ప్రశ్నించడం తప్పా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారే సమాధానం చెప్పాలి, అనంతరం ప్రజా పాలన ప్రభుత్వ సమాధానం చెప్పలేని ఎడల జిల్లా వ్యాప్తంగా రాస్తారోకలు ధర్నాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు,ప్రభుత్వం డా.ప్రవీణ్ కుమార్ ఐపిఎస్ సెక్యూరిటి మరియు బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని తొలగించే నిర్ణయాన్ని విరమించుకోవాలని స్వేరో ఆర్ ఎస్ పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూడా పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు,ఒక వేళ ప్రభుత్వం సెక్యూరిటీని తొలగిస్తే ప్రవీణ్ కుమార్ ప్రాణానికి మరియు కుటుంబ



సభ్యుల ప్రాణాలకు హాని ఉందని స్వేరో తరఫున వివరిస్తున్నాం.ప్రవీణ్ కుమార్ కి లేదా కుటుంబ సభ్యులకు ఏ హాని జరిగినా ముఖ్యమంత్రిగా తమరు మరియు తమ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని స్వేరో ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రాజకీయ కుట్రలో భాగంగా ప్రవీణ్ కుమార్ సెక్యూరిటీని తొలగిస్తే భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా వ్యాప్తంగా ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో. డైరెక్టర్ అశ్విన్ కుమార్. పరిమళ ప్రకాష్ కన్వీనర్. కాటం విష్ణు తేజ కన్వీనర్. కేతపాగ మధు కన్వీనర్. కలర్ మహేష్ కన్వీనర్. ఎల్ల పోగు విష్ణువర్ధన్ కన్వీనర్. తోలు రామకృష్ణ కన్వీనర్. ఎల్ల పోగు చింటూ కన్వీనర్. తదితరులు పాల్గొన్నారు.

## రెండు నెలల్లో ప్రాజెక్టుల భూసేకరణ పూర్తి చేయాలి:ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు

గద్వాల జూలై 01(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు అధికారులను ఆదేశించారు.సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తి చేసి రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌తో కలిసి నెట్టెంపాడు,గట్టు ఎత్తిపోతల పథకాలు,మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా ప్రాజెక్టులకు సంబంధించి ప్రాథమిక ప్రకటన (ప్రైమరీ డిక్లరేషన్)పూర్తై అవార్డు దశలో ఉన్న భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మండలాల వారీగా,గ్రామాల పరిధిలో చేపట్టాల్సిన భూసేకరణ పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.అందుకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు.భూసేకరణ పురోగతిపై ప్రతి వారం సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని,అధి



కారులు నిర్దేశిత లక్ష్యాలను త్వరితగతిన సాధించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ,రెవెన్యూ, ఇరిగేషన్,సర్వే శాఖల అధికారులు సమన్వయ సమావేశాలు నిర్వహించి భూసేకరణను వేగవంతం చేయాలని సూచించారు.ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రోజువారీ లక్ష్యాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనులు పూర్తి చేయాలన్నారు.అవసరమైతే అదనపు సర్వేయర్లను నియమించి భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు.సమావేశంలో భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ,సర్వే ఏడీ నూకరాజు,ఇరిగేషన్ ఈఈలు సంజీవ్ ప్రసాద్,శ్రీనివాసులు, ఆయా మండలాల తహసీల్దార్లు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల మధ్యన ప్రజా నాయకుడు... మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

కొల్లాపూర్ జూలై 1 ప్రజా జ్యోతి
నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మునిసిపల్ పట్టణ పరిధిలో ఉన్న చౌటబెట్ల కాలనీలో గ్రామ రచ్చ కట్ట దగ్గర గ్రామ ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే.ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచే నాయకత్వమే ప్రజా నాయకుడు ప్రజల సమస్యలే ప్రజా నాయకునికి వెన్నతో పెట్టిన విద్య అయి ఉన్నప్పుడే నాయకత్వం నాయకుడు బలపడుతుంది. అనంతరం గ్రామీణ పెద్దమనుషులతో కలిసి కూర్చొని వారి ఆశలు–ఆకాంక్షలను వినడం వారితో సాదాసీదా మనిషిలా గడపడం ప్రజా నాయకుని లక్ష్యం, ప్రజాసేవ అంటే ప్రజల మధ్యన ఉంటూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ పరిష్కరించడమే ప్రజా నాయకుని నాయకత్వం. గ్రామంలో



కుంటలు బావులు చెరువులు నీళ్లు ఉన్నాయా అని అడిగి తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే అనంతరం పంటలు ఎలా ఉన్నాయి రైతుబంధు వచ్చినదా లేదా అని అడిగి తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఇచ్చిన హామీలు మీకు ఎన్ని పథకాలు లబ్ధి పొందారు అని ప్రజలను అడిగి తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే,ప్రజలకు దూరంగా ఉండే నాయకత్వం కాదు ప్రజలతో కలిసి నడిచే నాయకత్వమే గ్రామానికి అభివృద్ధికి పునాది. అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదు పదవులు ఉంటావి పోతావి కానీ గ్రామాలలో ఫలానా మనిషి మంచి పని చేసిండు అనే పేరు మాత్రం మనకు స్థిర స్థాయిగా ప్రజలలో నిలిచిపోతుంది, రైతులకు రైతు రుణమాఫీ గ్రామాలలో 75% రైతులకు రైతు రుణమాఫీ కాలేదు ఎలక్షన్లో కాంగ్రెస్ ప్రభుత్వము రైతులకు ఇచ్చిన రుణమాఫీ వాగ్దానము ఎక్కడ. రైతులను గంగలో తొక్కేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, మహిళకు 2.500 ఇస్తామన్న ప్రజా పాలన ప్రభుత్వం ఎక్కడ కొల్లాపూర్ నియోజక వర్గంలో ఉన్న గ్రామాలలో ఒక్క గ్రామంలోనైనా ఒక్క మహిళకు 2.500 కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేదని రాష్ట్రం ప్రభుత్వంపై ధ్వజమెత్తారు, రాజకీయ నాయకునికి పదవి అలంకారం కాదు ప్రజల నమ్మకమే పదవికి నిజమైన బలం ప్రజానాయకునీ ఆత్మీయ పలకరింపులో ప్రజల పైన ప్రేమ ఉండాలి. రాజకీయ నాయకునికి రాత్రి పగలు తేడా లేకుండా నిత్యం మదిలో వేసే ప్రతి అడుగులో ప్రజాసేవ నమ్మకము విశ్వాసం సంకల్పంతో ఉంటే ప్రజా నాయకునికి ఫలితం తప్పకుండా ఉంటుంది .

## ఎన్నుమరేషన్ ఫారాలు సమర్పిస్తేనే ఓటరు నమోదు:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల జూలై 01(ప్రజా జ్యోతి ప్రతినిధి):
అర్హులైన ప్రతి ఒక్కరూ ఎన్నుమరేషన్ ఫారాలను పూర్తి చేసి సమర్పిస్తేనే ఎన్నికల ఓటరు జాబితా (ఎలక్టోరల్ రోల్)లో ఓటరుగా నమోదు చేయబడతారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఫారాలను పూరించడంలో బీఎల్ఏలు, వాలంటీర్లు ప్రజలకు సహకరించాలని సూచించారు.బుధవారం గద్వాల మండలంలోని తుర్కోనిపల్లి గ్రామంలోని పోలింగ్ స్టేషన్ నం.272 పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు ఓటర్లను కలిసి వారితో మాట్లాడారు.అర్హులైన వారు తప్పనిసరిగా ఎన్నుమరేషన్ ఫారాలను పూర్తి చేసి సమర్పించాలని కోరారు.ఫారాలను పూరించడంలో





బీఎల్ఏలు,వాలంటీర్లు చొరవ చూపి ప్రజలకు సహకరించాలని సూచించారు.అనంతరం పలువురికి కలెక్టర్ స్వయంగా ఎన్నుమరేషన్ ఫారాలను అందజేశారు.అనంతరం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థుల హాజరు,ఉపాధ్యాయుల వివరాలు,మధ్యాహ్న భోజన పథకం అమలు,పాఠ్యపుస్తకాల పంపిణీ,విద్యార్థుల అభ్యసన స్థాయిపై ఆరాతీశారు. కొంతమంది విద్యార్థులతో బోర్డుపై పాఠ్యాంశాలను రాయించి వారి అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నామని,వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రతిరోజూ పాఠశాలకు హాజరై శ్రద్ధగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో గద్వాల తహసీల్దార్ హరికృష్ణ,సూపర్వైజర్ శ్రీనివాసులు,బీఎల్ఓ లక్ష్మి,జీపీఓ ఆనంద్,బీఎల్ఏలు, తదితరులు పాల్గొన్నారు.

## సంగినేనిపల్లి లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శ్రీకారం.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్. మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో పేద కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేరే దిశగా మరో ముందడుగు పడింది మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో భాగంగా లబ్ధిదారులు మంగలి నిర్మల ఇంటికి బుధవారం రోజు ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ పేదలకు గౌరవప్రదమైన జీవనం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కలను సహకారం చేస్తున్నామని పేర్కొన్నారు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రాజు యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నారెడ్డి వేమన్న రామన్ గౌడ్ వెంకట స్వామి గౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు ముదిరాజ్ శేఖర్ మధు



ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## విశ్రాంత ఉద్యోగుల సంఘంలో డాక్టర్స్ డే

నాగర్ కర్నూల్ : జులై 01 (ప్రజా జ్యోతి)
జాతీయ డాక్టర్స్ డే దినోత్సవ సందర్భంగా జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం రాధాకృష్ణ భవన్లో స్థానిక జిల్లా విశ్రాంత డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ శంకరయ్యలకు జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి శ్రీధర్ అధ్యక్షతన సన్మానం చేశారు.ఈ సందర్భంగా సన్మానగ్రహీతలు ప్రసంగిస్తూ డాక్టర్లు తమవంతు అత్యుత్తమ సేవలు అందిస్తారని,ఎవరికీ కూడా అపాయము ఇబ్బంది కలిగే విధంగా సేవలు చేయరని కాబట్టి డాక్టర్లను సముచిత గౌరవంతో వారి సేవలను ఉపయోగించుకోవాలని,వయసు పైబడినవారు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఇంట్లో వెలుతురు ఉండే లా చూసుకోవాలని,





బాత్రూంతో పాటు తదితర ప్రాంతల్లో సపోర్టింగ్ రాడ్ ఏర్పాటు చేసుకొని నడవాలని జారిపోయే పరిస్థితులు లేకుండా చూసుకోవాలని సకాలంలో మందులువేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు.బెంగాలీ డాక్టర్ రాజకీయవేత్త,బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేసిన బీసీ రాయ్ జ్ఞాపకార్థం 1991 నుంచి ఆయన పుట్టినరోజైన జు జులై 1ని, జాతీయ డాక్టర్ల దినోత్సవంగా జరుపుకుంటున్నా రని,వైద్యులు లాభాపేక్ష లేకుండా వైద్య సేవలను అందించాలన్నారు.తనను సన్మానించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటశెట్టి,కోశాధికారి శ్రీనివాసులు,మండల శాఖ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి.కార్యదర్శి యుగంధర్ రెడ్డి,బొడ్డు పాండు,కోటేశ్వర్,బాలస్వామి,సుదర్శన్ గౌడ్,బాలస్వామి రావు,సింహారెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉపాధి హక్కులకు విఘాతం కలిగించే చట్టాన్ని రద్దు చేయాలి

**- మండల కార్యదర్శి మంద సుచందర్**



**హసన్‌పర్తి, జులై 1(ప్రజాజ్యోతి) :** గ్రామీణ పేదల ఉపాధి హక్కులను దెబ్బతీసే వి.బి.జి రామ్ జి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో హసన్‌పర్తి మండల అభివృద్ధి కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండల కార్యదర్శి మంద సుచందర్ మాట్లాడుతూ, గ్రామీణ పేదలకు చట్టబద్ధంగా లభిస్తున్న ఉపాధి హక్కును కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తోందని ఆరోపించారు. ఉపాధి హామీ పథకానికి కేంద్రం కేటాయించే నిధులను భారీగా తగ్గించి, ఆ భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయమన్నారు. వ్యవసాయ పనుల సీజన్‌లో ఉపాధి పనులను నిలిపివేయడం, కనీస వేతనాలపై స్పష్టత లేకపోవడం, కార్మికులపై అనవసర ఆంక్షలు విధించడం వల్ల గ్రామీణ పేదల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే వి.బి.జి రామ్ జి చట్టాన్ని ఉపసంహరించుకుని, కార్మికులకు అనుకూలమైన ఉపాధి హామీ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జనగాం శీను, సమ్మక్క, పల్లె చందన, పద్మ, అశ్విని, రజిత, సుకన్య, కిషన్, సదానందంతో పాటు ప్రజాసంఘాల నాయకులు వేలు సుమన్, పల్లె ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పులిగుజ్జ రామస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించిన గ్రామ సర్పంచ్

**షీలా హేమలత రత్నకర్ రెడ్డి**



**రాయపర్తి జూలై 1 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం శివరామపురం గ్రామములో బుధవారం పులు గుజ్జ సరోజన భర్త పులి గుజ్జ రామస్వామి అనారోగ్య కారణాలవల్ల మరణించినాడు. వారి కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ షీలా హేమలత రత్నాకర్ రెడ్డి పరామర్శించి 50 కేజీల బియ్యం మరియు ఆర్థిక సహాయం అందజేసినారు. ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ భూక్య లక్ష్మణ్ వార్డు మెంబర్లు చెడుపాకలత చెడుపాక అనిత మరియు భరత్ కుమార్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయతోజు ఉపేంద్ర చారి ప్రధాన కార్యదర్శిలు నాగపురి శ్రీనివాస్ గౌడ్ చెడుపాక యాకయ్య మేస్త్రి పసునూరి ప్రభాకర్ రెడ్డి రావు రాజిరెడ్డి సారబుడ్ల వెంకట్ రెడ్డి చెడుపాక చక్రపాణి నాగపురి బిక్షపతి పంగ సమ్మయ్య పంగా రవి పోచంపల్లి సోమయ్య రెడ్డి బోయిన కొండయ్య రెడ్డి బోయిన సోమల్లు మోకాటి బిక్షపతి కల్దారి శ్రీనివాస గౌడ్ కుక్కల సోమయ్య కొత్త సోమిరెడ్డి కాయతోదు శ్రీనివాస్ మడి పెల్లి అక్షయ్ బాదావత్ అనిల్ తేజావత్ సోమన్న భూక్య వీరన్న మరియు పులి గుజ్జ రామస్వామి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా ఓబీసీ అబ్జర్వర్‌గా బొమ్మగాని విక్రమ్ గౌడ్



**కొడకండ్ల, జూలై 01 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా ఓబీసీ అబ్జర్వర్‌గా బొమ్మగాని విక్రమ్ గౌడ్ నియామకం అయ్యారు. కొడకండ్ల మండలం రామవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొమ్మగాని విక్రమ్ గౌడ్‌ను రాష్ట్ర ఓబిసి డిపార్ట్‌మెంట్ వరంగల్ జిల్లా అబ్జర్వర్‌గా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్యే వీరవత్రి శంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఓబిసి డిపార్ట్‌మెంట్ చైర్మన్, ఎమ్మెల్యే వీరవల్లి శంకర్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝూన్సీ రెడ్డి, రాష్ట్ర ఓబిసి డిపార్ట్‌మెంట్ కన్వీనర్ జూలూరి ధనలక్ష్మి, రాష్ట్ర కన్వీనర్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షురాలు ధనవంతి లక్ష్మీనారాయణ నాయక్ లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను పార్టీ ఆశయాలకు అనుగుణంగా నిబద్ధతతో నిర్వహిస్తానని, వరంగల్ జిల్లాలో ఓబిసి వర్గాలను కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు మరింత చేరువ చేస్తూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని విక్రమ్ గౌడ్ పేర్కొన్నారు. విక్రమ్ గౌడ్ నియామకంపై రామవరం గ్రామంతో పాటు కొడకండ్ల మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ నియామకం యువ నాయకత్వానికి పార్టీ ఇస్తున్న ప్రాధాన్యానికి నిదర్శనమని ప్రముఖ బీసీ నాయకులు పులి గణేష్ పేర్కొన్నారు.

# వర్షాకాలంలో సైతం ఎన్టీఆర్ కాలనీలో నీటి కష్టాలు

- నిరుపయోగంగా ఉన్న చేతిపంపు..
- పైప్ లైన్ లీకేజీలతో త్రాగు నీరు కలుషితం..
- రోగాల బారిన పడుతున్న ప్రజలు..
- అధికారులు స్పందించి వెంటనే చేతిపంపును వినియోగంలోకి తీసుకురావాలి..
- అధికారులకు గ్రామస్తుల విన్నపం..



**మంగపేట, జులై 01 (ప్రజా జ్యోతి) :** వర్షాకాలంలో సైతం పలు గ్రామాల్లో త్రాగునీటి సమస్య వెంటాడుతూనే ఉంది. వర్షాకాలం సమీపిస్తున్న వేళ ప్రజలకు నల్లాల ద్వారా కలుషితం అవుతున్న త్రాగునీరుతో ప్రజలకు రోగాలు ప్రబలే అవకాశం ఉంది. అధికారుల నిర్లక్ష్యంతో ఉన్న ఒక్క చేతి పంపు మరమ్మత్తులకు నోచుకోక మూలన పడింది. దీంతో నీటి కష్టాలు మొదలయ్యాయి. ములుగు జిల్లా మంగపేట మండలం నర్సింహాసాగర్ గ్రామ పంచాయతీలోని ఎన్టీఆర్ కాలనీలో గత సంవత్సర కాలం గడిచినా చేతిపంపు మరమ్మత్తులకునోచుకోవడం లేదు. త్రాగునీటి సమస్యతో ప్రజలు అల్లాడుతున్నారు. గతంలో గ్రామస్తుల దాహాన్ని తీర్చేందుకు గ్రామీణ ప్రాంతాల్లో నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో చేతిపంపు ఏర్పాటు చేశారు. చేతి పంపుల ద్వారా ప్రజలకు కొంతవరకు నీటి సమస్య తీరేది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సింహాసాగర్ గ్రామపంచాయతీలోని ఎన్టీఆర్ కాలనీలో(ఐబి క్వార్టర్స్ పక్కన)మంచి నీళ్లు కావాలంటే చేతి పంపు ఆసరాగా ఉండేది. ఆ చేతి పంపు సంవత్సరకాలంగా పనిచేయట్లేదని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎన్టీఆర్ కాలనీకి నల్లాల ద్వారా వచ్చే నీరు లీకేజీ వల్ల కలుషితం అవుతూ రోగాల భారిన పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. ఇకనైనా రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు స్పందించి వెంటనే ఎన్టీఆర్ కాలనీలోని చేతి పంపుకు మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# విద్యతోనే మంచి భవిష్యత్

- విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలను మెరుగుపరచాలి
- పాఠశాల పరిసరాల్లో పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలి
- టాయిలెట్లు, తాగునీటి సౌకర్యాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలి
- మధ్యాహ్న భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





**రఘునాథపల్లి, జులై 1 (ప్రజాజ్యోతి) :** విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యా ప్రమాణాల పెంపుతో పాటు పరిశుభ్రమైన పాఠశాల వాతావరణం, క్రీడా సదుపాయాలు, ప్రయోగశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. బుధవారం, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని కేజీబీవీ పాఠశాలను, అలాగే ఖిలాషాపూర్ గల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాసందర్శించారు. ఈ సందర్భంగా అన్ అకాడమీ తరగతులను ప్రారంభించి, విద్యార్థులకు గణితంకి సంబంధించిన కొన్ని లెక్కలని కలెక్టర్ స్వయంగా సులభమైన పద్ధతిలో నేర్పించారు. విద్యార్థులు బాగా చదివి కేరిర్‌లో బాగా సెటిల్ అవ్వాలని, తల్లిదండ్రులకి మంచి పేరు తేవాలన్నారు. విద్య తోనే జీవితంలో ఉన్నతమైన స్థానాలకు వెళ్లేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. పిల్లలు బాగా చదివి మంచి ఉద్యోగంలో స్థిర పడినప్పుడే. తల్లిదండ్రులకు ఏ కష్టం లేకుండా చూసుకోవచ్చన్నారు. అనంతరం పాఠశాల పరిసరాలను, వివిధ గదులను పరిశీలించారు. వర్షాకాలం నేపథ్యంలో పాఠశాలలు అన్నీ పరిశుభ్రంగా ఉండాలని, పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తీసేస్తూ ఉండాలన్నారు. తరగతి గదులను సందర్శించి, విద్యార్థుల పఠన సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులు పాఠ్యాంశాలను ఎంతవరకు అర్థం చేసుకుంటున్నారో, చదివే నైపుణ్యాలు ఎలా ఉన్నాయో తెలుసుకుంటూ ఉపాధ్యాయులతో మాట్లాడారు. ప్రతి విద్యార్థి ప్రాథమిక అభ్యాస నైపుణ్యాలను మెరుగుపరిచే దిశగా కృషి చేయాలని సూచించారు. అదే విధంగా ఈ అన్ అకాడమీ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, పాఠాలను శ్రద్ధగా వినాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ఆవరణ, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలను పర్యవేక్షించి, పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. పాఠశాల పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని, ఆవరణను పూర్తిగా శుభ్రపరచాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించిన కలెక్టర్ వంటశాల నిర్వహణ, ఆహార నాణ్యత, పరిశుభ్రతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశుభ్రమైన, సురక్షితమైన వంట విధానాలను పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్, గణిత శాస్త్ర ప్రయోగశాల, సైన్స్ ల్యాబ్ లను పరిశీలించారు. ప్రతి గది, ప్రతి విభాగం శుభ్రంగా, క్రమబద్ధంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, శాస్త్రీయ పరిశోధనలలో సమానంగా రాణించే వాతావరణం కల్పించాలన్నారు.

## మట్టి మాఫియాకు బలైన సునీల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది





**నర్సంపేట జూలై 1 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట పట్టణంలోని అమరవీల స్థూపం వద్ద అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల మట్టి మాఫియాకు బలి అయిన సొల్లేటి సునీల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ. మట్టి మాఫియా,పోలీస్ మాఫియా హద్దులు మారింది... నర్సంపేట నియోజకవర్గం లా అండ్ ఆర్డర్ పూర్తిగాతప్పింది. అవినీతి అరాచకాలకు మట్టి దందా మొరం దందా కేరాఫ్ అడ్రస్ నర్సంపేట నియోజకవర్గం దీనిపై పలు మార్లు జిల్లా కలెక్టర్, మరియు అన్ని సంబంధిత శాఖలుకు పలుమార్లు ఫిర్యాదు చేయడం జరిగింది. సునీల్ హత్యకు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి బాధ్యత వహించాలి.

1 కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి. సునీల్ మరణం ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ చేసిన హత్యే

నెక్కొండ మండలంలో గ్రీన్ఫీల్డ్ హైవే 10 కిలోమీటర్లు వస్తుంది 300 క్యూబిక్ మీటర్ అనుమతులు తీసుకున్నారు.

10 కిలోమీటర్లకు ఎన్ని క్యూబిక్ మీటర్ మట్టి అవసరం అవగాహన ఉందా తప్పుడు అనుమతులతో అనుమతులతో ప్రభుత్వ ప్రధానకు గండి కొడుతున్నారు. ఎమ్మెల్యే, ఆదేశాలతో పూర్తిగా దగ్గరుండి పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు వాటాలు ఉన్నాయి. ఇప్పటివరకు సునీల్ మరణం పై స్పందించనీ స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి సిగ్గనిపిస్తలేదా. టిప్పర్ తో గుద్ది చంపిన వాడిపై చర్యలు తీసుకోకుండా న్యాయం కోసం నిరసన తెలియజేస్తుంటే చనిపోయిన సునీల్ కుటుంబ సభ్యుల పై పోలీస్ లు లాఠీ ఛార్జ్ చేయడం సిగ్గు మాలిన చర్య ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాలతో పోలీస్ అధికారులు లాఠీ ఛార్జ్ చేశారు.

బిఆర్ఎస్ పార్టీ నాయకున్ని టిప్పర్‌తో గుద్ది చంపి మళ్లీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పైన తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారు. దొంతి మాధవరెడ్డి ప్రైవేట్ సైన్యం ల వ్యవహరిస్తున్న పోలీస్ సైనికులారా ఖబర్దార్.. నర్సంపేట నియోజకవర్గంలో తప్పుడు కేసు నమోదు చేస్తున్న పోలీస్ అధికారుల జాగ్రత్త త్వరలోనే వరంగల్ సిపి గారిని కలిసి నర్సంపేట నియోజకవర్గంలో తప్పుడు కేసు నమోదు చేస్తున్న పోలీస్ అధికారులపై చేస్తాం,నర్సంపేట నియోజకవర్గంలో సామాన్య ప్రజలకు రక్షణ లేదు. 30 ఏండ్లుగా అంతమైనటువంటి రౌడీ సంస్కృతి & అరాచకాలు మళ్లీ మొదలయ్యాయి. రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే,పెట్టిన ప్రతి అక్రమ కేసుకు ప్రతి ఒక్క అధికారికి వడ్డీతో సహా చెల్లిస్తా. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్,మాజీ జడ్పీ వైస్ చైర్మన్, నియోజక వర్గం కోఆర్డినేటర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ లు,ఖనిజాబివృద్ధి మాజీ డైరెక్టర్, నియోజకవర్గ సీనియర్ నాయకులు, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు నెక్కొండ పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియాలో పాల్గొనాలి

**ఎస్ఐఆర్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఇంటింటికీ ఎన్యూమరేషన్ ఫారముల పంపిణీ**





**రాయపర్తి జూలై 1 ప్రజా జ్యోతి :** అర్హత కలిగిన ప్రతి ఓటర్ ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొని ఓటును నమోదు చేసుకోవాలని బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు తెలిపారు. బుధవారం రాయపర్తి మండల కేంద్రంలో ఇంటింటికి బిఎల్వోలతో కలిసి తిరిగి వారముల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా బిఎల్ఓతో కలిసి గ్రామములోని వార్డులలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లకు ఏన్యుమరేషన్ ఫారములను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకొని, అవసరమైన పత్రాలతో ఎన్యూమరేషన్ ఫార్మును పూర్తి చేసి బిఎల్ఓలకు అందించాలని మీ ఓటు మీ హక్కు అని నాయకులు విజ్ఞప్తి చేశారు.

## రాయపర్తిలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

**రోగులకు పండ్ల పంపిణీ**





**రాయపర్తి జూలై 1 ప్రజా జ్యోతి :** నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ వర్ధన్నపేట వారి ఆధ్వర్యంలో డాక్టర్స్‌ని ఘనంగా సన్మానించడం జరిగింది. మరియు ఆస్పత్రిలో పేషెంట్స్ కి పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ ఆఫ్ వర్ధన్నపేట ఫాస్ట్ డిసిఎస్ కొమురవెల్లి లింగమూర్తి, ఫాస్ట్ డిసిటీ సరికొండ కృష్ణారెడ్డి, పాస్ట్ ప్రెసిడెంట్స్ జిల్లా సుభాష్ రెడ్డి, రావుల అనిల్ కుమార్, బుద్ధ సునీల్ కుమార్, క్లబ్ సెక్రటరీ కంది ప్రభాకర్, క్లబ్ ట్రెజరర్ ఎండి నయీం, క్లబ్ సభ్యులు పోగులకొండ వేణు పాల్గొనడం జరిగింది.

## టెక్స్‌టైల్ పార్క్ కార్మికులే టార్గెట్..

**సంగెంలో గంజాయి ముఠా గుట్టురట్టు..!**

- చింతలపల్లి రైల్వే గేట్ వద్ద రూ.4.70 లక్షల గంజాయి స్వాధీనం:యూపీ వ్యక్తి అరెస్ట్
- 9.418 కిలోల డ్రై గంజాయి, మొబైల్ స్వాధీనం
- ఎస్సై వంశీకృష్ణడసిబ్బందిని అభినందించిన ఏసీపీ వెంకటేష్ సిఐ రాజగోపాల్



**సంగెం, జూలై 01 (ప్రజా జ్యోతి) :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సంగెం పోలీ సులు నిరంతరం నిఘా ఉం చారు. మంగళవారం రోజున మధ్యాహ్నం సంగెం ఎస్.ఐ. కె. వంశీ కృష్ణ తన సిబ్బందితో కలిసి చింతలపల్లి రైల్వే గేట్ వద్ద వాహనాల తనిఖీలు మరియు పెట్రోలింగ్ నిర్వహిస్తుం డగా భారీగా గంజాయి పట్టుబడింది. రెండు బ్యాగులతో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, అతని వద్ద ఉన్న బ్యాగుల్లో 10 ప్యాకెట్లలో ప్యాక్ చేసిన మొత్తం 9.418 కిలోల డ్రై గం జాయి లభ్యమైంది. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.4,70,900/- ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. నిందితుడి నుంచి గంజాయితో పాటు ఒక శాంసంగ్ మొబైల్ ఫోన్, రూ.530/- నగదును స్వాధీనం చేసుకున్నారు.

**టెక్స్‌టైల్ పార్క్ కార్మికులే లక్ష్యంగా.. :** పోలీసుల విచారణలో నిందితుడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన షోయబ్ ఖాన్ (34) అని తేలింది. వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికులకు అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకోవడానికే ఈ గంజాయిని తీసుకువచ్చినట్లు నిందితుడు అంగీకరించాడు. ఈ మేరకు సంగెం పోలీస్ స్టేషన్ లో చీఖూా చట్టం కింద కేసు (క్రైమ్ నెం.143/2026) నమోదు చేశారు.

**దర్యాప్తు ముమ్మరం-సిబ్బందికి అభినందనలు.. :** ఈ కేసులో పర్వతగిరి సీఐ రాజగోపాల్ దర్యాప్తు అధికారిగా (×అజవర్‌అస్త్రూఫ్‌అఅస్త్ర ాటటఅఎవతీ) బాధ్యతలు చేపట్టారు. ఈ గంజాయి సరఫరా గొలుసు వెనుక ఉన్న మిగతా నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. కాగా, చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని పట్టుకున్న ఎస్ఐ వంశీకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ బాబు, కానిస్టేబుళ్లు శ్రవణ్, నవీన్, పాషా, వీరన్న, రాజులను మామునూరు ఏసీపీ ఎన్. వెంకటేష్ ప్రత్యేకంగా అభినందించారు.

**సమాచారం అందిస్తే వివరాలు గోప్యంగా ఉంచుతాం..** మాదక ద్రవ్యాల రవాణా, విక్రయాల సమాచారం తెలిస్తే ప్రజలు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు తెలియజేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.

# బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తే కఠినచర్యలు చర్యలు తప్పవు

**ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్**








**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా ఎస్పీ కార్యాలయ సమావేశ మందిరంలో సమన్వయ శాఖలతో ఆపరేషన్ ముస్కాన్ - ౩×× సమన్వయ సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లాఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ..బాల్యం ఎంతో అమూల్యమైందని, వారంతా ఈ దేశ భవిష్యత్తు, వారికి ఉన్న వివిధ సమస్యల మూలంగా వారి ఎదుగుదల ను కోల్పోవద్దనే ఉద్దేశ్యం తోనే ఈ ఆపరేషన్ ముస్కాన్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సరైన అతి సున్నితమైన బాల్యానికి,వారి హక్కుల పరిరక్షణకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉన్నదని అన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం అంతా అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలో 80కు పైగా ఉన్న గుత్తికోయ ఆవాస గ్రామాల్లో డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. ఆపరేషన్ ముస్కాన్ - ౩×× భాగంగా స్పెషల్ డ్రైవ్ లో పాల్గొని వారందరినీ ఎప్పటి కప్పుడు ఫాలో అప్ చేస్తూ వారి స్థితిగతుల ఆధారంగా వారికి అవసరమైన సహకారం అందించాలని ఆపరేషన్ ముస్కాన్ జిల్లా ఇంచార్జికి సూచించారు. బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు చర్యలు తప్పవని,జిల్లానుబాలకార్మిక రహితంగా తీర్చిదిద్దడంలో ప్రతీఒక్కరూ తమ వంతు పాత్ర వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన జిల్లా సంక్షేమ అధికారి ఈపి ప్రేమలత మాట్లాడుతూ..ఆపరేషన్ ముస్కాన్ ఉద్దేశ్యాలను, ముందున్న లక్ష్యాలను గూర్చి వివరించారు. ముస్కాన్ విధులకు కేటాయించబడిన సిబ్బంది ఈ జులై 1 నుండి నుండి జులై 31 వరకు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా నెల రోజుల పాటు వివిధ కేటగిరీలకు చెందిన చిన్నారులను ముఖ్యంగా తప్పిపోయిన బాలలు,అక్రమ రవాణాకు గురవుతున్న బాలలు,బాల కార్మికులు,డ్రాప్ అవుట్ అయిన బాలలు, వివిధ వేధింపులకు గురవుతున్న బాలలు సంరక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈరోజు మనం రక్షిస్తున్న చిన్నారులకు మన వల్ల మంచి చక్కని జీవితం ఉంటుందనే భరోసా కలిగేలా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి గా వ్యవహరించిన డిఎస్పీ కిషోర్ మాట్లాడుతూ.. జిల్లాలో ములుగు ఏటూరు నాగారం పోలీస్ సబ్ డివిజన్ల వారీగా ఈ స్పెషల్ డ్రైవ్ ను క్షేత్ర స్థాయిలో అన్ని విభాగాలు ఎంతో సమన్వయంతో నిర్వహించాలని అన్నారు. అనంతరం ఫీల్డ్ లో రెస్క్యూ చేసిన పిల్లలను పనిలో పెట్టు కున్నవారిపై చట్ట పరంగా కేసులు పెట్టాలని అన్నారు. గుత్తికోయ ఆవాస గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి అక్కడ పిల్లలు డ్రాప్‌అవుట్ కాకుండా అందరూ బడికి వెళ్లేలా చూడాలని సూచించారు. అనంతరం జిల్లా కార్మిక అధికారి వినోద మాట్లాడుతూ.. బాలకార్మిక నిషేధం,క్రమబద్ధీకరణ సవరణ చట్టం 2016 ప్రకారం హానికరం కాని,హాని కరం అయిన పనులను గూర్చి వివరించారు. 14 ఏండ్ల లోపు వయస్సున్న పిల్లలు ఏ పని చేయరాదని,14 నుండి 18 ఏళ్ల వయస్సున్న పిల్లలు హానికరమైన పనులు చేయరాదని తెలిపారు. బాల కార్మికులను గుర్తించి నప్పుడు తప్పనిసరిగా సరైన ఆధారాలు సేకరించాలని టీం సభ్యులకు సూచించారు. మైనర్ పిల్లలు ట్రాక్టర్ డ్రైవింగ్ లో ఉండకుండా చూడాలని,అలా ఉంటే వారిని రెస్క్యూ చేయాలని సూచించారు. ఈ సీజన్‌లో ఎక్కువగా డ్రాప్ అవుట్ పిల్లలు ఉండే అవకాశం ఉన్నందున తప్పకుండా వారిని తిరిగి తప్పకుండా స్కూల్స్‌లలో చేర్పించాలని సూచించారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి జే.ఓంకార్ మాట్లాడుతూ..జిల్లాలో ఆపరేషన్ స్మైల్ - XI & ఆపరేషన్ స్మైల్ - XII లలో భాగంగా పోలీస్,కార్మికశాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఢ చైల్డ్ హెల్ప్ లైన్ విభాగాల సిబ్బంది క్షేత్ర స్థాయిలో నిర్వహించిన రెస్క్యూల వివరాలను వివరించారు. జిల్లాలో బాలల కార్మికులు ఎక్కువగా ఉండే అవకాశమున్న హాట్ స్పాట్ లను వివరించారు. ముఖ్యంగా ఆపరేషన్ ముస్కాన్ - XII లో భాగంగా మండలాల వారీగా కెటాయించిన ఆపరేషన్ ముస్కాన్ టీంలు క్షేత్ర స్థాయిలో వివిధ రకాల చిన్నారులను రెస్క్యూ చేయడంలో బాలల న్యాయ చట్టంను అనుసరించి తదుపరి ప్రక్రియను ఎలా చేపట్టాలనే విషయాలను వివరించారు. చివరగా డిఎల్ ఎస్ఏ ప్రతినిధి మహేందర్ మాట్లాడుతూ..బాలల హక్కుల ఉల్లంఘన జరుగకుండా బాలల హక్కుల పరిరక్షణకు పాటుపడి అంతాకలిసి ఈ ఆపరేషన్ ముస్కాన్ ఎ XII కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు, ఏటూరునాగారం పోలీస్ సబ్ డివిజన్ల పరిధిలోని పోలీసు సిబ్బంది,ఎస్సైలు ఇమ్మాన్యుయేల్,కాంతారావు,టీమ్ కానిస్టేబుల్స్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం పిఓలు కృష్ణవేణి, హరికృష్ణ,సంజీవ,చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ నరేష్, ఆయా విభాగాల క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఎన్ తిమ్మాపురం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

భువనగిరి,రూరల్ జులై 1(ప్రజాజ్యోతి): భువనగిరి మండలంబిఎన్ తిమ్మాపురం గ్రామ విద్యార్థులు,మరియు జీవనోపాధి కోసం,భువనగిరి వెళ్లే వారి కోసం బస్సు ను ఏర్పాటు చేయాలని కుషాయి గూడ డిపో,మేనేజర్ కి మన గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి,ఆధ్వర్యంలో వినతి పత్రం



అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ డిపో మేనేజర్ తో,మాట్లాడుతూ మా గ్రామ విద్యార్థులు మరియు జీవనోపాధి కోసం వెళ్లేవారు సుమారు 3 కిలోమీటర్లు నడిచి వెళ్లి ప్రయాణం చేస్తున్నారని, బస్సును,ఏర్పాటు చేసినట్లు యితే నడక భారం తప్పు తుందని,అన్నారు.కావున మా గ్రామ విద్యార్థుల కోసం కుషాయిగూడ నుంచి వచ్చే బస్సును ఉదయం, సాయంత్రం వేళల్లో వచ్చే విదంగా ఏర్పాటు చేయాలని కోరారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్,స్పందిస్తూ రూట్ ను పరిశీలించి బస్సు ఏర్పాటు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఉడుత శారదా ఆంజనేయులు, సీనియర్ ఆర్టీసీ డ్రైవర్ మోర బుచ్చి రెడ్డి,మోర నర్సి రెడ్డి, మాజీ పాలసంగం చైర్మన్ మోర రాం రెడ్డి,మాజీ వార్డు సభ్యులు వళ్ళందస్ పరమేష్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు కొనసాగించాలి


### వి.బి. సింగ్ రామ్ బిల్లును రద్దు చేయాలి

గరిడేపల్లి,జూలై 01(ప్రజా జ్యోతి): ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేసి గ్రామీణ పేదలకు నిరంతర ఉపాధి కల్పించాలని,ప్రతిపాదిత వి.బి.సింగ్ రామ్ బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ,వ్యవసాయ కార్మిక సంఘం,రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం గరిడేపల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు ఎస్కే యాకూబ్,వ్యవసాయ కార్మిక



సంఘం నాయకుడు దోసపాటి భిక్షం మాట్లాడుతూ, గ్రామీణ పేదలకు జీవనాధారంగా నిలిచిన ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం క్రమంగా నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు.నిధుల ను తగ్గిస్తూ ఉపాధి అవకాశాలను కుదిస్తూ పథకాన్ని బలహీనపరచే ప్రయత్నం జరుగుతోందని విమ ర్శించారు.వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు చిన్న,సన్నకారు రైతులు తమ భూములను అభివృద్ధి చేసుకునేందుకు ఉపాధి హామీ పనులు ఎంతో ఉపయోగ పడ్డాయ ని,అలాంటి పనులను తగ్గించడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. కార్పొరేట్ ప్రయోజనాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చా రు.ప్రభుత్వం వెంటనే ఉపాధి హామీ పనులను కొనసాగించి, వి.బి.సింగ్ రామ్ బిల్లును ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మండల కమిటీ సభ్యులు సుధాకర్,రైతు సంఘం నాయకులు పందిరి వీరారెడ్డి, నాగులు,మీరా,చమల్ల శ్రీకాంత్, సైదులు,జి.కుమారి,ఎస్కే అహ్మద్, బి.భద్రమ్మ,సుజాత,రాఘవరెడ్డి, ఎల్.సంతోష్,సీహెచ్.విజయ్, రామ్‌చరణ్, జిలకర సైదులు, పెంటయ్య,బేగం,రాంబాబు, రజియా బేగం తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహ సిల్దార్ వేణుగోపాలరావు



నార్కట్ పల్లి, జూలై 1 ( ప్రజా జ్యోతి): నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలంలో మంగళవారం సాయంత్రం నూతన తహసిల్దార్ వేణుగోపాల రావు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన లక్కరాజు వెంకటేశ్వరరావు రిటైర్మెంట్ కావడంతో బదిలీపై వెళ్లారు.

## రైతులకు సరిపడా విత్తనాలు యూరియాను అందజేయాలి

నార్కట్ పల్లి, జూలై 1 ( ప్రజా జ్యోతి ): కొత్తగా తీసుకువచ్చిన విబిజి రాంజీ పథకాన్ని తొలగించి మహాత్మా గాంధీ పథకాన్ని యధావధిగా కొనసాగించాలని,



రైతులకు ఎరువులు విత్తనాలు మరియు యూరియా సరిపడ అంద చేయాలని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే యూరియా యాప్ ను రద్దు చేయాలని రైతు సంఘం సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి బయన్న, చెరుకు పెద్దులు, ఎస్ ఆర్ వెంకటేశ్వర్లు, దండు నాగరాజు, వడ్డేపల్లి ఎల్లేష్, వెంకన్న, లింగస్వామి పాల్గొన్నారు.

## వీబీజీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలని నిరసన

నాంపల్లి,జులై,01(ప్రజా జ్యోతి): వీబీజీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కత్తుల లింగస్వామి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం సీఐటీయూ కేంద్ర కమిటీ పిలుపుమేరకు దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా నాంపల్లి మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గతంలో కేంద్ర ప్రభుత్వం 90% నిధులు, రాష్ట్ర ప్రభుత్వం 10% నిధులు ఇచ్చేవారని, నేడు బిజెపి ప్రభుత్వం కొత్త చట్టాన్ని తీసుకొచ్చి కేంద్ర ప్రభుత్వం 60% మాత్రమే నిదులిస్తా మని, 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని నిర్ణయం చేసిందని, పని



దినాలను 125 రోజులకు పెంచినట్లే పెంచి వ్యవసాయ సీజన్ లో 60 రోజుల పనిని బంద్ చేస్తామని పేర్కొందని తెలిపారు. ఇది రాజ్యాంగబద్ధ హక్కును హరించడమే. పని కల్పించే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకోవాలని చూస్తున్నదన్నారు.ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం స్పందించి వీబీజీ రామ్ జీ చట్టాన్ని రద్దు చేసి, మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగాలని, లేనియెడల కార్మిక పోరాటాలను ఉదృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్. కే రామకృష్ణ శర్మ కు మెమోరాండం అందజేశారు.ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షులు కొమ్ము లక్ష్మయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు అందుగుల రాములు, సిఐటియు మండల కో కన్వీనర్ రేవెల్లి యాదయ్య, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు కొమ్ము ముఖేష్, వంగూరి యాదయ్య, పల్లేటి వెంకటయ్య, మరియమ్మ, రాములమ్మ, రాజు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలి

### బుక్స్, యూనిఫాంల పేరుతో ప్రైవేట్ పాఠశాలల దోపిడీ

### ఎంఈఓకు బీజేపీ వినతి

కోదాడ టౌన్,జూలై 01(ప్రజా జ్యోతి): కోదాడ మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఇష్టాను




సారంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ ఆర్థిక భారం మోపుతున్నాయని, దీనిని వెంటనే అరికట్టాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కోదాడ మండల విద్యాశాఖ అధికారి ని కలిసి బీజేపీ కోదాడ మండల అధ్యక్షుడు గాదరి పుల్లారావు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెబోయిన వెంకటేష్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యుడు భూమా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చి తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్మిషన్, ట్యూషన్ ఫీజులతో పాటు పుస్తకాలు, యూనిఫాంలు, రవాణా పేర్లతో భారీగా వసూలు చేస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాల నడుము విరుస్తున్నారని మండిపడ్డారు. బయట మార్కెట్లో తక్కువ ధరకు లభించే పుస్తకాలు, యూనిఫాంలను తమ పాఠశాలల్లోనే కొనాలని ఒత్తిడి చేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రతి ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల వివరాలను పారదర్శకంగా బోర్డులపై ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు బ్రహ్మానంద రెడ్డి, నాగరాజు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## 34వ వార్డులో ఎర్రకుంట వాగు పనుల పరిశీలన

### ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు

కోదాడ టౌన్, జూలై 01(ప్రజా జ్యోతి): వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో పట్టణ ప్రజలకు





వరద నీటి వల్ల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాలువల పూడికతీత పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమా వెంకటరత్నం బాబు ఆదేశించారు. బుధవారం పట్టణంలోని 34వ వార్డు పరిధిలో గల ఎర్రకుంట వాగు కాలువ పూడికతీత పనులను మున్సిపల్ కమిషనర్ రమాదేవి, స్థానిక కౌన్సిలర్ గంధం బాలేంద్ర,పాండులతో కలిసి ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ వర్షాలు పడినప్పుడు వరద నీరు సాఫీగా సాగిపోయేలా ముందస్తుగా ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. కాలువల్లో ఎక్కడా వ్యర్థాలు పేరుకుపోకుండా, నీరు నిలవకుండా పకడ్బందీగా పనులు జరగాలన్నారు. కాంట్రాక్టర్లు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

### డాక్టర్లను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఆర్ఎం సంకల్ప్ విద్యార్థులు

కోదాడ టౌన్ ,జూలై 01 (ప్రజా జ్యోతి): జాతీయ డాక్టర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని కోదాడ పట్టణంలోని ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు ను బుధవారం స్థానిక ఎస్ఆర్ఎం సంకల్ప్ విద్యార్థులు మర్యాద





పూర్వకంగా కలుసుకున్నారు. పట్టణంలోని వారి ఆసుపత్రికి వెళ్లిన విద్యార్థులు, ఉపాధ్యాయులు డాక్టర్లకు పుష్పగుచ్ఛం అందించి డాక్టర్స్ డే దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జాస్తి సుబ్బారావు విద్యార్థులతో ముచ్చటించారు. సమాజంలో వైద్య వృత్తికి ఉన్న ప్రాధాన్యతను, ప్రజలకు అందించే సేవల గురించి వారికి వివరించారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలని, చిన్నతనం నుంచే మంచి లక్ష్యాలను ఏర్పరచుకోవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, భవిష్యత్తులో దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి: సీఐటీయూ

మల్లేపల్లి, జూలై 1(ప్రజాజ్యోతి): విబి జిరాంజీ పథకాన్ని రద్దు చేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా



కొనసాగించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు లకపాక రాజు, జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య డిమాండ్ చేశారు.మల్లెపల్లి పట్టణంలో హమాలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలతో నిర్వహించిన ప్రదర్శనలో వారు మాట్లాడుతూ, 2005లో వామపక్షాల ప్రోత్సాహంతో యూపీఏ-1 ప్రభుత్వ హయాంలో అమలులోకి వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గత 20 ఏళ్లుగా బడుగు, బలహీన వర్గాలకు, గ్రామీణ పేదలకు ఎంతో ఆసరాగా నిలిచిందన్నారు.అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నాయని వారు ఆరోపించారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి అధిక శాతం నిధులు కేటాయించేదని, ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు, ఇతర రాష్ట్రాల మధ్య నిధుల కేటాయింపులో వివక్ష చూపుతూ 60:40 నిష్పత్తి అమలు చేస్తోందని విమర్శించారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ అంశంపై సమర్థవంతంగా స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వారు అన్నారు. గ్రామీణ పేదలకు జీవనాధారంగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలని, లేకపోతే ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఓ. యాదగిరి, రామవత్ జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు సన్మానం

నార్కట్ పల్లి, జులై 1 ( ప్రజా జ్యోతి ): డాక్టర్స్ డే సందర్భంగా మాండ్ర గ్రామానికి చెందిన ఉత్తరా పల్లి నరసింహాచార్యులు (



ఆంజనేయ స్వామి దేవస్థానం అర్చకులు ) మండల కేంద్రంలోని డాక్టర్లు" మార్క నారాయణ, వనం యాదగిరి, పాల్వాయి ప్రసాద్, సామల చంద్రమౌళి, గర్దాస్ వెంకటేశ్వర్లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలుపుతూ.. వారిని శాలువాలతో సన్మానించి, వైద్యో నారాయణ హరి వైద్యులు భగవంతునితో సమానమని , వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మిరియాల నాగేష్, రామోజు నాగ చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు పట్టం కట్టిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కొండమల్లేపల్లి, జూలై 1(ప్రజాజ్యోతి): విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించి ఉన్నత లక్ష్యాల వైపు నడిపించాలనే సంకల్పంతో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మల్లేపల్లి శాఖ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లిలోని రెయిన్‌బో ఎక్సలెన్స్ స్కూల్లో బుధవారం విద్యార్థుల ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యా రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికేట్స్ ఆఫ్ ఎక్సలెన్స్ అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ వారికి శుభాకాంక్షలు దేశ నిర్మాతలని పేర్కొంటూ, ఉన్నత




తెలిపారు.ఈ సందర్భంగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మల్లేపల్లి శాఖ మేనేజర్ మాట్లాడుతూ, విద్యార్థుల విజయంలో కృషి, క్రమశిక్షణ, పట్టుదల కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి లక్ష్యాలను నిర్దేశించుకుని మరిన్ని విజయాలు సాధించి కుటుంబానికి, సమాజానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

విద్యా రంగ అభివృద్ధి, యువత ప్రోత్సాహం, సామాజిక బాధ్యతల నిర్వహణలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను గుర్తించి సత్కరించిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మల్లేపల్లి శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, మరింత మెరుగైన విజయాలు సాధించేందుకు ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మల్లేపల్లి శాఖ అధికారులు, బ్యాంకు సిబ్బంది, పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం పాల్గొన్న అందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేశారు.

### 'కళ్యాణ మస్తు' పథకం

## కింద రూ.11,016 ఆర్థిక సాయం అందజేత



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 1:** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ దోసపల్లి గ్రామ సర్పంచ్ దత్తు బిరధర్ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. గ్రామంలోని ప్రతి ఆడపడుచు వివాహానికి 'కళ్యాణ మస్తు' పథకం ద్వారా రూ.11,016 ఆర్థిక బహుమతి అందజేస్తామని ఇచ్చిన హామీ మేరకు తాజాగా మరో కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. దోసపల్లి గ్రామానికి చెందిన అశ్విని వివాహం జూకల్ గ్రామానికి చెందిన రాజశేఖర్‌తో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వధువు తల్లిదండ్రులు సేరి తేజమ్మ, సిద్ధిరాంలకు సర్పంచ్ దత్తు బిరధర్ రూ.11,016 నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిజాయితీగా అమలు చేస్తున్న సర్పంచ్ దత్తు బిరధర్‌ను అభినందించారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. సర్పంచ్ దత్తు బిరధర్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు దోసపల్లి గ్రామంలో జరిగిన నలుగురు ఆడపడుచుల వివాహాలకు 'కళ్యాణ మస్తు' పథకం కింద ఒక్కొక్కరికి రూ.11,016 చొప్పున ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ వేదమే లక్ష్యం..!

● దత్తగిరి పీఠాధిపతి అవధూతగిరి మహారాజ్
● నూతన విద్యార్థులకు లింగదీక్షలు



**జహీరాబాద్, జూలై 01(ప్రజా జ్యోతి న్యూస్)** భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, సంప్రదాయాల పరిరక్షణే తమ ఆశ్రమం ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా వేద విద్యను ప్రతి ఒక్కరికీ చేరవేయడమే తమ సంకల్పమని సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధి పతి శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ పేర్కొన్నారు. బుధవారం దత్తగిరి మహారాజ్ వేద పాఠశాలలో నూతనంగా ప్రవేశం పొందిన 33 మంది విద్యార్థులకు లింగదీక్షలు నిర్వహించి వేద విద్యను ప్రారంభించారు. సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు యువతలో భారతీయ విలువలు, ధార్మిక చింతనను పెంపొందించేందుకు దత్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆశ్రమ ఉత్తర పీఠాధిపతి, మహామండలేశ్వరు లు సిద్ధేశ్వరానంద గిరిమహారాజ్ ఆధ్వర్యంలో వేద పాఠశాల విజయవంతంగా కొనసాగడం అభినందనీయమన్నారు. వేదాంత జ్ఞానంలో పీహెచ్‌డీ పూర్తి చేసి, అన్ని వర్గాల విద్యార్థు లకు వేద విద్యను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సిద్ధేశ్వరానంద గిరి మహారాజ్ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. అంతకు ముందు ఆశ్రమ ఆవరణలో లక్ష జపయజ్ఞం నిర్వహించి కార్యక్రమాలను ప్రారంభించారు. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రుల రాకతో ఆశ్రమం సందడిగా మారింది. నూతన విద్యార్థుల ప్రవేశ కార్యక్రమంలో రాజయోగ పీఠాధిపతి రాచయ్య స్వామి, నందిని గిరి మాత, ఆనంద గిరి, సిబ్బంది శివశక్తి, అనిత, శ్రీపాద్ స్వామి, చింటూ స్వామి తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

● దిగ్వాల్ పాఠశాలను అభినందించిన స్పెషల్ ఆఫీసర్ సోమేశ్వర రావు







**జహీరాబాద్, జూలై 01(ప్రజా జ్యోతి న్యూస్)** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దిగ్వాల్‌లో ఈ రోజు మండల స్పెషల్ ఆఫీసర్ సోమేశ్వర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు మండల విద్యాధికారి (యంఈఓ), పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ జాకీర్ హుస్సేన్, ఎంపీఇఓ వెంకట రెడ్డి, దిగ్వాల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ పాల్గొన్నారు. తనిఖీ సమయంలో మధ్యాహ్న భోజన కార్యక్రమం, టాయిలెట్లు, పాఠశాల తోట (గార్డెన్), పాఠశాల నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా చర్చించి,వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠశాల వాతావరణం, ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల విద్యా ప్రగతి పై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రతి సంవత్సరం ట్రిపుల్ ఐటీ బాసరలో ఇంజనీ రింగ్ కోర్సుకు విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో గర్వకారణ మని పేర్కొని ప్రధానోపాధ్యా యులు మరియు ఉపాధ్యాయులను అభినందించారు. అలాగే అక్షయపాత్ర ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి, భోజనం రుచిచూసి ప్రశంసలు తెలియజేశారు. అనంతరం దిగ్వాల్‌లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాలను కూడా ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి కిచెన్, టాయిలెట్లు, స్టోర్ గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజనం మంచి నాణ్యతతో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### బాదిత కుటుంబాలకు

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత



**కొండాపూర్ ప్రజాజ్యోతి** సీఎం సహాయ నిధి చెక్కులను బాధిత కుటుంబాలకు మంగళవారం పంపిణీ చేశారు. కొండాపూర్ మండలంలో పలు గ్రామాల చెందిన 7 బాధిత కుటుంబాలకు రూ.5లక్షల75 వేల రూపాయలు విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, ఆత్మ కమిటీ చెర్మన్ ప్రభు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ లు శ్రీకాంత్ రెడ్డి,మాణిక్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదయ్య, మాజీ సర్పంచ్ వెంకటేశం నాయకులు సతీష్, రాజు, జానయ్య, వినీత్ రెడ్డి లు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశశీ పాల్గొన్న

## జహీరాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు

**జహీరాబాద్, జూలై 01(ప్రజా జ్యోతి న్యూస్)** బుధవారం జహీరాబాద్ మండలం కాశంపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో బంటు హరీష్కు సంబంధించిన ఇందిరమ్మ ఇంటి నీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన జహీరాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు పి.నరసింహ రెడ్డి సిడిసి చైర్మన్ మొహమ్మద్ మోబిన్ సిడి సి డైరెక్టర్ మల్లారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ రాములు, టిపిసిసి ఎస్సి సెల్ మాజీ వైస్ చైర్మన్, కే భీమయ్య, గ్రామ సర్పంచ్ బి రవి మాజీ సర్పంచ్ రాజు సీనియర్ నాయకులు కే నర్సింలు మాజీ సర్పంచ్ బి నర్సింహారెడ్డి హిమాం పటేల్ జహీరాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పి.నాగిరెడ్డి గ్రామ నాయకులు కేశవరెడ్డి పాలవూరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం దిడిగి గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకుడు మొగలప్ప కుమారుని వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి నరసింహ రెడ్డి గ్రామ సర్పంచ్ జగదాంబ సోమశేఖర్ గ్రామ అధ్యక్షులు సోమశేఖర్ ఏఎంసి డైరెక్టర్ మల్లారెడ్డి డిప్యూటీ సర్పంచ్ సురేష్ పలువురు గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## డాక్టర్స్ డేను సేవా దినోత్సవంగా మార్చిన లయన్స్ క్లబ్







**అందోలు, (ప్రజాజ్యోతి):** డాక్టర్స్ డే సందర్భంగా జోగిపేట లయన్స్ క్లబ్ సమాజానికి ఉపయోగపడే పలు సేవా కార్యక్రమాలను నిర్వహించి ఆదర్శంగా నిలిచింది. ఒకే రోజు విద్య, వైద్యం, పర్యావరణం, పశుసంవర్ధక రంగాలకు సంబంధించిన కార్యక్రమాలను చేపట్టి సామాజిక సేవ పట్ల తమ నిబద్ధతను చాటుకుంది. క్లబ్ అధ్యక్షులు జీఆర్. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "డాన్ టు డస్క్" కార్యక్రమంలో ఉదయం మార్నింగ్ వాక్‌తో ప్రారంభమైన సేవా కార్యక్రమాలు సాయంత్రం వరకు కొనసాగాయి. డాకూర్ గ్రామంలో పశువైద్య శిబిరం నిర్వహించి పశువులకు చికిత్స అందించగా, గోపాలమిత్ర భవనం వద్ద మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సందేశం ఇచ్చారు. అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు స్లేట్లు, బిస్కెట్లు పంపిణీ చేయడంతో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు డిక్షనరీలను అందజేశారు. జోగిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. అలాగే స్థానిక డీఎన్ రెడ్డి ఆసుపత్రిలో ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించి ప్రజలకు ఆరోగ్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ పిఆర్ఓ డాక్టర్ కే.అనంతరెడ్డి, ఏరియా కోఆర్డినేటర్ ఆకుల రాంబాబు, కోశాధికారి జీ. సంతోష్, సభ్యులు మాణిక్ రెడ్డి, పి. సంతోష్, కొత్త శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, డాకూర్ సర్పంచ్ పి. వసంత్ రెడ్డి, ఉప సర్పంచ్ మురళి, పిఏసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కలా లి రమేష్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, వార్డు మెంబర్లు అనిల్, కార్యదర్శి జనార్దన్ రెడ్డి, పశు వైద్యాధికారి డాక్టర్ విహారిక, గోపాలమిత్ర సూపర్వైజర్ అర్జునయ్య, గోపాలమిత్ర కె ఆర్. ప్రభు, ఎంఈఓ బండి కృష్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ వహీద్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్, మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి, నాయకులు మల్లేశం, పద్మారావు తదితరులు పాల్గొని పాల్గొని సేవా కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## వర్షాకాలంలో ప్రజల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

● డీఎంహెచ్ఓ లలితాదేవి





**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి జూలై 1:** వర్షాకాలంలో ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక అప్రమత్తత అవసరమని, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డా. లలితాదేవి సూచించారు. బుధవారం నారాయణఖేడ్ మున్సిపల్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకుముందు నిజాంపేట్ పీహెచ్‌సీ, మాసన్‌పల్లి సబ్ సెంటర్, కల్హేర్ పీహెచ్‌సీ, సుల్తానాబాద్ సబ్ సెంటర్, సిర్గాపూర్ పీహెచ్‌సీ, తుర్కపల్లి సబ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా కేంద్రాల్లో రికార్డులను పరిశీలించి, సేవల మెరుగుదలకు అవసరమైన సూచనలు చేశారు. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ..ఎన్‌సీడీ, మలేరియా తదితర వ్యాధుల వివరాలను ప్రతిరోజూ నవీకరించాలని, వర్షాకాలంలో అంటువ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, సమయపాలనను తప్పనిసరిగా పాటించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. సమావేశం అనంతరం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఐఓ డా. శశాంక్, డా. నాగనిర్మల, డీటీసీఓ డా. అరుణకుమారి, ఎన్‌సీడీ డా. దీప్తి, ఇన్‌చార్జి డిప్యూటీ డీఎంహెచ్ఓ డీఎంఓ డా. ప్రవీణ్‌కుమార్, మెడికల్ ఆఫీసర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, రిపోర్టింగ్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ఉపాధి చట్టాన్ని దెబ్బతీసే "విబి జీ రామ్ జీ చట్టాన్ని" రద్దు చేయాలి

● ఉపాధి కూలీల జోలికి వస్తే మోడీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు
● రోజుకు రూ.600కూలి రేటు పెంచాలి, 200 పని దినాలు కల్పించాలి
● ఫోటో క్యాప్చర్‌ను రద్దు చేయాలి
● సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు అతిముల మాణిక్





**కొండాపూర్ ప్రజా జ్యోతి**
గతంలో 2005లో జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని వామపక్షాల బలముతో కేంద్ర యూపీఏ ప్రభుత్వం కొన్ని చెరతులతో ఉపాధి చట్టాన్ని తీసుకురావడ జరిగింది అప్పటినుండి ఇప్పటివరకు పేద కూలీలకు గ్రామాలలో ఉపాధి కూలీలకు ఉపయోగపడుతున్నటువంటి పనిని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వము అట్టి పనిని నీరుగార్చే ప్రయత్నం చేస్తా ఉంది కనుక ఉపాధిని గతంలో విధంగానే పాత పద్ధతిలోనే కొనసాగించాలి ప్రతికూలికి 600 రూపాయలు ఇవ్వాలి ప్రతి కుటుంబానికి 200 పని దినాలు కల్పించాలి. పని జరిగిన చోట ప్రమాదవశాత్తు మరణిస్తే పది లక్షల జీవిత బీమా మెడికల్ కిట్లు, పనిముట్లు ఇవ్వాలని అన్నారు. ఉపాధి కూలీల జోలికి వస్తే కేంద్ర ప్రభుత్వం గద్దె దించడం ఖాయమన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబి జి – రామ్ చట్టాన్ని తెచ్చి గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం ఇప్పుడు ఈ చట్టంలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40% ఇవ్వాలని రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపిందన్నారు ఫోటో క్యాప్చర్ చేయడం వల్ల చాలామంది కి రాకపోవడం వల్ల ఉపాధి కూలికి దూరమైపోతున్నారు టు టైమ్స్ ఫోటోలు తీయడం రద్దు చేయాలి పాత పద్ధతిలోనే ఉపాదామని కొనసాగించాలి అలాగే గ్రామ పంచాయతీ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి ఈఎస్ఐ పీఎఫ్ యూనిఫాం ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలి ఆ కుటుంబంలో గవర్నమెంట్ ఉద్యోగం కల్పించారు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి రైతులు పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వాలి స్వామినాథ సిఫారసులను అమలు చేయాలి రైతులకు విత్తనాలు ఎరువులు వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ ధర అందించాలి కార్మికులకు నాలుగు లేబర్ కోళ్లను రద్దు చేయాలి కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే రాజయ్య సిఐటియు మండల నాయకులు బాబురావు కంపెనీల యూనియన్ నాయకులు శ్రీధర్ పరమేష్ వేణు రెడ్డి నాయకులు గోపాల్ మధు వెంకయ్య శారద సుశీల తదితరులు పాల్గొన్నారు.

### హోతి(కె) డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద నీరు,

## కరెంటు సమస్యలతో సతమతమవుతున్న ప్రజలు

● తక్షణమే సమస్యలను పరిష్కారం చేయాలి
● సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్
● సిపిఎం ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద పర్యటన





**జహీరాబాద్, జూలై 01(ప్రజా జ్యోతి న్యూస్)** హోతి(కే) డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని ప్రత్యేకించి నీరు, కరెంటు సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు అధికారులు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్ డిమాండ్ చేశారు. బుధవారం డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద ప్రజల సమస్యలను సిపిఎం ఆధ్వర్యంలో తెలుసు కోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్. మహిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం, అధికారులు అక్కడి ప్రజలకు కనీసం నీటి సదుపాయం, వీధి దీపాల సమస్యలను కూడా పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని, తక్షణమే సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అక్కడ ఉన్న బోర్ లలో నీరు ఉన్నాయని కనీసం మోటార్స్ బిగించాలని, వీధి దీపాలు వేయాలని మున్సిపల్ వారికి అనేక సార్లు విన్నవించినా పరిష్కారం చేయక పోవడం సరైనది కాదని అన్నారు. ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తిరుపతి, ముత్తాబీర్, బక్కన్న, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

### యువకుడి

## అనుమానాస్పద మృతి.. కేసు దర్యాప్తు

**రాయికోడ్ జూలై 1 (ప్రజా జ్యోతి):** రాయికోడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చర్ల రాయిపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి రజిల్ (25)తండ్రి దుర్గయ్య అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం.. యువకుడు తన ఇంట్లో దూలానికి ఉరి వేసుకుని ఉన్నట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. అయితే ఈ మృతిపై తమకు అనుమానం ఉందని పేర్కొంటూ కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తూ,అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నారు. సంఘటన స్థలాన్ని జహీరాబాద్ డీఎస్పీ శ్రీ బి. సైదా, జహీరాబాద్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జక్కుల హనుమంతు, సబ్‌ఇన్‌స్పెక్టర్ చైతన్య కిరణ్ సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. కుటుంబ సభ్యులను, స్థానికులను విచారించి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. మృతికి గల అసలు కారణాలు దర్యాప్తు అనంతరం వెల్లడవుతాయని పోలీసులు తెలిపారు.



# తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పంది రాజు

● పార్టీ నాయకత్వానికి పంది రాజు కృతజ్ఞతలు



**తొగుట,జులై 01 (ప్రజాజ్యోతి):** తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పంది రాజు ఎన్నికయ్యారు. నూతనంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా ఎన్నికైన రాజు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలను అప్పగించిన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని, సహకరించి ప్రోత్సహించిన ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి, మాజీ అధ్యక్షులు శ్రీ అక్కం స్వామి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు. తన పై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా నిబద్ధతతో పని చేస్తానని, మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం కోసం గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు ప్రతి కార్యకర్తను కలుపుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు.

## కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌ను
# సందర్శించిన హుస్నాబాద్ ఏసీపీ


● క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహించాలని పోలీసులకు సూచన



**కొమురవెల్లి జూలై 01 (ప్రజా జ్యోతి):-** హుస్నాబాద్ ఏసీపీ బుధవారం రోజు కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీసు సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కానిస్టేబుళ్లతో ప్రత్యేకంగా ఇంటరాక్ట్ అవుతూ విధుల నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధత ఎంతో ముఖ్యమని సూచించారు. పోలీస్ శాఖలో అమలు చేస్తున్న వివిధ వెర్టికల్స్ గురించి సిబ్బందికి వివరించి, ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా పెట్రోలింగ్ మరియు బీట్ డ్యూటీలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవాభావంతో పని చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఏసీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓలపు గోపయ్య మరణం బాధాకరం

● మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి




**తొగుట, జులై 01 (ప్రజాజ్యోతి):** తొగుట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఓలపు సత్యనారాయణ తండ్రి ఓలపు గోపయ్య (85) మరణం ఎంతో బాధాకరమని బీఆర్ఎస్ తొగుట మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం గోపయ్య కన్నుమూయగా, గ్రామ సర్పంచ్ బండారి కవిత స్వామిగౌడ్ తో కలిసి ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోపయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు డబ్బికారి పెంటోజీ, సింగోజి కృష్ణ, కనకరాజు, సుతారి రాంబాబు తదితరులు పాల్గొని గోపయ్య చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

# పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం సహించేది లేదు



**సిద్ధిపేట , జులై 01,(ప్రజా జ్యోతి ) :** సిద్దిపేట పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా అమలు చేయాలనే ఉద్దేశంతో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ బుధవారం తెల్లవారుజామున 5 గంటలకే ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో శానిటరీ జవాన్లు, పారిశుధ్య కార్మికులు, ఇంటింటి చెత్త సేకరణ వాహనాల డ్రైవర్ల హాజరును పరిశీలించిన కమిషనర్, విధులకు గైర్హాజరైన సిబ్బందిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హాజరు పట్టికలను పరిశీలిస్తూ విధి నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని తెలిపారు .అనంతరం పట్టణంలోని 21, 36, 37, 38, 40, 43 వార్డుల్లో పర్యటించి పారిశుధ్య పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇంటింటి నుంచి వెలువడే చెత్తను తడి, పొడి, హానికర వ్యర్థాలుగా వేర్వేరుగా విభజించి మున్సిపల్ వాహనాలకు అందించే విధానాన్ని పరిశీలించి, ప్రజలు తప్పనిసరిగా చెత్తను వేరు చేసి అందించాలని సూచించారు. రహదారుల ఇరువైపులా పేరుకుపోయిన మట్టిని తొలగించే పనులను పరిశీలిస్తూ, పట్టణ పరిశుభ్రతలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేష్ కమిషనర్ వెంట పాల్గొన్నారు.



## 'సిద్దిపేట సురక్ష నేత్ర'లో భాగంగా
## గంగాధరపల్లి గ్రామంలో 14 సీసీటీవీ కెమెరాల ప్రారంభం

**ములుగు (గంగాధరపల్లి):** గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు సీసీటీవీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని సిద్దిపేట అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కుశాల్కర్ గారు పేర్కొన్నారు. 'సిద్దిపేట సురక్ష నేత్ర' కార్యక్రమంలో భాగంగా ఈరోజు ములుగు మండలం గంగాధరపల్లి గ్రామంలో యూనిక్ బయోటెక్ యాజమాన్యం వారి సహకారం నూతనంగా ఏర్పాటు చేసిన 14 సీసీటీవీ (జజుం) కెమెరాలను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ రూరల్ సీఐ రవిరాజు, ములుగు సబ్ ఇన్‌స్పెక్టర్ రఘుపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ ( అడ్మిన్) కుశాల్కర్ గారు మాట్లాడుతూ.. గ్రామాల్లో భద్రతను పటిష్టం చేయడంలో సాంకేతికత పాత్ర కీలకమన్నారు. సీసీటీవీ కెమెరాల ఏర్పాటు వల్ల దొంగతనాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయవచ్చని, ఏదైనా సంఘటన జరిగినప్పుడు నిందితులను త్వరగా పట్టుకోవడానికి ఇవి పోలీసులకు 'మూడో కన్ను'లా ఉపయోగపడతాయని వివరించారు. గ్రామ సురక్ష కోసం ముందుకొచ్చి సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న గంగాధరపల్లి గ్రామస్తులను, ప్రజాప్రతినిధులను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. గంగాధరపల్లి గ్రామాన్ని స్ఫూర్తిగా తీసుకుని, డివిజన్ పరిధిలోని మిగతా అన్ని గ్రామాలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ తమ గ్రామాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ కాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ సుదర్శన్, స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.





# విబిజి రాంజీ బిల్లును రద్దుచేయాలి

● మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి

● వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తాడూరి రవీందర్



**కొమురవెల్లి, జూలై 01 (ప్రజా జ్యోతి):-** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వి బి జి రాంజీ చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తాడూరి రవీందర్ డిమాండ్ చేశారు. బుధవారం కొమురవెల్లి ఎం పి డి ఓ కార్యాలయంలో ఎం పి ఓ శ్రీనివాస్ వర్మకు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యు పి ఏ ప్రభుత్వం వామపక్షాల పోరాట ఫలితంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేక ప్రజలు పట్టణాలకు వలస వెళ్లకుండా నిరోధించడానికి ఈ పథకం ఎంతో ఉపయోగపడిందని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పాత చట్టాన్ని నిర్వీర్యం చేసి, కొత్తగా వి బి జి రాంజీ చట్టాన్ని తీసుకువచ్చి కూలీల ఉపాధి హక్కును హరిస్తోందని విమర్శించారు. మండలంలోని మర్రిముచ్చల, ఐనాపూర్, రాంసాగర్, కొమురవెల్లి గ్రామాల్లో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, ఏఐకేఎస్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన కార్యక్రమాలు నిర్వహించి గ్రామపంచాయతీ కార్యదర్శులకు మెమొరాండాలు అందజేశారు. ప్రభుత్వం 125 రోజుల పనిదినాలు పెంచామని చెబుతున్నప్పటికీ, ఉపాధి హామీ పథకానికి కేటాయించే నిధులను భారీగా తగ్గించిందని రవీందర్ ఆరోపించారు. గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు కేటాయించేదని, ప్రస్తుతం 60 శాతం మాత్రమే ఇస్తూ మిగిలిన 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెప్పడం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల వద్ద తగిన నిధులు లేని పరిస్థితిలో ఈ పథకం అమలు ఎలా సాధ్యమవుతుందో కేంద్రం చెప్పాలని ప్రశ్నించారు. కొత్త చట్టంలో వ్యవసాయ సీజన్ సమయంలో 60 రోజుల పాటు పనులు నిలిపివేయాలని నిబంధన పెట్టారని, కానీ కనీస వేతనాల అంశాన్ని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ఉదయం, సాయంత్రం పని ప్రదేశంలో ఫోటోలు అప్లోడ్ చేసినప్పుడే వేతనాలు వస్తాయని, లేకపోతే కూలీలకు డబ్బులు అందవని పేర్కొన్నారు. గ్రామపంచాయతీలకు పనుల ఎంపికలో అధికారాలు లేకుండా చేసి, కేంద్ర ప్రభుత్వమే ఎక్కడ, ఎవరికి పనులు ఇవ్వాలో నిర్ణయించే విధానం తీసుకువచ్చిందన్నారు. కూలీల పని హక్కును హరించే ఈ కొత్త చట్టాన్ని వెంటనే రద్దు చేసి, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉల్లంపల్లి సాయిలు, తాడూరి మల్లేశం, సార్ల యాదయ్య, మ్యాకల మల్లేశం, లింగంపల్లి మల్లయ్య, తాడూరి నరేష్, పాకనాటి బాలు, ఆరుట్ల దయానంద్, పుట్ట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సురక్ష నేత్రతో నేరాలకు చెక్

● పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్






**సిద్ధిపేట రూరల్ , జులై 01,(ప్రజా జ్యోతి ) :** ప్రతి గ్రామంలో భద్రతా వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రజలకు నిరంతర రక్షణ కల్పించడంలో సీ సీ కెమెరా లు కీలక పాత్ర పోషిస్తాయని పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం రావురుకుల గ్రామంలో 27 సీసీటీవీ కెమెరాలను ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన ఈ నిఘా వ్యవస్థ భవిష్యత్తులో నేరాల నియంత్రణకు ఎంతో దోహదపడుతుందని ఆమె అన్నారు. పెరుగుతున్న బంగారం ధరల నేపథ్యంలో దొంగతనాల ప్రమాదం అధికంగా ఉండే అవకాశం ఉందని, ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, గుర్తు తెలియని వాహనాలు సంచరించినా వెంటనే డయల్-100కు సమాచారం అందించాలని కోరారు. ప్రజల అప్రమత్తతతోనే నేరాలను సమర్థంగా అరికట్టవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ డబ్బులు వసూలు చేసే మోసగాళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని హెచ్చరించిన సీపీ, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఎవరైనా ఆర్థిక మోసానికి గురైతే గోల్డెన్ అవర్‌లోనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేస్తే డబ్బు తిరిగి పొందే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రవీందర్, రూరల్ సీఐ విద్యాసాగర్, సీఐ వాసుదేవరావు, ఎస్‌ఐలు నవత, కీర్తిరాజు, ఇతర పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల మంజూరు

● దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ● చందాపూర్‌లో నూతన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం





**తొగుట, జులై 01 (ప్రజాజ్యోతి):** ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తొగుట మండలంలోని చందాపూర్ గ్రామంలో ఎనుముల విమల వెంకట్, ఏండి శాన్ పాషా, కనకలక్ష్మి కనకయ్య ల నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి నూతన గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులకు శాలువ కప్పి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు ముందు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి వారి సొంతింటి కల నెరవేర్చి వారి కళ్ళల్లో సంతోషాన్ని చూస్తున్నామని తెలిపారు. పేదల కోసం కట్టిస్తున్న ఇండ్లు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో అమలు చేస్తుందని, రాబోయే రోజుల్లో ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదల ఆత్మ గౌరవం పెంపొందుతుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పంది రాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పిట్ల సత్తయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉలెంగుల్ల సాయి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, ఉపసర్పంచ్ ఆత్మకూరి శ్రీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చందా సత్తయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ బెజ్జనబోయిన ప్రవీణ్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆత్మకూరి రాజు, భారత్, బండారు, రమేష్ గౌడ్, సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, జంగపల్లి ఆంజనేయులు, ప్రశాంత్, స్వామి, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు

# డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రంతో రైతులకు మెరుగైన సేవలు

● దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి






**దౌల్తాబాద్, జూలై 1 (ప్రజా జ్యోతి)** డిసిఎంఎస్ రైతు సేవ కేంద్రంతో రైతులకు మెరుగైన సేవలందితాయని దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఇందుప్రియల్ గ్రామంలో ఏర్పాటు చేసిన డిసిఎంఎస్ రైతు సేవ కేంద్రం తో రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలు, సాంకేతిక సలహాలు ఒకేచోట అందించాలనే లక్ష్యంతో దౌల్తాబాద్ మండలంలోని ఇందుప్రియాల్ గ్రామంలో సూరంపల్లి ప్రవీణ్ ఏర్పాటు చేసిన డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రాన్ని దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా వ్యవసాయ రంగంలో ఆధునిక సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ధ్రువీకరించిన ఎరువులు, నాణ్యమైన పురుగుమందులు మాత్రమే అందించాలని సూచించారు. వ్యవసాయంలో కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు పరిచయం చేస్తూ పంటల దిగుబడులు పెరిగేలా సేవా కేంద్రాలు పనిచేయాలని ఆకాంక్షించారు. వ్యవసాయ వ్యయాన్ని తగ్గించి అధిక లాభాలు పొందేందుకు శాస్త్రవేత్తలు సూచిస్తున్న సాగు విధానాలను రైతులకు చేరవేయడంలో ఇలాంటి కేంద్రాలు కీలక పాత్ర పోషించాలని తెలిపారు. రైతులు అవసరమైన ప్రతి వ్యవసాయ సామగ్రిని ఒకేచోట పొందేలా సేవలు అందించడం వల్ల సమయం, ఖర్చు ఆదా అవుతుందని పేర్కొన్నారు. డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రం ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులతో పాటు పంటల సాగుపై నిపుణుల సలహాలు కూడా అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రైతులు ఈ సేవలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి,సర్పంచులు పెరుమండ్ల నర్సింలు ,బండారు లాలూ,బొక్కల నాగరాజు,దాసు, గణేష్ పంచమి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పడాల మల్లేశం,సంపత్ రెడ్డి,లలిత కృష్ణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలశేఖర్ రెడ్డి,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు రాజేష్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## ఎన్యూమరేషన్ ఫారం స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి, జూలై 01 (ప్రజా జ్యోతి):** భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)లో భాగంగా మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి బుధవారం తమ ఎన్యూమరేషన్ ఫారాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన నివాసానికి వెళ్లిన బూత్ లెవల్ అధికారి మహేందర్ ఫారాన్ని అందజేశారు. ఓటరు జాబితా మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండేలా ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రతి అర్హులైన ఓటరు సహకరించాలని కొప్పుల మహేష్ రెడ్డి సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాలను సక్రమంగా నింపి నిర్ణీత గడువులోపు సంబంధిత అధికారులకు అందజేయాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను పరిశీలించుకుని అవసరమైన సవరణలు చేయించుకోవాలని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్, మీర్ తాహేర్ అలీ, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూల్‌లో మొర్ర శంకర్ రెడ్డి కుమారుని వివాహానికి హాజరైన బాతుక లావణ్య దేవేందర్ యాదవ్

**నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్**



**కొత్తూర్ జులై 01 (ప్రజా జ్యోతి) :** కొత్తూరు మున్సిపాలిటీ చెందిన మొర్ర శంకర్ రెడ్డి కుమారుని వివాహం కర్నూల్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,కొత్తూరు తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వారి దాంపత్య జీవితం, ఆనందంగా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మొర్ర ప్రభాకర్ రెడ్డి, మొర్ర జనార్దన్ రెడ్డి, గోవింద్ రెడ్డి,కటికే రాజు, బండి కృష్ణ, వడ్ల బాలరాజ్, డ్రైవర్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు మున్సిపల్ కమిషనర్‌గా సాహితి రెడ్డి భాధ్యతల స్వీకారణ





**కొత్తూర్ జులై 01 (ప్రజాజ్యోతి) :** కొత్తూరు మున్సిపల్ కార్యాలయంలో నూతన మున్సిపల్ కమిషనర్‌గా ఏ సాహితి రెడ్డి బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం అధికారులతో సమావేశమై, మున్సి పల్ పరిధిలో కొనసాగుతున్న పనులు, ప్రజలకు అందుతున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం, పారదర్శక పరిపాలన అందించడం తన ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.

## అస్మత్‌పేట్--బాబూజీనగర్ ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా మారిన వాటర్ మ్యాన్‌హోల్

- ఏళ్లుగా పట్టించుకోని హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి
- ప్రమాదాలు జరిగినా స్పందన కరువు





**బోయిన్ పల్లి, జూలై 1 (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ వార్డు-6 పరిధిలోని అస్మత్‌పేట్- బాబూజీనగర్ ప్రధాన రహదారిపై ఉన్న హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ వాటర్ మ్యాన్‌హోల్ గత కొన్ని సంవత్సరాలుగా ప్రమాదకర స్థితిలో ఉండటంపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి అస్మత్‌పేట్, బాబూజీ నగర్ ప్రాంతాలను కలిపే ప్రధాన మార్గం కావడంతో నిత్యం భారీగా వాహనాల రాకపోకలు కొనసాగుతుం టాయి. ట్రాఫిక్ రద్దీకి తోడు రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారులు ఉండటంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మ్యాన్‌హోల్ మూత దెబ్బతిని, పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయకపోవడంతో ఇది నిత్యం ప్రమాదాలకు కారణమవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో ద్విచక్ర వాహనదారులు పలుమార్లు ప్రమాదాలకు గురైన సంఘటనలు చోటుచేసుకున్నప్పటికీ సంబంధిత అధికారులు శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం హెచ్చరిక కోన్ ఏర్పాటు చేసినప్పటికీ అది తాత్కాలిక చర్య మాత్రమేనని, రాత్రి వేళల్లో సరైన వెలుతురు లేకపోవడంతో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. పాదచారులు, విద్యార్థులు, వృద్ధులు ఈ మార్గంలో నడవడానికి భయపడుతున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ ఉన్నతాధికారులు, కంటోన్మెంట్ ఎమ్మెల్యే, స్థానిక బోర్డు సభ్యులు వెంటనే స్పందించి దెబ్బతిన్న మ్యాన్‌హోల్‌కు శాశ్వత మరమ్మతులు చేపట్టడంతో పాటు రహదారిని సురక్షితంగా మార్చాలని స్థానికులు, వాహనదారులు, వ్యాపారులు విజ్ఞప్తి చేస్తున్నారు. "ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాదు... ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలి" అని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

### ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై

# రాజకీయ పార్టీలతో ఆర్డీఓ కీలక సమావేశం

**గణన పత్రాల పంపిణీ, డిజిటైజేషన్ ప్రక్రియలో సహకరించాలని పార్టీలకు విజ్ఞప్తి**





**పరిగి జూలై 01 (ప్రజా జ్యోతి) :** 54-పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్ఓ), వికారాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) వాసుచంద్ర బుధవారం సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రత్యేక విస్తృత ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్-2026) కార్యక్రమం పురోగతిని సమీక్షిస్తూ, గణన పత్రాల పంపిణీ, సేకరణ, డిజిటైజేషన్ ప్రక్రియలపై పార్టీల నాయకులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని, అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో నమోదు కావడం అత్యంత ముఖ్యమని అన్నారు. ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల సహకారం అవసరమన్నారు. క్షేత్రస్థాయిలో బీఎల్‌వోలు నిర్వహిస్తున్న గణన పత్రాల పంపిణీ కార్యక్రమానికి సహకరించి, ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. గణన పత్రాలను సకాలంలో పూర్తి చేసి సమర్పించేలా ఓటర్లను ప్రోత్సహించాలని, అనంతరం వాటిని డిజిటైజేషన్ చేసి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఓటరు జాబితాను నవీకరిస్తామని తెలిపారు. ఈ ప్రక్రియలో ఏవైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో తహశీల్దార్ వెంకటేశ్వరి, డిప్యూటీ తహశీల్దార్ జి. విజయేందర్, రెవెన్యూ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీ నాయకులు మరియు ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

**గణన పత్రాల పంపిణీ వివరాలు..:** 54- పరిగి 88.36 శాతం గణన పత్రాల పంపిణీ పూర్తి అయిందని, గండీడ్ మండలంలో 100 శాతం పంపిణీ చేయడంతోపాటు మొత్తం 2.44 లక్షల ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. జూలై 1 సాయంత్రం 4 గంటల వరకు అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం, నియోజకవర్గంలోని మొత్తం 2,76,260 మంది ఓటర్లకు ముద్రించిన గణన పత్రాల్లో 2,44,101 పత్రాలను పంపిణీ చేయగా, ఇది 88.36 శాతం పంపిణీ పూర్తి అయిందని అధికారులు తెలిపారు. మండలాల వారీగా పరిశీలిస్తే గండీడ్ మండలం 100 శాతం గణన పత్రాల పంపిణీ పూర్తి చేసి మొదటి స్థానంలో నిలిచింది. ఈ మండలంలో 32,558 మంది ఓటర్లకు సంబంధించిన అన్ని గణన పత్రాలు పంపిణీ చేశారు. చౌడాపూర్ మండలంలో 93.69 శాతం, దోమ మండలంలో 90.54 శాతం, కుల్కచర్ల మండలంలో 88.20 శాతం, పూడూర్ మండలంలో 85.70 శాతం, మొహమ్మదాబాద్ మండలంలో 85.35 శాతం పంపిణీ పూర్తైంది. నియోజకవర్గ కేంద్ర మండలమైన పరిగిలో మొత్తం 58,815 గణన పత్రాల్లో 48,032 పత్రాలు పంపిణీ చేయగా, 81.67 శాతం పంపిణీ నమోదైంది. మిగిలిన గణన పత్రాలను కూడా త్వరితగతిన పంపిణీ చేసి ప్రక్రియను పూర్తి చేయడానికి ఎన్నికల సిబ్బంది క్షేత్రస్థాయిలో చర్యలు కొనసాగిస్తున్నారు.

### వైద్యులు ఫార్మసిస్టుల సమన్వయమే

# రోగి ఆరోగ్యానికి బలమైన పునాది






**నాగారంలోని కేజీఆర్ ఇన్‌స్టిట్యూట్‌లో జాతీయ వైద్యుల దినోత్సవం నిర్వహణ**

**నాగారం, జూలై01 (ప్రజాజ్యోతి) :** కీసర మండలంలోని నాగారం గ్రామంలోని కేజీఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఫార్మసీ విభాగం ఆధ్వర్యంలో, ఇండియన్ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ (ఐపీజీఏ) తెలంగాణ శాఖ సహకారంతో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ప్రసూతి, స్త్రీరోగ నిపుణురాలు డాక్టర్ దీప్తి దండమూడి ముఖ్య అతిథిగా హాజరై "వైద్యుల సూచనలకు అతీతంగా వైద్యులు మరియు ఫార్మసిస్టుల సమన్వయం ద్వారా రోగులకు మెరుగైన ఆరోగ్య ఫలితాలు" అనే అంశంపై విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యులు సరైన వ్యాధి నిర్ధారణ చేసి చికిత్స అందిస్తే, ఫార్మసిస్టులు మందుల సరైన వినియోగం, మోతాదు, దుష్ప్రభావాలు, ఔషధాల పరస్పర ప్రభావాలపై అవగాహన కల్పించడం ద్వారా చికిత్స విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషిస్తారని వివరించారు. వైద్య సేవల్లో బృంద సమన్వయం, నైతిక విలువలు, రోగి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం మాట్లాడుతూ వైద్యులు సమాజానికి అందిస్తున్న సేవలు అమూల్య మైనవని కొనియాడారు. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ఫార్మసిస్టుల బాధ్యత రోజురోజుకూ పెరుగుతోందని, విద్యార్థులు తమ వృత్తి జీవితంలో సేవా దృక్పథంతో పాటు నైతిక విలువలను అలవరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అన్ని విభాగాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, ఫార్మసీ విభాగ అధ్యాపకులు, విద్యార్థి మండలి సభ్యులు, విద్యార్థి ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమ నిర్వహణలో విద్యార్థి మండలి సభ్యులు సమన్వయంతో వ్యవహరించి అతిథుల స్వాగతం, సభ నిర్వహించారు అలాగే విద్యార్థుల భాగస్వామ్యాన్ని సమర్థవంతంగా నిర్వహించారు.

కార్యక్రమం అనంతరం ముఖ్య అతిథిని కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. విద్యార్థులతో నిర్వహించిన పరస్పర చర్చలో వైద్య రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు, ఫార్మసిస్టుల విస్తరిస్తున్న బాధ్యతలు, రోగి భద్రతకు సంబంధించిన అంశాలపై పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యంతో పాటు సేవాభావం, బాధ్యతాయుతమైన ఆరోగ్య సంరక్షణపై అవగాహన పెంపొందించిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

### సీఎన్ఎల్‌యూ-గిగా ఇన్నోవేషన్ ఆధ్వర్యంలో

# సైబర్ భద్రత పరిశోధన కేంద్రం ప్రారంభం







- సైబర్ భద్రత, డేటా పరిరక్షణ, కృత్రిమ మేధస్సుపై పరిశోధనలకు ప్రాధాన్యం
- సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అహ్సనుద్దీన్ అమానుల్లా చేతుల మీదుగా ప్రారంభం
- జాతీయ స్థాయిలో పరిశోధన, శిక్షణ, విధాన రూపకల్పనకు వేదికగా కేంద్రం

**ఉప్పల్, జూలై 1 (ప్రజా జ్యోతి) :** చాణక్య నేషనల్ లా యూనివర్సిటీ (సీఎన్ఎల్‌యూ), హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంక్యుబేట్ అయిన గిగా ఇన్నోవేషన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ అండ్ డేటా ప్రొటెక్షన్ కంప్లయన్స్ రీసెర్చ్ యూనిట్‌ను మంగళవారం ప్రారంభించారు. భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అహ్సనుద్దీన్ అమానుల్లా పరిశోధన కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, సీఎన్ఎల్‌యూ ఛాన్సలర్ జస్టిస్ మీనాక్షి మదన్ రాయ్, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ నాని టాగియా, జస్టిస్ రాజేష్ కుమార్ వర్మ, బీహార్ అడ్వకేట్ జనరల్ సత్య దర్శి సంజయ్, సీఎన్ఎల్‌యూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ ఫైజాన్ ముస్తఫా, గిగా ఇన్నోవేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తొగరు అభిషేక్ రెడ్డి, డైరెక్టర్ రావుల రామకాంత్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.పీ. సింగ్ తదితరులు పాల్గొన్నారు. సైబర్ భద్రత, డేటా పరిరక్షణ, గోప్యత, కృత్రిమ మేధస్సు, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో పరిశోధనలు, విధానాల రూపకల్పన, శిక్షణ కార్యక్రమాల నిర్వహణ లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశంలో వేగంగా పెరుగుతున్న సైబర్ ముప్పులను ఎదుర్కొనేందుకు బలమైన న్యాయ, సాంకేతిక, పాలనా వ్యవస్థలు అవసరమని పేర్కొన్నారు. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం--2023 అమలు, జాతీయ సైబర్ భద్రతా కార్యక్రమాలు, కృత్రిమ మేధస్సు పాలన, డిజిటల్ పరిపాలనకు సంబంధించిన అంశాలపై కేంద్రం పరిశోధనలు చేపట్టనున్నట్లు తెలిపారు. డేటా పరిరక్షణ, సైబర్ భద్రత, కంప్లయన్స్, గోప్యత, కృత్రిమ మేధస్సు, సైబర్ చట్టాలు, ప్రజా విధానాలపై ప్రత్యేక అధ్యయనాలతో పాటు ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు, అంతర్జాతీయ భాగస్వాములతో సంయుక్త పరిశోధనలు, శిక్షణ కార్యక్రమాలు, సర్టిఫికెట్ కోర్సులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సైబర్ భద్రత, డేటా పరిరక్షణ రంగాల్లో పరిశోధన, విధాన సూచనలు, నైపుణ్యాభివృద్ధికి ఈ కేంద్రం జాతీయ స్థాయిలో కీలక వేదికగా నిలుస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## కష్టపడ్డ వారికి పార్టీలో సముచిత స్థానం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్**
**- తీగాపూర్ కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మామిడి నరేష్ గౌడ్**



**కొత్తూర్ జులై 01(ప్రజా జ్యోతి) :** పార్టీ కోసం కష్టపడ్డ వారికి సముచిత స్థానం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ అన్నారు. కొత్తూరు మండలంలోని తీగాపూర్‌లో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఆధ్వర్యంలో తీగాపూర్ గ్రామ నూతన కమిటీ వేశారు. గ్రామ నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మామిడి నరేష్ గౌడ్,ఉపాధ్యక్షుడిగా ప్రశాంత్,గౌరవ అధ్యక్షుడిగా అనిల్,ప్రధాన కార్యదర్శిగా పబ్బే వెంకటేష్,కార్యదర్శిగా రాజు,రవి సహ కార్యదర్శిగా ప్రవీణ్ చిటికెల,రాజు,ప్రచార కార్యదర్శిగా బండారి మనోహర్,కోశాధికారిగా ఉదయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన గ్రామ అధ్యక్షుడు నరేష్ గౌడ్ మాట్లాడుతూ..పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తారని ఆయన అన్నారు. నాకు అవకాశం కల్పించిన మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ళ హరినాథ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## అయ్యప్ప స్వామి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**పరిగి, జూలై 01 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని అయ్యప్ప కాలనీలో గల శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిగి నియోజకవర్గం మరియు వికారాబాద్ జిల్లా ప్రజలందరూ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని, ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఆలయ వ్యవస్థాపకులు, శాశ్వత చైర్మన్ పాలాది శ్రీనివాస్ గుప్తా అలాగే ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రపాల్గొన్నారు ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అల్లాపూర్‌లో కొనసాగుతున్న సర్ సర్వే

**ఓటు హక్కును కాపాడుదాం**
**గ్రామ సర్పంచ్ వడ్డె పెద్ద చెన్నప్ప**



**తాండూరు జులై 1 ప్రజా జ్యోతి :** అల్లాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్డె పెద్ద చెన్నప్ప పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ చేపట్టిన సర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరు స్వయంగా ఓటర్ జాబితాలో పేర్లు నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించిందని చెప్పారు. స్థానికంగా ఇంటింటికి వచ్చి ఓటర్ వయోజనులకు బిఎల్‌వోలు అందజేసిన రెండు ఫారాలను పూర్తి చేసి సరైన ఆధారాలను కూడా సమర్పించాలని కోరారు.

ఒకరికి ఒక ఓటు అనే నినాదం ప్రస్తుతం జరిగే ఓటర్ల జాబితా సర్వేతో పూర్తి అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ ఎల్లమ్మ, బిఎల్ఎ నర్సిములు (బిఆర్ఎస్), కారోబర్ యాదగిరి గౌడ్, కాంగ్రెస్ నాయకుడు రహీమ్ స్థానిక ప్రజలు ఉన్నారు.

## గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తా

**మురుగునీటి కాలువలను పరిశీలిస్తున్న సర్పంచ్**



**తాండూరు జులై 1 ప్రజా జ్యోతి :** తాండూర్ మండలం అల్లాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచు వడ్డే పెద్ద చెన్నప్ప మురుగునీటి కాలువల మర వదు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా ఈ మురుగునీటి కాలువలో పేరుకుపోయిన ఇసుక దిమ్మెలతో వరద నీరు రోడ్లపైకి వస్తుందని చెప్పారు. మురుగు కాలువలో పేరుకుపోయిన ఇసుక మట్టిని తీసివేయడంతో వరద నీరుతో పాటు మురుగునీటి ప్రవాహం ఎలాంటి ఇబ్బంది లేకుండా సాగుతుందని చెప్పారు. ఇప్పటికే ఎస్సీ కాలనీలో మురుగునీటి కాలువ నిర్మించడంతో కాలనీ వాసులకు ఇబ్బంది తొలగిపోయిందని చెప్పారు. సర్పంచ్ తో పాటు పలువురు గ్రామ ప్రజలు దళితులు ఉన్నారు.

## విదేశీ విద్యా పథకం దరఖాస్తు గడువు జూలై 15 వరకు పొడిగింపు

**- జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.సుధీర్**



**వికారాబాద్ ప్రతినిధి, జూలై 01(ప్రజాజ్యోతి) :** విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే పేద మైనారిటీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. ప్రతిష్టాత్మకమైన ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం (స్ప్రింగ్ సీజన్--2026) దరఖాస్తు గడువును జూలై 15 వరకు పొడిగించినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎం. సుధీర్ తెలిపారు. ఈ పథకం కింద ఉపకార వేతనం పొందాలనుకునే విద్యార్థులు 2026 జనవరి 1 నుండి జూన్ 30 మధ్య ప్రభుత్వం గుర్తించిన విదేశీ విశ్వవిద్యాలయాలలో ప్రవేశం పొందినవారై ఉండాలని ఆయన స్పష్టం చేశారు. అర్హత గల అభ్యర్థులు www.telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. పథకానికి సంబంధించిన విద్యార్హతలు, దరఖాస్తు చేసుకునే దేశాల జాబితా, ఎంపిక విధానం వంటి పూర్తి వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదనపు వివరాల కోసం కలెక్టరేట్‌లోని మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయం (ఎస్ 16)ను సంప్రదించవచ్చున్నారు. అర్హులైన మైనారిటీ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆయన కోరారు.

## తహశీల్దార్ కంచర్ల గోపన్న స్ఫూర్తితో గుర్తింపు పొందారు



**నేలకొండపల్లి, జులై 1 ప్రజాజ్యోతి:** కంచర్ల గోపన్న (భక్తరామదాసు) తహశీల్దార్ స్ఫూర్తితో రెవిన్యూ ఇన్సెపెక్టర్ అల్లం రవికుమార్ విధులు నిర్వహించి మంచి గుర్తింపు పొందారని పలువురు వక్తలు ప్రశంసించారు. స్థానిక రైతు వేదిక లో మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ అల్లం రవికుమార్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు.. భక్తరామదాసు జన్మస్థలం లో కంచర్ల గోపన్న తరహాలోనే సేవలు అందించి మంచి అధికారిగా గుర్తింపు పొందారని అన్నారు. ఆయన పుట్టిన గడ్డ మీద సేవలు అందించి ఇక్కడే పదవీ విరమణ పొందిన రవికుమార్ చాలా అదృష్టవంతుడున్నారు. ఆయన స్ఫూర్తితో సేవలు అందించారన్నారు. రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశాని పేర్కొన్నారు. ఉత్తమ ఉద్యోగిగా అనేక సేవలు అందించారన్నారు. ఆయన పదవీ విరమణ ఉద్యోగానికే కానీ సేవలకు కాదన్నారు. వివిధ శాఖల అధికారులు, పలు పంచాయతీ సర్పంచ్లు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, తహశీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ యం.యర్రయ్య, ఏవో యం.రాధ, వివిధ పార్టీల నాయకులు బచ్చలకూరి నాగరాజు, శాఖమూరి రమేష్, వల్లాల రాధాకృష్ణ, కమదన ప్రవీణ్, ఏటుకూరి రామారావు. మారిశెట్టి వెంకటేశ్వరరావు. గరిడేపల్లి రామారావు, కడియాల నరేష్, ఆయా పంచాయతీ సర్పంచ్లు తదితరులు

## చింతకాని ప్రీ-ప్రైమరీ స్కూల్ ప్రారంభం

● చిన్నారులకు యూనిఫాంలు, విద్యా కిట్ల పంపిణీ



**చింతకాని జులై 01ప్రజాజ్యోతి :** చింతకాని గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ-ప్రైమరీ స్కూల్ను ఎంపీడీఓ చుంచు శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ కిలారు మనోహర్ బాబు సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం చిన్నారులకు యూనిఫాంలతో పాటు విద్యా కిట్లను పంపిణీ చేసి వారి విద్యాభ్యాసానికి శుభారంభం పలికారు. ఈ సందర్భంగా చిన్నారులకు షూస్, సాక్స్, బెల్ట్, పలక, పెన్సిల్ సెట్, డ్రాయింగ్ బుక్, కలర్ పెన్సిల్స్తో కూడిన కిట్లను అందజేశారు. చిన్ననాటి నుంచే నాణ్యమైన విద్య, పరిశుభ్రత,క్రమశిక్షణ, సృజనాత్మకత అలవడేలా ప్రభుత్వం ప్రీ-ప్రైమరీ విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.చిన్నారులు ఆనందంగా పాఠశాలకు రావడం, ఆటలతో పాటు అభ్యాసాన్ని ఆస్వాదించడం,వారి మానసిక, శారీరక,సామాజిక వికాసానికి ఇలాంటి విద్యా వాతావరణం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.పిల్లలే దేశ భవిష్యత్తుకు బలమైన పునాదులని,వారికి అందించే ప్రతి అవకాశం వారి ఉన్నత భవిష్యత్తుకు పెట్టుబడిగా నిలుస్తుందని అన్నారు. ప్రతి చిన్నారి ఆత్మవిశ్వాసంతో, ఆనందంగా చదువుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రీ-ప్రైమరీ స్కూల్ ఇన్స్ట్రక్టర్ యరమల రామకృష్ణ, ఆయా డి. శైలజ, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### పెద్ద హుస్సేన్ మృతదేహానికి
## నివాళులర్పించిన కూరపాటి కిషోర్



**చింతకాని జులై 01ప్రజాజ్యోతి** :మండలంలోని ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన షేక్ పెద్ద హుస్సేన్ (65) అనారోగ్యంతో బుధవారం ఉదయం మృతిచెందారు. విషయం తెలుసుకున్న చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ మృతుడి పార్థివదేహాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు సొంటి వీరభద్రరావు,షేక్,లాలు,షేక్ . సిద్దయ్య, షేక్. ఖాదర్, షేక్ ఖాసీం ,షేక్ చిన్నబ్బాయి,గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇదేం పద్ధతి సారు..!

● లేని రుణంకు నోటీసులు గేదె తీసుకున్నారంటూ నోటీసులు



**నేలకొండపల్లి, జులై 1 ప్రజాజ్యోతి :** మీరు తీసుకున్న రుణం వెంటనే చెల్లించాలని... లేని పక్షంలో జప్తులు చేయాల్సి వస్తుందని..సహకార అధికారులు నోటీసులు జారీ చేశారు...అసలు తీసుకున్న రుణం ఒకటి... లేని రుణం కు నోటీసులు రావటం ఏమిటని...బాధితుడు అవాక్కయ్యారు. బాధితుడు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలోని రాయగూడెం కు చెందిన కోసూరి రాజబాబు గతంలో సోసైటీ ద్వారా ద్విచక్ర వాహనం ను తీసుకున్నారు. అందుకు సంబంధించి రుణం చెల్లించారు. కొంత చెల్లించాల్సి ఉంది. కానీ సహకార సంఘం అధికారులు మాత్రం నీవు గేదె ను రుణం తీసుకున్నారని.. అందుకు సంబంధించి వడ్డీ తో సహా ఇప్పటికి రూ.74,329 రుణం చెల్లించాలని పలుమార్లు నోటీసులు జారీ చేశారు. దీంతో ఖంగుతిన్న బాధితుడు బుధవారం సోసైటీ అధికారులను నిలదీశారు. లేని రుణం కు నోటీసులు ఇవ్వటం పట్ల బాధితుడు మండిపడ్డారు. ఈ విషయం పై నేలకొండపల్లి సోసైటీ మాజీ డైరెక్టర్ పోలంపల్లి నాగేశ్వరరావు బాధితుడు తో చైర్మన్ తీగ రమణయ్య ను కలిసి నోటీసుల పై ఫిర్యాదు చేశారు: చైర్మన్ తీగ రమణయ్య, కార్యదర్శి, సిబ్బందితో చర్చించారు. రికార్డులను పరిశీలించారు. సాంకేతిక లోపం వలన నోటీసులు వెళ్లినట్లు పేర్కొన్నారు. నోటీసులు రాకుండా చూసుకుంటామని హామీ ఇవ్వటంతో బాధితుడు ఆందోళన విరమించారు.

## వైద్యులకు ఘన సన్మానం

**ఇల్లందు, జులై 1 (ప్రజాజ్యోతి)** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ టేకులపల్లి, గాయత్రీ పరివార్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఇల్లందులోని ప్రజా వైద్యశాలలో నిరంతరం నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ రవి తేజస్విని లను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్యులు అందిస్తున్న సేవలు ఎనలేనివని, సమాజానికి వారి సేవలు ఎల్లప్పుడూ ఆదర్శప్రాయమని కొనియాడారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ టేకులపల్లి అధ్యక్షుడు కేసా వేణుగోపాలరావు, కార్యదర్శి తోటకూరి సందీప్ కుమార్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ బొడ్డుపల్లి బ్రహ్మచారి, సభ్యులు కేసా పద్మజ, బోడ పుణ్య నాయక్, గాయత్రీ పరివార్ సభ్యులు డా. సతీష్ ఖండెల్ వాల్, జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.




### ఘనంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర వ్యవస్థాపకులు
## మామిడి సోమయ్య యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం

● ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ ● ఖమ్మం అర్బన్ పార్క్లో మొక్కలు నాటిన ప్రముఖ వైద్యులు జర్నలిస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843) ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్ ఆదేశాల మేరకు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఖమ్మం అర్బన్ పరిధిలోని వెలుగుమట్ల అర్బన్ పార్క్లో బుధవారం ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. సమాజ రక్షణలో అహర్నిశలు శ్రమిస్తున్న వైద్యులతో ఈ పచ్చదనం పెంపొందించే కార్యక్రమాన్ని చేపట్టడం విశేషం. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రెహానా బేగం, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముక్కపాటి కోటేశ్వరరావు, ప్రముఖ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ రాజకుమారి తదితరులు విచ్చేశారు. వీరంతా టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ 2843 యూనియన్ సభ్యులతో కలిసి, అర్బన్ పార్క్లో పలు రకాల మొక్కలను నాటారు.

**పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత, వైద్య నిపుణులు**

మొక్కలు నాటిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్య సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజానికి ఆరోగ్యం ఎంత ముఖ్యమో, ప్రకృతి ఆరోగ్యంగా ఉండటం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. కోటి మొక్కల ప్రదాత, పద్మశ్రీ వనజీవి రామయ్య పుట్టినరోజు కూడా ఇదే రోజు కావడం, ఆయన జన్మదినం సందర్భంగా మేమంతా ఇక్కడ మొక్కలు నాటే భాగ్యం కలగడం ఎంతో గర్వంగా ఉం ది. మానవాళి మనుగడకు ఆక్సిజన్ అందించే చెట్లను నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చు.డాక్టర్ రెహానా బేగం, డాక్టర్ ముక్కపాటి కోటేశ్వరరావు వైద్యులు నిరంతరం రోగుల సేవలో బిజీగా ఉన్నప్పటికీ, జర్నలిస్టుల పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణ కోసం ముందుకు రావడం అభినందనీయమని టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ -2843 యూనియన్ సభ్యులు కొనియాడారు. డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, డాక్టర్ రాజకుమారి మాట్లాడుతూ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజున లేదా ముఖ్యమైన రోజుల్లో కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.

**జర్నలిస్టుల సామాజిక బాధ్యత**

టిడబ్ల్యూజే ఫ్ హెచ్-2843 యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నానబాల రామకృష్ణ, నగేష్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ మాట్లాడుతూ, టీడబ్ల్యూజేహెచ్ 2843 వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య దిశానిర్దేశంలో కేవలం జర్నలిస్టుల సంక్షేమమే కాకుండా,సామాజిక బాధ్యతగా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజాన్ని రోగాల బారి నుండి కాపాడే డాక్టర్ల చేతుల మీదుగా,పర్యావరణాన్ని కాపాడే మొక్కలను నాటించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వేములకొండ రమేష్,ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నల్లా రాకేష్ రెడ్డి, టీబీజేఎ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వందనపు సామ్రాట్ గుప్తా, కాసోజు శ్రీధర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అమరబోయిన ఉపేందర్, చెరుకుమల్లి సతీష్,జిల్లా సంయుక్త కార్యదర్శి కరుణాకర్ సుదగాని, టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు గంటేల కుమార్, టీబీజేఎ నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్,సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, కప్పల మధు గౌడ్,మీరా, ప్రెస్ క్లబ్ కార్యదర్శి మల్లెల శిల్ప చౌదరి,స్వాతి ,రమాదేవి, ప్రజా జ్యోతి విలేకరులు,వి.శ్రీనివాస్,నాగబాబు, డి.శ్రీనివాస్, బి.శ్రీను,బి.రాధాకృష్ణ, రామకృష్ణ బాబు,కార్యవర్గ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు, అర్బన్ పార్క్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా చర్యలు తీసుకుంటామని నిర్వాహకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## అర్హులైన ప్రతిఒక్కరు ఓటరు జాబితాలో ఉండాలి

● అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర రెడ్డి

● బూత్ లెవల్ అధికారులు ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విధులు నిర్వహించాలి

● స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన అదనపు సిఇఓ





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
అర్హులైన ప్రతిఒక్కరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర రెడ్డి తెలిపారు.జిల్లాలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను అదనపు సీఈవో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. ఈ. శ్రీజ తో కలిసి క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. బుధవారం కూసుమంచి మండలం జుజ్జుల్ రావుపేట,కొనిజర్ల మండలం తనికెళ్ళ, వైరా మండలం కేజీ సిరిపురం గ్రామాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ సరళిని అదనపు సిఇఓ పరిశీలించారు.ఈ సందర్భంగా పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అదనపు సీఈవో,బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు), సూపర్వైజర్ల పనితీరును పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాల సేకరణ, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ధ్రువీకరణ ప్రక్రియ,అవసరమైన పత్రాల పరిశీలన తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, దోషరహితంగా రూపొందించడమే లక్ష్యంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి అర్హుడైన ఓటరును జాబితాలో నమోదు చేయడంతో పాటు,మరణించినవారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు, డూప్లికేట్ నమోదులను నిబంధనల ప్రకారం తొలగించాలని అధికారులకు సూచించారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి,ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించాలని, ఫారాల నింపడంలో సహకరించాలని అదనపు సిఇఓ అన్నారు.బీఎల్వోలు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు నిష్పాక్షికంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఓటరు జాబితా నాణ్యతను మెరుగుపరచడంలో ఎస్ఐఆర్ కీలకమని, ఈ ప్రక్రియను సమయపాలనతో పూర్తి చేయాలని అన్నారు.అదనపు సిఇఓ తనిఖీ సందర్భంగా మండల తహశీల్దార్లు, బిఎల్ఓ లు, అధికారులు,తదితరులు ఉన్నారు.

### వర్షాకాలంలో అధ్వానంగా పారిశుద్ధ్యం
## దోమల పెరుగుదలకు సైడ్ కాలువలే కారణం

● పరిశుద్ధ పనుల్లో నిర్లక్ష్యం.. అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?

● హరిజనవాడ డ్రైనేజీ వ్యవస్థను వెంటనే బాగు చేయాలని గ్రామస్థుల డిమాండ్

● స్వచ్ఛ భారత్ నినాదం కాగితాలకే పరిమితమా..?

● వర్షాకాలం వస్తుందని ముందే తెలిసినా ముందస్తు చర్యలు ఎందుకు చేపట్టలేదు..?

● పారిశుద్ధ్య సిబ్బంది పనితీరును పర్యవేక్షిస్తున్న అధికారులు ఎక్కడ..?

● దోమల నివారణ మందుల పిచికారీ ఎప్పుడు చేశారు..? రికార్డుల్లోనే పరిమితమైందా..?

● వ్యాధులు ప్రబలిన తర్వాతే యంత్రాంగం మేల్కొంటుందా..?

● ప్రజల ప్రాణాల కంటే నిర్లక్ష్యమే ముఖ్యమా..?









**టేకులపల్లి, జూలై 1,ప్రజాజ్యోతి:** వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో టేకులపల్లి మండలంలోని హరిజనవాడతో పాటు పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు రోజురోజుకూ అధ్వానంగా మారుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సైడ్ కాలువలు పూడికతో నిండిపోవడం, మురుగునీరు నిల్వ ఉండడం వల్ల దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే పరిస్థితులు కనిపిస్తున్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో ఎక్కడ చూసినా మురుగునీరు నిల్వ ఉండటం, చెత్త పేరుకుపోవడం వల్ల దుర్వాసన వెదజల్లుతోంది. ముఖ్యంగా హరిజనవాడలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడంతో మురుగు నీరు ఇళ్ల ముందే నిలిచి చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు పరిస్థితిని పరిశీలించిన దాఖలాలు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం "స్వచ్ఛ భారత్--స్వచ్ఛ గ్రామం" పేరుతో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ప్రకటిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉందని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. కాలువల శుభ్రత, చెత్త తొలగింపు, దోమల నివారణ చర్యలు సక్రమంగా అమలు కావడం లేదని వారు చెబుతున్నారు.వర్షాకాలం ప్రతి ఏడాది వస్తుందని తెలిసినా ముందస్తు చర్యలు ఎందుకు తీసుకోలేదు? కాలువలను చివరిసారిగా ఎప్పుడు శుభ్రం చేశారు? దోమల నివారణ కోసం ఫాగింగ్, మందుల పిచికారీ ఎప్పుడు నిర్వహించారు?గ్రామంలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు ఎన్నిసార్లు క్షేత్రస్థాయిలో పర్యటించారు? ప్రజలు అనారోగ్యానికి గురైన తర్వాతే స్పందిస్తారా? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, గ్రామ పంచాయతీ పాలకవర్గం వెంటనే స్పందించి హరిజనవాడ డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించడం, సైడ్ కాలువలను పూర్తిగా శుభ్రపరచడం, చెత్త తొలగింపు, దోమల నివారణ మందుల పిచికారీ చేపట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. వర్షాకాలంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టకపోతే అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

## అంగన్‌వాడీ టీచర్‌ను వేధించి డబ్బులు డిమాండ్

### ప్రభుత్వ ఉపాధ్యాయుడు అరెస్ట్

### ఆర్టీఐ పేరుతో బెదిరించి రూ. 50 వేలు డిమాండ్

### బోథ్ సిఐ డి గురుస్వామి

ఆదిలాబాద్ బ్యూరో, జూలై 1 (ప్రజా జ్యోతి): అంగన్వాడీ టీచర్ ను వేధించి డబ్బులు డిమాండ్ చేసిన ప్ర ధానోపా ధ్యాయుడు రాథోడ్ రాజు ను అరెస్టు చేసి రిమాం డ్ కు తరలించినట్లు బోథ్ సి ఐ డి గురుస్వామి తెలిపారు. అరెస్టు చేసిన నిందితుడు రాథోడ్ రాజు, ప్రభుత్వ ఉపా ధ్యాయుడు, ఘన్పూర్ గ్రా మం, సొనాల




మండలం అని ఆయన పేర్కొన్నారు. జన్నా రం మండలంలో విధులు ని ర్వర్తిస్తున్న సొనాల మండలం ఘన్పూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రా థోడ్ రాజు, అదే గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ రాథోడ్ విమలను గత కొంత కాలంగా ఉద్యోగ పరంగా వే ధింపులకు గురి చేస్తూ, ఆర్టీఐ చట్టం ద్వారా ఆమె వ్యక్తిగత, ఉద్యోగ వివరాలు సేకరించి ఉ ద్యోగం పోయేలా చేస్తానని బె దిరించినట్లు ఫిర్యాదులో పే ర్కొన్నారు. అలా చేయకుండా ఉండాలంటే రూ.50,000 నగ దు ఇవ్వాలని డిమాండ్ చేసి నట్లు బాధితురాలు తెలిపిం ది. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియ జేయగా, ఆమె కుమారుడు శ్రీనివాస్ బోథ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యా దు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితు డు రాథోడ్ రాజును అరెస్ట్ చే సి న్యాయస్థానం ఎదుట హాజ రుపరచగా, న్యాయస్థానం రి మాండ్ విధించినట్లు బోథ్ సీఐ డి. గురుస్వామి తెలిపా రు. ప్రభుత్వ ఉద్యోగులు త మ అధికారాన్ని లేదా చట్టాల ను దుర్వినియోగం చేసి ప్రజ లను బెదిరించడం, డబ్బులు డిమాండ్ చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప రంగా కఠిన చర్యలు తప్పవని సీఐ డి. గురుస్వామి హెచ్చ రించారు. బాధితులు ఎవరై నా ఇతని ద్వారా మోసపోయి ఉంటే జిల్లా పోలీసు యంత్రాం గానే సంప్రదించవచ్చని తెలి పారు.

## రైతులను బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఫారెస్ట్ బీట్ అధికారి అరెస్ట్

### రూ.1.50 లక్షలు డిమాండ్ చేసి, రూ.50 వేల రూపాయ లు వసూలు చేసినట్లు ఆరోప ణ

### నిందితుడి అరెస్ట్,రిమాండ్

### తలమడుగు ఎస్ఐ రాధిక

ఆదిలాబాద్ బ్యూరో, జూలై 1 (ప్రజా జ్యోతి): రైతులను బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఫారెస్ట్ బీట్ అధికారి



కృష్ణా నాయక్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తర లించినట్లు తలమడుగు ఎస్ ఐ డి రాధిక తెలిపారు. ఆది లాబాద్ జిల్లా తలమడుగు మండలం కజ్జర్ల గ్రామానికి చెందిన రైతులు చింతలపెల్లి జైభరత్ రెడ్డి, తాంద్ర మహేష్, తాంద్ర నర్సింహులు, యెల్మ రఘువరన్ రెడ్డి ఇచ్చిన ఫిర్యా దు మేరకు ఫారెస్ట్ బీట్ ఆఫీస ర్ కృష్ణ నాయక్‌పై కేసు నమో దు చేసి అరెస్ట్ చేసినట్లు తల మడుగు ఎస్ హెచ్ ఓ డి. రా ధిక తెలిపారు. ఫిర్యాదు వివ రాల ప్రకారం, కజ్జర్ల– దేవా పూర్ గ్రామాల మధ్య రహదా రి ఇరువైపులా అటవీ శాఖ ఆ ధ్వర్యంలో ఏర్పాటు చేసిన అ వెన్యూ ప్లాంటేషన్‌కు రైతులు తమ పొలాల్లోని పంట అవశే షాలను తగులబెట్టిన సమ యంలో ప్రమాదవశాత్తు మం టలు వ్యాపించి కొంత నష్టం వాటిల్లింది.దీనిని ఆసరాగా చేసుకున్న నిందితుడు కృష్ణ నాయక్, రైతులను బెదిరిస్తూ మొక్కలకు జరిగిన నష్టానికి పరిహారంగా రూ.1,50,000 ఇవ్వాలని డిమాండ్ చేశాడు. డబ్బులు ఇవ్వకపోతే క్రిమిన ల్ కేసులు నమోదు చేస్తానని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ బెదిరింపులకు భయపడి చింతలపెల్లి జైభరత్ రెడ్డి రూ.25,000, యెల్మ రఘువ రన్ రెడ్డి రూ.10,000, తాంద్ర మహేష్ రూ.7,500, తాంద్ర న ర్సింహులు రూ.7,500 చొప్పు న మొత్తం రూ.50,000 నింది తుడికి ఇచ్చినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన తలమడుగు పోలీ సులు నిందితుడు కృష్ణ నా యక్‌ను అరెస్ట్ చేసినట్లు ఎస్ హెచ్‌ఓ డి. రాధిక తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగి హోదాను దుర్వినియోగం చేసి ప్రజలను బెదిరించి అక్రమంగా డబ్బు లు వసూలు చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసు కుంటామని ఆమె హెచ్చరిం చారు.

## వీబీజీ రామ్‌జీని రద్దు చేయాలి

ఖమ్మం,జూలై1(ప్రజాజ్యోతి): పేదలకు ఉపాధిని దూరం చేసే వీబీ జీ రామ్ జీ ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కారేపల్లి తాసీల్దార్ కార్యాలయం, ఎర్రబోడు, మాణిక్యారం, విశ్వనాథపల్లి, గాంధీనగర్, గాదెపాడు, చీమలపాడు గ్రామ పంచాయతీ కార్యాలయాల ఎదుట అందోళన చేపట్టారు. అంక్షలు లేకుండా పేదలకు ఉపాధి కల్పించాలని, రైతులకు నష్టదాయకమైన విద్యుత్ సవరణ చట్టం, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉ పాధ్యక్షుడు కొండబోయిన నాగేశ్వరరావు, సీఐటీయూ మండల కన్వీనర్ కె.నరేంద్ర, రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణా ఉ పాధి హామిని రద్దు చేసి వీబీ జీ రామ్ జీ పేరుతో పేదలకు ఉపాధి దూరం చేయుటకు పూనుకుందన్నారు. వీబీ జీ రామ్ జీ బిల్లును జులై 1 నుండి అమలు చేయనున్నట్లు ప్రకటించిందని, దీనిలో కేంద్రం 60 శాతం రాష్ట్రం 40 శాతం నిధులు భరాయించాలని పేర్కొనడం ఉపాధి కల్పన నుండి కేంద్రం దూరం జరగటమేనన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే రైతు భరోసా ఎగవేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా రైతు డిస్ట్రిబ్యూషన్ కంపెనీని ఏర్పాటు చేసి ఉచిత కరెంట్ కు మంగళం పాడే పరిస్థితిని తీసుకరానుందన్నారు. కేంద్ర, రాష్ట్ర పాలకుల తీరుపై పోరాటాలే శరణ్యమన్నారు.

## ఘనంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర వ్యవస్థాపకులు మామిడి సోమయ్య యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం

### ఖమ్మం అర్బన్ పార్క్‌లో మొక్కలు నాటిన ప్రముఖ వైద్యులు మరియు జర్నలిస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843) ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నానబాల





రామకృష్ణ, అర్వపల్లి నగేష్ ఆదేశాల మేరకు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఖమ్మం అర్బన్ పరిధిలోని వెలుగుమట్ల అర్బన్ పార్క్‌లో బుధవారం ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.సమాజ రక్షణలో అహర్నిశలు శ్రమిస్తున్న వైద్యులతో ఈ పచ్చదనం పెంపొందించే కార్యక్రమాన్ని చేపట్టడం విశేషం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రెహానా బేగం, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముక్కపాటి కోటేశ్వరరావు, ప్రముఖ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ రాజకుమారి తదితరులు విచ్చేశారు. వీరంతా టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ 2843 యూనియన్ సభ్యులతో కలిసి, అర్బన్ పార్క్‌లో పలు రకాల మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత, వైద్య నిపుణులు మొక్కలు నాటిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్య సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజానికి ఆరోగ్యం ఎంత ముఖ్యమో, ప్రకృతి ఆరోగ్యంగా ఉండటం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. కోటి మొక్కల ప్రదాత, పద్మశ్రీ వనజీవి రామయ్య పుట్టినరోజు కూడా ఇదే రోజు కావడం, ఆయన జన్మదినం సందర్భంగా మేమంతా ఇక్కడ మొక్కలు నాటే భాగ్యం కలగడం ఎంతో గర్వంగా ఉంది. మానవాళి మనుగడకు ఆక్సిజన్ అందించే చెట్లను నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుకో వచ్చు.డాక్టర్ రెహానా బేగం, డాక్టర్ ముక్కపాటి కోటేశ్వరరావు వైద్యులు నిరంతరం రోగుల సేవలో బిజీగా ఉన్నప్పటికీ, జర్నలిస్టుల పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణ కోసం ముందుకు రావడం అభినందనీయమని టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ -2843 యూనియన్ సభ్యులు కొనియాడారు. డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, డాక్టర్ రాజకుమారి మాట్లాడుతూ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజున లేదా ముఖ్యమైన రోజుల్లో కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సామాజిక బాధ్యత టిడబ్ల్యూజే ఫ్ హెచ్-2843 యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నానబాల రామకృష్ణ, నగేష్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ మాట్లాడుతూ,టిడబ్ల్యూజేహెచ్ 2843 వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య దిశానిర్దేశంలో కేవలం జర్నలిస్టుల సంక్షేమమే కాకుండా,సామాజిక బాధ్యతగా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజాన్ని రోగాల బారి నుండి కాపాడే డాక్టర్ల చేతుల మీదుగా,పర్యావరణాన్ని కాపాడే మొక్కలను నాటించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వేములకొండ రమేష్,ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నల్లా రాకేష్ రెడ్డి, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వందనపు సామ్రాట్ గుప్తా, కాసోజు శ్రీధర్,వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు అమరబోయిన ఉపేందర్,చెరుకుమల్లి సతీష్,జిల్లా సంయుక్త కార్యదర్శి కరుణాకర్ సుదగాని,టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు గంటేల కుమార్, టీబీజేఏ నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్,సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, కప్పల మధు గౌడ్,మీరా, ప్రెస్ క్లబ్ కార్యదర్శి మల్లెల శిల్ప చౌదరి,స్వాతి,రమాదేవి,ప్రజా జ్యోతి విలేకరులు,పి.శ్రీనివాస్, నాగబాబు, డి.శ్రీనివాస్, బి.శ్రీను, బి.రాధాకృష్ణ, రామకృష్ణ బాబు,కార్య వర్గ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు, అర్బన్ పార్క్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా చర్యలు తీసుకుం టామని నిర్వాహకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## బిహెచ్‌ఆర్సి ఖమ్మం జిల్లా మీడియా చైర్మన్‌గా అంతోటి శ్రీనివాస్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

బిహెచ్‌ఆర్సి ఖమ్మం జిల్లా నూతన మీడియా చైర్మన్‌గా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ అంతోటి శ్రీనివాస్ పదవీ బాధ్యతలు స్వీకరించారు.ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో మరియు ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులైన శ్రీనివాస్ బుధవారం బిహెచ్‌ఆర్సి రాష్ట్ర చైర్మన్



బి.రవీందర్, జిల్లా చైర్మన్ డి.శివయ్యల ఆధ్వర్యంలో ఈ బాధ్యతల స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ బి.రవీందర్ మాట్లాడుతూ,సమాజంలో మానవ హక్కుల ఉల్లంఘనలను అరికట్టడంలో మీడియా పాత్ర కీలకమన్నారు.అంతోటి శ్రీనివాస్ లాంటి నిబద్ధత గల జర్నలిస్టు రాకతో జిల్లాలో సంస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అణగారిన వర్గాల హక్కులకు భంగం వాటిల్లినప్పుడు,బాధితులకు అండగా నిలవడంలో బిహెచ్‌ఆర్సి ఎల్లప్పుడూ ముందుంటుందని రవీందర్ పేర్కొన్నారు.జిల్లా చైర్మన్ డి. శివయ్య మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో మానవ హక్కుల పరిరక్షణ కోసం కమిటీ నిరంతరం శ్రమిస్తోందని తెలిపారు.శ్రీనివాస్‌కు ఉన్న ప్రజాదరణ, సామాజిక అవగాహన బాధితుల గొంతుకను అధికారులకు వినిపించడంలో వంతెనలా ఉపయోగపడతాయన్నారు.రాష్ట్ర కమిటీ ఆశయాల మేరకు జిల్లాలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా సమిష్టిగా ముందుకు సాగుతామని శివయ్య స్పష్టం చేశారు.నూతన మీడియా చైర్మన్ అంతోటి శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.జర్నలిస్టుగా ఇప్పటివరకు ప్రజల పక్షాన నిలిచిన తాను, ఇకపై మానవ హక్కుల వేదికగా బాధితుల రక్షణ కోసం మరింత ఉధృతంగా పనిచేస్తానన్నారు.నిరుపేదలు, మహిళలు, శ్రామికుల హక్కుల రక్షణకై ప్రత్యేక కార్యాచరణతో, జర్నలిస్టు మిత్రుల సహకారంతో సంస్థను ముందుకు తీసుకెళ్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో అంతోటి శ్రీనివాస్‌ను రాష్ట్ర, జిల్లా చైర్మన్లు శాలువాతో ఘనంగా సత్కరించి,నియామక పత్రాన్ని అందజేశారు.ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ప్రజా జ్యోతి పత్రిక విలేకరులు, జిల్లా వ్యాప్త బిహెచ్‌ఆర్సి ప్రతినిధులు,సీనియర్ జర్నలిస్టులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇజ్జత్ పోయేదానికి ఢిల్లీకి ఎందుకు వెళ్లాలి

మొదటిపేజీ తరువాయి..

ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కేసీఆర్ అధికారం నుంచి దిగిపోయేనాటికి రూ. 3. 50లక్షల కోట్ల అప్పు మాత్రమే ఉందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అప్పుల కారణంగా ఢిల్లీకి వెళితే ఇజ్జత్ పోతోందంటున్న సీఎం.. 72 సార్లు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రైతుభరోసా నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం రేవంత్ చేసిన విమర్శలపై ఆయన స్పందించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమా?అని సీఎం విసిరిన సవాల్‌ను తాను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. తేదీ, సమయం ఫిక్స్ చేయాలన్నారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా



కేసీఆర్ తీర్చిదిద్దారు. 2014-15లో రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి 26లక్షల హెకార్లు మాత్రమే. కేసీఆర్ అధికారం నుంచి దిగిపోయే నాటికి ఆ సంఖ్య 59 లక్షల హెక్టార్లకు చేరింది. కాళేశ్వరం ప్రాజెక్టును చూసి ప్రపంచమంతా ఆశ్చర్యపోయింది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా ముందుకెళ్లి అద్భుతాలు చేశాం. హైదరాబాద్‌ను చూసి న్యూయార్క్‌లా ఉందని రజనీకాంత్ అన్నారు. ఇటీవల రాష్ట్ర పర్యటనకు వచ్చిన మేఘాలయ సీఎం కాన్రాడ్ సంగ్మా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను చూసి ఫోన్ చేసి అభినందించారు. ఫాక్స్‌కాన్ ఛైర్మన్ కూడా గతంలో హైదరాబాద్‌పై ప్రశంసలు కురింపించారు. సీఎం రేవంత్ పదేపదే రాష్ట్రాన్ని అవమానిస్తున్నారు. మమ్మల్ని దూషించండి, కేసులు పెట్టుకోండి.. కానీ తెలంగాణను దూషించవద్దు, ప్రజల మనోస్థైర్యాన్ని దెబ్బతీయవద్దు. ఇంతటి భావదారిద్య్రం ఉన్న సీఎంను ఎప్పుడూ చూడలేదు. తెలంగాణ గొప్పతనం, ఎదుగుదల రేవంత్‌కు జీర్ణం కాకపోవచ్చు. పరిపాలన చేతగాక గత ప్రభుత్వంపై ఇంకా ఎన్ని రోజులు ఏడుపులు? సీఎం, డిప్యూటీ సీఎంకు అబద్దాలు చెప్పడంలో కూడా పొంతన లేదు. కాగ్ లెక్కలు నమ్మాలా? కాకి లెక్కలు నమ్మాలా? సీఎం, కుటుంబ సభ్యుల దోపిడీతో రాష్ట్రం ఆస్తులు కోల్పోతోంది. దండుపాళ్యం ముఠాలా కాంగ్రెస్ నేతలు దోచుకుంటున్నారు. రాహుల్ బంధు, పొంగులేటి బంధు, సోదరుల బంధు బంద్ చేయాలి. అబద్దాలు ఆడటం రేవంత్‌కు జన్మహక్కు. ఈసారి ఆయనకు ప్రతిపక్ష పాత్ర కూడా మిగలదు. అద్భుతమైన ప్రగతిభవన్ ఉంటే దాన్ని వదిలేసి రూ. 200 కోట్లతో మరో క్యాంపు కార్యాలయం నిర్మించారు. కాంపౌండ్ వాల్ నిర్మాణానికే రూ. 19 కోట్లు ఖర్చు చేశారు. కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధం. తేదీ, సమయం ఫిక్స్ చేయాలి. అసెంబ్లీనా?ప్రెస్‌క్లబ్‌లోనా?జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లోనా? ఎక్కడైనా నేను రెడీ. కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ ప్రకటించిన వరంగల్ చౌరస్తానా? 2లక్షల ఉద్యోగాలు అని రాహుల్‌గాంధీ డైలాగులు కొట్టిన అశోక్‌నగర్ చౌరస్తానా? మీరొస్తారో, రాహుల్‌గాంధీ వస్తారో రండి. మీ తప్పులను గణాంకాలతో సహా బయటపెడతాం. పాలనా వైఫల్యాలను ఎండగట్టకపోతే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకొంటా‘ అని రేవంత్‌కు కేటీఆర్ సవాల్ విసిరారు. మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేతలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని తదితరులు పాల్గొన్నారు.

### వైఫల్యాలపై దృష్టి మరల్చే

## ఎత్తులు



మొదటిపేజీ తరువాయి..

చేస్తున్నారని ఆరోపించారు. 2027 మార్చి 31 వరకు వ్యవసాయ రంగానికి చేసిన మొత్తం బ్జడెట్ కేటాయింపులే సుమారు రూ. 82 వేల కోట్లు అయితే, జూన్ 2026 నాటికే లక్షా 56 వేల కోట్లు, లక్షా 75 వేల కోట్లు ఎలా ఖర్చు చేశారో సమాధానం చెప్పాలని నిలదీశారు. బ్జడెట్‌లో లేని డబ్బును ఖర్చు చేశారా? లేక రైతులను మభ్యపెట్టడానికి కల్పిత లెక్కలు చెబుతున్నారా? అని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్దాలను పదిసార్లు చెప్పినా అవి నిజాలు కావని, లేనివి ఉన్నట్లు చెప్తే రైతులు నమ్మరని హితవు పలికారు. ఎన్నికల సమయంలో ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఓట్లు అడిగారని, తీరా అధికారంలోకి వచ్చాక ఇప్పుడు కేవలం స్వల్పకాలిక రుణాలకే మాఫీ వర్తిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పడం రైతులను దారుణంగా మోసం చేయడం కాదా అని హరీష్ రావు ప్రశ్నించారు. ఇదే ముందే చెప్పి ఉ ంటే రైతులు కాంగ్రెస్‌ను నమ్మేవారా అని అడిగారు. మేనిఫెస్టోలో ఒక మాట, అధికారంలోకి వచ్చాక మరో మాట చెప్పడం కాంగ్రెస్ మోసపూరిత వైఖరికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఫేక్ ప్రచారాలు చేసుకోవడం ఆపి, రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో రైతులే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలను ఎలా గాలికి వదిలేశారో, అన్నదాతను ఎలా మోసం చేశారో నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని.. దీనిపై చర్చించేందుకు కేవలం అసెంబ్లీ మాత్రమే కాదు, ఏ వేదికపైనైనా తాము సిద్ధమని హరీష్ రావు సవాల్ విసిరారు.

## ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వ వైద్యుల కీలక పాత్ర

### డాక్టర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి దామోదర

హైదరాబాద్,జూలై 1(ప్రజాజ్యోతి): డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులందరికీ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శుభాకాంక్షలు తెలిపారు. తమ నైపుణ్యం ద్వారా ప్రతి రోజూ వేల ప్రాణాలను డాక్టర్లు కాపాడుతున్నారని మంత్రి పేర్కొన్నారు. సమాజ ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వ వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని, వారి సేవలు ఆరోగ్య వ్యవస్థకు ఎంతో కీలకమని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో వైద్యులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునిక వైద్య సౌకర్యాలు, తగిన మానవ వనరులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని తెలిపారు. ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో 440 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, 1,616 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టులు, సుమారు 800 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేసినట్లు మంత్రి గుర్తు చేశారు. డాక్టర్లతో పాటు ఇతర పోస్టులను కూడా పెద్ద సంఖ్యలో భర్తీ చేశామని చెప్పారు. సుమారు 15 వేల పోస్టులు భర్తీ చేశామని తెలిపారు. ఉద్యోగాల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న డెంటిస్టుల ఆకాంక్షను నెరవేర్చుతూ 48 డెంటల్ సర్జన్ పోస్టులను భర్తీ చేశామని మంత్రి గుర్తు చేశారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో సుమారు 1,300 మంది డాక్టర్లకు పదోన్నతులు కల్పించినట్లు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. డాక్టర్ల దశాబ్దకాల ఆకాంక్ష అయిన ఉస్మానియా నయా హాస్పిటల్ నిర్మాణాన్ని ప్రారంభించామని, అలాగే గాంధీ, ఉస్మానియా మెడికల్ కాలేజీల్లో నూతన హాస్టళ్ల నిర్మాణం పూర్తికావొచ్చిందని మంత్రి తెలిపారు. వైద్యులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న సెకండరీ హెల్త్ కేర్ డైరెక్టరేట్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్లు, ఇతర సిబ్బందికి మెరుగైన వర్క్ ఎన్విరాన్‌మెంట్ కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జూనియర్ డాక్టర్ల స్టైఫండ్, సీనియర్ రెసిడెంట్ల గౌరవ వేతనాలను 15 శాతం మేర పెంచామని మంత్రి గుర్తు చేశారు. అ÷-దదె భవనాలు, పాత భవనాల్లో కొనసాగుతున్న మెడికల్ కాలేజీలు, హాస్పిటళ్లకు అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఆధునిక భవనాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని స్పష్టం చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967